తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
24-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 24 పేజీలు: 16 వెల: 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్ కన్నుమూత 2లో

బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత కారు ప్రమాదంలో మృతి

# మార్చి రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్

## ఇసి అధికారుల బృందం రాష్ట్రాల పర్యటనలు ముగింపు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** లోక్‌సభ ఎన్నికల తేదీలు ప్రకటనకు ముందే రాజకీయ పార్టీలు సీట్లసర్దుబాటులో కొన్ని మునిగితే అధికారంలోని ఎన్డీయే కూటమి ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. మరోపక్క కాంగ్రెస్ పార్టీ జోడోన్యాయ్‌యాత్రను కొనసాగిస్తోంది. పార్టీల్లో సీట్లకోసం అభ్యర్థుల ఉత్కంఠ, సిట్టింగ్‌ల భవిష్యత్తు వంటివి జోరుగా ప్రచారం సాగుతుంటే ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రాల్లో పర్యటించి ఎన్నికల సన్నద్ధతకు ఏర్పాట్లు సమీక్షిస్తోంది అన్ని రాష్ట్రాల్లోను కేంద్ర ఎన్నికల కమిషన్ బృందాలు పర్యటించి నివేదికలు పొందుపరిచాయి. కాగా మార్చి 13 తర్వాత ఎప్పుడైనా సరే కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలనుప్రకటించే అవకాశం ఉందని శుక్రవారం రాష్ట్రాలకు చెందినఅధికారులు చెపుతున్నారు. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలునిర్వహించిన ఈసీ బృందం ప్రస్తుతం తమిళనాడులోపర్యటిస్తోంది. ఈరాష్ట్రాలపర్యటన మార్చి 13వ తేదీకి ముందే ముగుస్తున్నది. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూలునువిడుదలచేస్తుందని అంచనా. ఇక ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కృత్రిమమేథ సాంకేతికపరిజ్ఞానం వినియోగిస్తోంది. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లనుంచి తప్పుడు సమాచారాన్ని అభ్యంతర కర సమాచారాన్ని తొలగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. సమాచారం తొలగించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలు జరిగే సమయంలో సోషల్‌మీడియాలో తప్పుడు సమాచారం ఉంటే ఆకంటెంట్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వెంటనే తొలగిస్తారు. ఒకవేళ ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడు తరచూ నిబంధనలు ఉల్లంఘిస్తే ఈసీ తీవ్రస్థాయి చర్యలు తీసుకుంటుంది. ఆ సోషల్‌మీడియా ఖాతాను బ్లాక్‌చేయాలని సామాజిక మాధ్యనిర్వాహకులను ఆదే శిస్తుంది. ప్రస్తుతంఎన్నికల సంఘం అధికారులు జమ్ముకాశ్మీర్; ఉత్తరప్రదేశ్‌లలో కూడా పర్యటించిన తర్వాత మొత్తం రాష్ట్రాలపర్యటన పూర్తి అవుతుంది. కొన్ని నెలలుగా రాష్ట్రాల ఎన్నికల సిఇఒలతో కేంద్ర ఎన్నికల అధికారులు సమీక్షలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మోహరింపు,సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టంచేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేసారు.



శుక్రవారం ఉద్యోగ సంఘాలతో చర్చల్లో పాల్గొన్న మంత్రి బొత్స,సజ్జల,జవహర్‌రెడ్డి

# ఉద్యోగులకు మార్చి నాటికి ఐఆర్ కాదు..పిఆర్సీఇస్తాం

## బకాయిలన్నీ చెల్లిస్తాం: ప్రభుత్వం

### సమస్యలపై ఆందోళనలు కొనసాగుతాయన్న ఉద్యోగుల నేతలు

**విజయవాడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం బాధ్యతగా చేపడుతుందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు. ఉద్యోగులకు ప్రభుత్వం మధ్యంతర భృతి ఇవ్వడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు. పీఆర్సీనే మార్చినాటికి ఇస్తామన్నారు.గతంలో కరోనా కారణంగానే పీఆర్సీ ప్రకటించలేక పోయామన్నారు. అందుకే ఐఆర్ >>2

## సిఎం జగన్ ప్రాణాలకు ముప్పు: ఇంటెలిజెన్స్ నివేదిక 2లో

# పేదలకు పక్కా ఇళ్లలో ఏపి అగ్రస్థానం

### చంద్రబాబుకు మద్దతిచ్చేది నాన్‌రెసిడెంట్లు మాత్రమే

### కుప్పంలో బైబై బాబు అంటున్నారు

### పేదలకు పట్టాలివ్వకుండా చంద్రబాబు 1191 కేసులు వేశారు

### ఒంగోలు సభలో సిఎం జగన్





శుక్రవారం ఒంగోలులో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనవాహిని

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎన్నికలు జరుగుతున్న ఈ సంగ్రామంలో మనం సిద్ధం అంటుంటే మరోవంక చంద్రబాబు భార్య మా ఆయన సిద్ధంగా లేరు అంటుంది. ఏకంగా కుప్పంలోకి వెళ్లి ఆమె బైబై బాబు అంటూ పంచ్ డైలాగ్‌లు వస్తున్నాయని, ఇలాంటి చంద్రబాబును ఎవరు సమర్థిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలోని ఎన్. అగ్రహారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జరిగిన ఇళ్లస్థలాల భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బాబును ఏనాడు లేనివారు, రాష్ట్రానికి రాని వారు, వారి సొంత ఊరు తెలియని వారు, వారికి ఇక్కడ ఓటే లేనివారు మాత్రమే నాన్ రెసిడెన్స్ మాత్రమే చంద్రబాబును సమర్థిస్తున్నారని అన్నారు. నాకు నాన్ రెసిడెన్స్ మద్దతు లేదు. పచ్చ మీడియా మద్దతు లేదు. దత్తపుత్రుడి మద్దతు నాకు లేదు. మీకు, మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే మాత్రం మీ బిడ్డకు మీరే తోడుగా నిలవాలని ఆయన కోరారు. తాను పైనున్న దేవుడిని నమ్మాను, ప్రజలను నమ్మాను అని అన్నారు. మనం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అడుగులు ముందుకు వేస్తే వీలు లేదన్న అక్కసుతో చంద్రబాబు వేయించిన కేసులు ఎన్నో తెలుసా అని ప్రశ్నించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1191 కేసులు ఈ తెలుగుదేశం దుర్మార్గులు వేశారని అన్నారు. కేవలం మీ బిడ్డ నా అక్కచెల్లెమ్మలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇవ్వకూడదనే దుర్బిద్ధితో కేసులు వేశారని ఆయన పేర్కొన్నారు. ఇవ్వన్ని చూసినప్పుడు అర్థమైంది ఏమిటో తెలుసా.. పేదలకు కన్నీరు ఉండాలని బాబు పన్నిన కుట్ర అని బాబు సృష్టించిన న్యాయపరమైన అడ్డంకులు ఒక్కొక్కటిగా దాటుకుంటూ నేడు ఒంగోలులో 21వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వేల 840 ఇళ్ల స్థలాల రిజిస్టర్డ్ కన్వెన్షన్ డిడ్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. చరిత్రలో తొలిసారి పేదలకు ఇంటి స్థలాలు, రిజిస్టర్డ్ కన్వేన్స్ డిడ్స్ అందజేయడం ఇదే మొదటి సారి అన్నారు. 14ఏళ్ల చంద్రబాబు పరిపాలన చేశారు. మూడు సార్లు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారు.మీ పేరు చెప్తే రైతుల >>2





శుక్రవారం ఒంగోలు సభలో భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న సీఎం జగన్

# ఎపి అగ్రస్థానం

>> కు గుర్తుకొచ్చే ఒక్కటైనా పథకం ఉందా, మీ పేరు చెప్తే అక్కచెల్లెమ్మలకు గుర్తుకు వచ్చే పథకం కనీసం ఒక్కటంటే ఒక్కటైనా ఉందా, మీ పేరు చెప్తే విద్యార్థులకు గుర్తు వచ్చే పథకం ఏదైనా ఉందా, మీ పేరు చెప్తే కనీసం అవ్వాతాతలకైనా కూడా మమ్మల్ని భాగా చూసుకున్నాడు, మా పింఛన్ మా ఇంటికే పంపుతున్నాడు అన్న పరిస్థితి ఏనాడైనా ఉందా అని సీఎం జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పలానా మంచి చేశాడని చెప్పుకునేందుకు ఒకటంటే ఒక్క పథకం కూడా గుర్తుకు రాదు. చంద్రబాబు పేరు చెప్తే ఏ ఒక్క గ్రామంలోనైనా ఏర్పాటు చేసిన పరిపాలన వ్యవస్థ ఒకటైనా కనిపిస్తుందా అని నిలదీశారు. బాగుపడిన స్కూళ్లు, ఆసుపత్రులు, ఏ గ్రామంలోనైనా ఉన్నాయా కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామంలోనైనా సరే మా మార్కు ఉంది చంద్రబాబు పేరు చెప్తే కలలు వచ్చినా పెడితే, చంద్రబాబు పేరు చెపితే సామాజిక న్యాయం ఏ ఒక్కరికైనా గుర్తుకు వస్తుందా, మేనిఫెస్టోకు రంగులు పూసి ప్రతి సామాజిక వర్గాన్ని మోసం చేయడం చంద్రబాబు అనవాయితీగా పెట్టుకున్నాన్నారు. ఏనాడైనా కనీసం పది శాతం వాగ్దానాలను అమలు చేశారా.. బంగారు కడియం ఇస్తానంటూ ఊబిలోకి దింపి మనుషులను తిన్న పులి మాదిరిగా మరోసారి ఎర వేస్తున్నాడని అన్నారు. అణగారిన వర్గాలను అప్యాయంగా హక్కున చేర్చుకుని నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు, నా నిరుపేద వర్గాలు అంటూ చరిత్రలో చూడని విధంగా నామినేషన్ పనులు కాంట్రాక్టర్లు 50శాతం చట్టం చేసి మరీ ఇస్తుంది ఎవరంటే మీ జగన్ అని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి. మీ జగన్ బటన్ నొక్కి నేరుగా ఖాతాల్లో జమ చేసిన రూ.2 కోట్ల 55 లక్షల 75శాతం నా అని అప్యాయంగా పిలుచుకునే వర్గాలకు ఇచ్చానని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో 4లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే ఈ 58 నెలల పాలనలోనే 2.18 లక్షల ఉద్యోగాలు కొత్తగా ఇచ్చామన్నారు. ఆ ఉద్యోగాల్లో 80శాతం నా ఎస్సీ, ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు, నా నిరుపేద వర్గాలకే దక్కాయని అన్నారు. ఇంతటి సామాజిక న్యాయం మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తరువాతనే కనిపిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారంలో సింహభాగం వాటా దక్కింది మీ జగనన్న వచ్చాకే. చంద్రబాబుకు ఒకేవిధం అంటే సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఓటేయడమేనని అన్నారు. దేశ చరిత్రలోనే 31లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. గతంలో పెత్తందారులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఉండేవని, మన ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పదవులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీలు పోతుల సునీత, తూమాటి మాధవరావు, తలశిల రఘురాం, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, చీరాల, మార్కాపురం, కనిగిరి, సంతనూతలపాడు, గిద్దలూరు శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, కే.నాగార్జునరెడ్డి, మధుసూదన్‌యాదవ్, సుధాకర్‌బాబు, అన్నా రాంబాబు, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ లక్ష్మీ, రాష్ట్ర హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఇతర అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఐఆర్ కాదు..పిఆర్సీ ఇస్తాం

>> ఇచ్చామన్నారు.ఆ సమయంలో ప్రభుత్వ ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు.ఉద్యోగుల బకాయిలన్ని చెల్లిస్తామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్లు ఇతర సర్వీసు అంశాలపై చర్చించేందుకు శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ డిమాండ్లతో పాటు, నూతన పీఆర్సీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్.జవహర్‌రెడ్డి, ఆర్థిక శాఖ అధికారి చైతన్య, సర్వీసెస్ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా ఉద్యోగ సంఘాల నుండి ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.వెంకట్రామిరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపీజేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.సూర్యనారాయణ, ఏపీఎస్టీయు అధ్యక్షులు సాయి శ్రీనివాస్, పీఆర్టీయు అధ్యక్షులు ఎం. కృష్ణయ్య, యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షులు ఎస్. హృదయరాజు, ఏపీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎస్.బాలాజీ, ఏపీ ప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్, ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, మల్లేశ్వరరావు, ఏపీ వెలుగులో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామవరావు తదితర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు తమ వాదనను స్పష్టంగా ప్రభుత్వానికి వివరించారు. తమ డిమాండ్లలో ఏదీ అంగీకరించకుండా కాదన్నారు.తాము నిబంధనలను అనుసరించి,హక్కులను బట్టి మాత్రమే ప్రభుత్వాన్ని డిమాండ్లు చేస్తున్నామన్నారు.గతంలో ఏ ప్రభుత్వంలో లేనంత సానుకూలతలతో ప్రస్తుత ప్రభుత్వంతో వ్యవహరిస్తూ వచ్చామని తెలిపారు.సంక్లిష్ట పరిస్థితుల్లో సైతం ఉద్యోగులంతా ప్రభుత్వానికి సహకరించిన విషయం గుర్తించాలన్నారు.ఉద్యోగుల ఆందోళనలపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వారితో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం మరిచిపోదన్నారు.అన్నింటిని పరిష్కరిస్తామన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై తాము సానుకూలంతోనే వ్యవహరిస్తున్నందున కార్యాచరణను నిలిపివేయాలని కోరారు. ఈ నెల 27న చలో విజయవాడను ఆపివేయాలని కోరారు.ప్రభుత్వం తమ ఉంచిన ప్రతిపాదనలపై ఉద్యోగులతో ఆలోచించి చెబుతామని ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ విషయంలో మరో సారి చర్చించాలని ఉభయ వర్గాల నిర్ణయించడంతో నేటి చర్చలు ముగిసాయి.అనంతరం మీడియాతో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరిస్తూ జీవోలు జారీ చేస్తామన్నారు.

**ప్రభుత్వం జారీ చేసే జీవోలను బట్టి ఉద్యోగుల ఉద్యమ కార్యచరణ కొనసాగుతుంది.ఆందోళనలు విరమించం :** పీఆర్సీతో పాటు ఇతర డిమాండ్లపై ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల చర్చలు కొనసాగుతాయని ఉంటాయని ఏపీ ఎన్జీవో నాయకుడు బండి శ్రీనివాసరావు స్పష్టం చేసారు.నేటి చర్చల్లో 30శాతం ఐఆర్ ప్రకటించమని ప్రభుత్వాన్ని అడిగామన్నారు.అయితే పీఆర్సీనే ఇస్తామని మంత్రులు చెప్పారన్నారు. 40 డిమాండ్లు ప్రభుత్వం ముందు పెట్టామన్నారు. తమ డిమాండ్లు అధిక శాతం పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు. అంతవరకు సంతోషమైనప్పటికి జీవోలు విడుదలయితేనే తాము ఉద్యమ కార్యచరణపై తమ నిర్ణయం ఉంటుందన్నారు. ఇప్పటికే చేస్తున్న దశల వారి ఆందోళన కొనసాగుతుందన్నారు. ఈ నెల 27వతేదీన తలపెట్టిన చలో విజయవాడలో ప్రస్తుతానికి వెనక్కితగ్గే నిర్ణయం తీసుకోలేదన్నారు.

## మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్ కన్నుమూత


జన్నత్ హుస్సేన్(ఫైల్)

**సూళ్లూరుపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ గా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ శుక్రవారం తెల్లవారుజామున స్వగృహంలో కన్నుమూశారు. 1977 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన జన్నత్ హుస్సేన్ ఆంధ్ర రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేసి మెరుగైన పనితీరును కనబరిచారు. 1985-87 సంవత్సరాల్లో నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి జిల్లా ప్రజల మన్ననలు పొందారు. ఆయన గుర్తుగా నెల్లూరులో జన్నత్ హుస్సేన్ నగర్‌ను ఏర్పాటు చేసి ఇప్పటికీ ఆయన పేరును స్మరించుకుంటున్నారు. పేదల పక్షపాతిగా జన్నత్ హుస్సేన్ పేరొందారు. మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిల హయాంలో వారి వద్ద ప్రిన్సిపల్ సెక్రటరీగా జన్నత్ హుస్సేన్ పనిచేశారు. రాష్ట్రంలో పేద ప్రజలకు అప్పటి ముఖ్యమంత్రులు ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాల్లో జన్నత్ హుస్సేన్ పాత్ర ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్ధనగర్‌లో జన్మించిన జన్నత్ హుస్సేన్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఐఎఎస్ అధికారిగా పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన గత కొన్నేళ్లుగా అల్జీమర్ వ్యాధితో బాధపడుతున్నారు. సూళ్లూరుపేటలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటూ కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన శుక్ర వారం తెల్లవారు జామున తుదిశ్వాస విడ వడంతో ఆయన పార్థి వదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. జన్నత్ హుస్సేన్ పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## టెట్ ,డీఎస్సీ పరీక్ష షెడ్యూల్ మార్పుపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** టెట్,డీఎస్సీ పరీక్షల మధ్య సమచం ఉండేలా చూడాలన్న పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో శుక్ర వారం విచారణ జరిగింది. షెడ్యూల్ మార్చాలంటూ పిటిషనర్లు తమ న్యాయవాదులు చేసిన వాదనపై ఏపీ హైకోర్టు స్పందించలేదు. టెట్ ,డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ మార్పుపై స్టేకు హైకోర్టు నిరాకరించింది,,ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తుది విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. పరీక్షల మధ్య సమయం ఉండేలా ఆదేశించాలని పలువురు అభ్యర్దులు హైకోర్టులో పిటిషన్ వేసారు. దీనిపై విచారించిన హైకోర్టు షెడ్యూల్ మార్పులు చేసే ఆలోచన ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం నుంచి తీసుకుని ఇస్తామని హైకోర్టుకు తెలిపారు. అయితే వివరాలు వెంటనే ఇవ్వాలని ఆదేశించాలని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఈ దశలో ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యర్ధనపై ఈ కేసు విచారణకు సంబంధించి పలు అంశాలపై వివరణకు అవకాశం కల్పించింది. కౌంటరు దాఖలు చేయాలని సూచించింది. కేసు విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.


ప్రమాదంలో నుజ్జునజ్జయిన కారు, మృతి చెందిన లాస్యనందిత (ఫైల్)

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత కారు ప్రమాదంలో మృతి

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బీఆర్ఎస్ పార్టీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం రోజు తెల్లవారుజామున సదాశివపేట నుండి పటాన్‌చెరు ప్రమాణిస్తున్న ఆమె కారు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ దగ్గర ఓటర్ రింగ్‌రోడ్డుపై కారు అదుపుతప్పి రేయిలింగ్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఎమ్మెల్యే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఓఆర్ఆర్ సిబ్బంది ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి, ఎమ్మెల్యే మృతదేహాన్ని పటాన్‌చెరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా ఆమె కారు డ్రైవర్ ఆకాష్‌కు తీవ్ర గాయాలు అవ్వడంతో మియాపూర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి హరీష్‌రావు, కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి హుటాహుటిన పటాన్‌చెరు ప్రవేటు హాస్పిటల్‌కు చేరుకొని ఎమ్మెల్యే మృతదేహాన్ని సందర్శించి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు దగ్గర ఉండి ఎమ్మెల్యే మృతదేహాన్ని అంబులెన్స్‌లో చేర్చి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగింది. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

**నిర్లక్ష్యమే కారణం..సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవరావు:** నిర్లక్ష్యం కారణంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి కారణమని సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవరావు తెలిపారు. పటాన్‌చెరు రామేశ్వరంబండ శివారు ఎల్లంకి కాలేజ్ ఎదురుగా రింగ్‌రోడ్ రహదారిపై జరిగిన ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత వాహనం ముందు వెళ్తున్న వేరే వాహనాన్ని ఢీ కొట్టినట్లుగా ఉందని ఆయన తెలిపారు. దుర్గా పూజల కోసం వెళ్లిన పాపని దిగబెట్టి తిరిగి అల్పాహారం కోసం వెళ్తుండగా ఈ సంఘటన జరిగిందని, సీట్ బెల్ట్ కూడా పెట్టుకున్నట్టే ఉందని డిఎస్పీ తెలిపారు. ఈ ఘటన అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలు, కాంగ్రెస్ పొత్తు

### విజయవాడలో షర్మిల, వామపక్షాల నాయకులతో భేటీ



**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలు కాంగ్రెస్ పొత్తులో ముందుకు సాగనున్నాయి. ఆ దిశలో శుక్రవారం స్థానిక ఆంధ్రరత్నభవనంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్, సీపీఎం, సీపిఐ సంయుక్త సమావేశంలో చర్చించారు. త్వరలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యచరణను ప్రకటించాలని ఈ మూడు పార్టీల నాయకులు నిర్ణయించారు. ఈ బేటీ అనంతరంవ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ సీఎం జగన్ తన అనాలోచిత విధానాలతో మనకు రాజధాని లేకుండా చేసారన్నారు. ఉమ్మడిగా ప్రజా పోరాటాలు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం అన్నారు. తాము ప్రత్యేక హోదా తెస్తామన్నారు. అధికారం ఇవ్వండని జగన్ అన్నారు. భారతీయ జనతాపార్టీ మెడలు వంచుతామన్న సీఎం జగన్ ఒక్క పోరాటం కుడా చేయలేదన్నారు. హోదా ఇవ్వకపోవడం వల్లే ఏపీ పరిశ్రమలు రావడం లేదన్నారు. హోదా తెస్తాం అధికారం ఇవ్వండని జగన్ అన్నారు. ఏపీకి హోదా తేవడంలో జగన్ విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే ఏపీకి ఎప్పుడో ప్రత్యేక హోదా వచ్చేదన్నారు. వైసీపీ, టీడీపీలు రెండు బిజెపికి బానిసలు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర హక్కుల కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తుపెట్టుకున్నామన్నారు. మేమంతా కలిసికట్టుగా పోరాడే అంశంపై చర్చలు చేసామన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించుతామన్నారు. అనంతపురం సభకు సీపీఐ.సీపీఎంనుల ఆహ్వానించినట్లు తెలిపారు. ఎన్నికల్లో సీట్లుపై చర్చలు జరుగుతున్నాయన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. బిజెపి, వైసిపి, టిడిపి మీదనే మా పోరాటం అన్నారు. సీపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ మతతత్వ రాజకీయంతో బిజెపి అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. వాళ్ళు మళ్ళీవస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మారుస్తాం న్నారు. చంద్రబాబు, పవన్, జగన్‌కు నైతిక విలువలు లేవన్నారు. బిజెపికి గులాం చేస్తున్నాయన్నారు. సిపిఎం నాయ కులు అబ్దుల గపూర్, వై.వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు అక్కినేని వనజ, జల్లి విల్సన్, ఎం.నాగేశ్వ ర రావు, కాంగ్రెస్‌నాయకులు గిడుగు రుద్రరాజు, జెడీశీలం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎపి కేడర్‌కు ముగ్గురు ఐపిఎస్ అధికారులు

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు ముగ్గురు ఐపీఎస్ అధికారులను కేంద్ర హోంమంత్రిత్వశాఖ కేటాయించింది. ఆ మేరకు గెజిట్‌ను నోటిఫికేషన్ జారీ చేసింది. 2022 బ్యాచ్‌కు చెందిన బొడ్డు హేమంత్( ఆంధ్రప్రదేశ్), ఆర్,సుష్మిత (తమిళనాడు), ఉమేష్‌మీనా(రాజస్థాన్)లను రాష్ట్రానికి కేటాయించారు. ఇందుకు సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అంశాన్ని రాష్ట్ర గెజిట్‌లో ప్రచురిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న మేరకు బొడ్డు హేమంత్( ఆంధ్రప్రదేశ్), ఆర్,సుష్మిత(తమిళనాడు), ఉమేష్ మీనా(రాజస్ధాన్) వారికి విధుల్లో జారీ చేసేందుకు నిర్దేశించిన తేదీ ల్లోపు బాధ్యతలను స్వీకరించాల్సి ఉంటుంది.

## సిఎం జగన్ ప్రాణాలకు ముప్పు: ఇంటెలిజెన్స్ నివేదిక

### ముఖ్యమంత్రికి అత్యంత భద్రత కల్పించాలని సిఫారసు

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాణాలకు ముప్పు ఉందంటూ ఇంటెలిజెన్స్ డీజీపీ సీఎంవోకు నివేదికను పంపారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల నుంచి సీఎం జగన్ ప్రాణాలకు హాని ఉందని ఇంటెలిజన్ వర్గాలు హెచ్చరించారు. ఇప్పటికే సీఎం జగన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిఘా శక్తులు ఈ విషయంలో ఆయన అధికారం చెపట్టినప్పటి నుంచి హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. దాంతో ఆయన అత్యంత భద్రత చర్యల నడుమనే బయటకు వస్తున్నారు. ఆయన భద్రతా చర్యలు వద్దనన్నప్పటికి అంతరంగిక శాఖ అందుకు అంగీకరించడం లేదు. ఈ నేపథ్యం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం జగన్‌కు అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పించాల్సి ఉందని డీజీపీ స్పష్టం చేసారు. మరి కొన్ని వారాల్లో ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొనేందుకు సిద్దమవుతున్న క్రమంలో ఈ నివేదికకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ దశలో సీఎం జగన్ పర్యటనల కోసం రెండు హెలికాప్టర్లను ఏపీ ప్రభుత్వం సిద్దం చేస్తోంది. ఒక హెలికాప్టర్‌ను విజయవాడలో, మరో హెలికాప్టర్‌ను విశాఖలో అందుబాటులో ఉంచనున్నారు. మెస్సర్స్ గ్లోబర్ వెక్టా సంస్థ ఈ హెలికాప్టర్లను లీజుకు తీసుకోనున్నారు. ఇవి రెండు ఇంజన్లు కలిగిన బెల్ తయారీ హెలికాప్టర్లు. ఒక్కో హెలికాప్టర్‌కు నెలకు రూ.1,91 కోట్లు లీజు రూపేణా చెల్లించనున్నట్లు తెలుస్తోంది. ఇతర ఖర్చులను కుడా ప్రభుత్వమే చెల్లించనుంది. ఈ మేరకు మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం సీఎం జగన్ వినియోగిస్తున్న హెలికాప్టర్ పాతదై పోయిందని ఏపీ ఏవీయేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వెల్లడించింది. ప్రస్తుతం సీఎం జగన్ వినియోగిస్తున్న హెలికాప్టర్ 2010 నుంచి వాడకలో ఉన్నందు దాన్ని మార్చాల్సి ఉందని ఇంటిలిజెన్స్ డీజీపీ నివేదికలో స్పష్టంచేసారు. సీఎంకార్యాలయం సమీపంలో ప్రతికారును, బృందాలను తనిఖీ చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి సా.6.01, మఖ.రా.10.20
వ.ఉ.8.52-10.40
దు.ఉ.6.39-8.14, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితులలో సానుకూలమైన మార్పులు గోచరిస్తున్నాయి.

**వృషభం :** ఎవరినీ లెక్క చేయకుండా మొండి వైఖరిని అవలంబిస్తారు. వివాదాలకు దూరంగా ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తుకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. వ్యాపారస్తులకు అనుకూలం.

**కర్కాటకం :** మీకు దక్కిన అధికార పత్రం ద్వారా పరోక్షంగా లాభపడతారు. ప్రయాణ సూచన.

**సింహం :** గృహావసర ఖర్చులు అధికంగా ఉంటాయి. సంఘంలో మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి.

**కన్య :** మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకోవడానికి అధికంగా శ్రమిస్తారు. నూతన వస్తు కొనుగోలు

**తుల :** సనాతన సాంప్రాదాయ విద్యలపైన మక్కువ చూపుతారు. స్వల్ప ధనలాభ సూచన.

**వృశ్చికం :** నిష్కారణమైన అంతరంగిక భయం నుండి బయటపడతారు.

**ధనుస్సు :** ధనాదాయ మార్గాలు కలిసివస్తాయి. వాగ్వివాదాలకు చోటు కల్పించరు. దైవదర్శనం.

**మకరం :** మీ పై వచ్చిన నిందల బరువును దించుకోగలుగుతారు. బహుమతులు అందుకుంటారు.

**కుంభం :** మనస్సును కదిల్చి వేసే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**మీనం :** లాభించదు అనుకున్న ప్రతి విషయాన్ని నిర్మొహమాటంగా త్రోసి పుచ్చుతారు. విదేశీయానం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 522147
2nd Prize Rs.7000/- 50911
3rd Prize Rs.3500/-
24641 36847 49302 60957 74720
88825 91416 96051 96770 98198
4th Prize Rs.200/-
1159 3054 6049 6833 7160 7370 7539
7711 7986 8083
5th Prize Rs.100/-
2239 3698 4088 4602 5984 6613 6683
8081 9556 9879
6th Prize Rs.50/-
0035 1575 2639 4074 6268 7371 9448
0112 1595 2701 4322 6301 7378 9547
0124 1601 3114 4363 6302 7493 9569
0158 1636 3137 4368 6401 7597 9611
0330 1694 3326 4425 6424 7661 9649
0438 1699 3390 4650 6439 7667 9727
0549 1801 3510 4875 6448 7744 9775
0919 1993 3754 5075 6522 7761 9896
0936 2029 3756 5305 6658 8082 9919
1005 2080 3770 5590 6710 8122 9960
1060 2166 3893 5608 6911 8132
1169 2171 3908 5618 6987 8638
1370 2237 3999 5995 7142 8833
1464 2284 4033 6078 7222 8904
1476 2372 4065 6083 7292 9284

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 637411
2nd Prize Rs.7000/- 88795
3rd Prize Rs.3500/-
08456 27311 30981 34273 38938
46282 51858 74286 76953 87238
4th Prize Rs.200/-
1307 2354 2717 3432 5757 6295 6773
7102 8128 8431
5th Prize Rs.100/-
1629 2148 2745 4754 4777 4896 5963
6639 6851 8651
6th Prize Rs.50/-
0046 1436 2983 4207 5434 7252 8908
0260 1549 3006 4311 5538 7409 9072
0375 1612 3170 4354 5624 7667 9126
0424 1653 3412 4432 5734 7763 9129
0581 1709 3413 4493 6274 7889 9142
0670 1893 3458 4574 6389 7910 9206
0806 1912 3639 4677 6395 8165 9269
0809 1931 3690 4714 6537 8193 9311
0831 2125 3706 4821 6584 8258 9442
0848 2202 3721 4856 6675 8527 9725
0874 2315 3846 4930 6733 8546
0891 2382 4026 5217 6797 8601
0906 2557 4065 5373 6826 8614
0983 2851 4076 5402 6987 8842
1032 2942 4194 5432 7074 8906

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:23/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 885316
2nd Prize Rs.7000/- 00544
3rd Prize Rs.3500/-
08256 12244 14300 15821 37863
46162 54005 63123 71878 75771
4th Prize Rs.200/-
2118 2632 2813 3054 6005 7013 7499
7873 8143 9939
5th Prize Rs.100/-
0029 0227 0729 1272 2603 4465 4493
7189 8297 9156
6th Prize Rs.50/-
0172 1881 2960 4419 6692 8190 9325
0202 1952 3031 4442 6726 8213 9388
0253 1964 3088 4464 6751 8363 9430
0298 2009 3147 4572 6765 8431 9507
0407 2047 3383 4887 6789 8496 9543
0435 2052 3389 4915 6960 8531 9705
0450 2212 3398 4967 7093 8594 9755
0894 2394 3405 5384 7116 8684 9821
1292 2449 3420 5419 7336 8793 9824
1300 2485 3693 6028 7354 8812 9912
1351 2670 4101 6106 7559 8814
1542 2739 4186 6120 7561 8829
1729 2808 4298 6166 7583 8901
1841 2866 4307 6510 7922 9172
1879 2922 4413 6611 8109 9283

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 977949
2nd Prize Rs.7000/- 84630
3rd Prize Rs.3500/-
02575 31785 42931 48493 71594
74471 83101 85432 93201 93905
4th Prize Rs.200/-
0948 1224 1407 1669 2558 2990 5581
6920 7023 9323
5th Prize Rs.100/-
2870 2964 3311 3749 5519 7657 8431
8519 9848 9914
6th Prize Rs.50/-
0003 1890 3308 4334 5775 7407 8761
0110 2062 3490 4792 5788 7521 8854
0245 2269 3619 4812 5817 7633 8965
0509 2347 3631 5028 5841 7664 9358
0705 2544 3776 5253 5940 7722 9372
0775 2577 3809 5296 6101 7863 9516
0785 2729 3844 5322 6202 7988 9715
0795 2945 3984 5414 6290 8080 9794
0796 2947 4063 5446 7105 8082 9872
0837 2961 4080 5490 7111 8086 9986
0914 2994 4173 5540 7133 8207
0937 3077 4175 5594 7167 8331
1220 3087 4202 5642 7280 8442
1287 3182 4232 5764 7396 8673
1763 3268 4296 5767 7402 8729

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 314780
2nd Prize Rs.7000/- 50798
3rd Prize Rs.3500/-
15066 21764 22797 25395 28734
42669 68967 79629 96571 96908
4th Prize Rs.200/-
3060 3168 3466 3991 4103 4255 5549
6315 6934 9339
5th Prize Rs.100/-
0488 0714 2012 3227 5018 5031 5713
6776 6879 7765
6th Prize Rs.50/-
0189 2614 4435 5691 6685 7915 9150
0208 2734 4437 5714 7059 7979 9398
0489 2817 4450 5716 7080 8086 9429
0615 2877 4481 5761 7152 8111 9572
1029 2893 4641 5850 7210 8233 9624
1390 2900 4658 5866 7222 8477 9783
1473 2908 4692 5868 7454 8528 9849
1603 3059 4900 6148 7616 8679 9875
1728 3276 4913 6275 7618 8690 9941
1774 3560 4999 6346 7656 8820 9964
1782 3564 5082 6357 7658 8830
1901 4302 5223 6365 7724 8881
1941 4375 5564 6505 7780 9016
2308 4380 5568 6513 7826 9078
2431 4391 5667 6576 7892 9081

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 153762
2nd Prize Rs.7000/- 38924
3rd Prize Rs.3500/-
09988 10470 16980 24404 32069
34243 46119 52937 84170 85414
4th Prize Rs.200/-
2231 2712 3399 4303 6153 7292 8534
8597 9223 9331
5th Prize Rs.100/-
0503 1755 1772 2523 2578 4916 5558
5810 6891 8707
6th Prize Rs.50/-
0009 1574 2928 5120 6803 8067 9451
0092 1579 3179 5185 6906 8127 9484
0165 1589 3337 5272 7139 8132 9513
0171 1656 3555 5520 7168 8191 9602
0202 1673 3610 5560 7293 8494 9624
0356 1738 3694 5848 7366 8618 9682
0404 2102 3783 5888 7461 8641 9832
0680 2486 4078 5930 7522 8729 9845
0773 2500 4149 5986 7551 8927 9867
0932 2602 4408 6323 7711 8992 9896
0976 2659 4496 6337 7871 9031
1065 2737 4578 6530 7875 9082
1129 2746 4614 6568 7946 9085
1144 2809 4919 6745 7957 9231
1480 2866 5035 6753 7973 9377

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 271162
2nd Prize Rs.7000/- 51116
3rd Prize Rs.3500/-
05398 12091 20450 31477 32619
33856 63870 77586 79027 94026
4th Prize Rs.200/-
1881 2103 3643 4239 4403 4695 4906
7079 7553 8522
5th Prize Rs.100/-
3966 4974 5165 5834 6468 6575 6623
6961 7421 9035
6th Prize Rs.50/-
0451 1994 3601 5600 6819 7806 9140
0635 2066 3666 5625 6827 7832 9442
0805 2129 3981 5649 6850 7833 9478
1006 2151 4073 5794 6939 8113 9509
1133 2218 4091 5833 6978 8125 9584
1243 2370 4115 5878 7002 8284 9821
1307 2395 4235 6069 7031 8289 9834
1339 2872 4362 6314 7073 8349 9890
1414 2880 4565 6377 7276 8575 9937
1640 3115 4664 6549 7433 8686 9975
1710 3136 4682 6571 7474 8703
1735 3173 4881 6645 7696 8744
1741 3239 4929 6703 7733 8836
1763 3375 5207 6720 7735 8948
1863 3533 5478 6803 7770 9109

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 742737
2nd Prize Rs.7000/- 63464
3rd Prize Rs.3500/-
00922 04595 06704 19055 39424
67659 69404 77119 84619 97000
4th Prize Rs.200/-
0573 0919 3406 3990 4901 5440 6046
7322 8864 9671
5th Prize Rs.100/-
0192 0480 0915 1394 2261 2521 3430
3830 3831 5186
6th Prize Rs.50/-
0109 2089 3326 4770 5663 7691 9316
0142 2113 3328 4776 5730 7752 9349
0265 2207 3370 4839 5768 7797 9470
0437 2274 3454 4939 6237 7813 9612
0512 2753 3547 4948 6552 7872 9706
0563 2763 3556 4992 6628 8006 9791
0630 2781 3628 5052 6698 8157 9814
0680 2904 3725 5118 6771 8421 9927
0856 2922 3977 5120 6920 8598 9942
1103 2956 4002 5140 6930 8763 9998
1499 3032 4082 5209 7033 8852
1558 3053 4095 5264 7188 8915
1613 3092 4249 5269 7324 9174
1787 3127 4548 5439 7596 9290
1841 3284 4688 5450 7598 9305

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 473819
2nd Prize Rs.7000/- 63464
3rd Prize Rs.3500/-
19032 19087 20578 24354 25304
34455 50873 64913 73841 90383
4th Prize Rs.200/-
0226 1865 2269 4604 5662 6326 6568
7335 9206 9252
5th Prize Rs.100/-
0320 0579 1681 2546 2851 4089 4204
4978 8637 8801
6th Prize Rs.50/-
0006 1656 2752 4366 6094 7981 9232
0119 1858 3192 4393 6126 7992 9283
0218 1927 3265 4606 6268 7997 9369
0463 1928 3403 4865 6595 8164 9414
0467 2006 3469 5178 6670 8203 9445
0562 2105 3525 5242 6733 8280 9480
0616 2115 3551 5470 7121 8431 9677
0859 2159 3626 5481 7170 8481 9740
0885 2166 3820 5504 7213 8524 9752
1133 2227 3827 5558 7238 8616 9979
1140 2302 3946 5599 7353 8778
1332 2410 3964 5748 7503 8958
1400 2504 3978 6015 7508 9200
1401 2545 4115 6019 7873 9209
1598 2618 4116 6080 7889 9223

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 663634
2nd Prize Rs.7000/- 75723
3rd Prize Rs.3500/-
10370 12838 16301 19768 20271
24587 49023 64189 70661 85116
4th Prize Rs.200/-
1187 1353 2542 4205 5015 7640 7747
8107 9803 9921
5th Prize Rs.100/-
0381 3418 3420 3573 4525 5847 5934
5952 8638 9781
6th Prize Rs.50/-
0108 1592 2733 4042 4639 6762 8712
0360 1725 2840 4078 4707 6913 8850
0623 1778 2850 4088 4788 6946 8863
0701 1812 2923 4198 4808 7123 8976
0901 1837 2940 4330 5067 7251 9088
0957 1846 2949 4336 5202 7510 9422
1021 2118 3084 4355 5534 7586 9675
1053 2122 3143 4367 5662 8044 9749
1305 2163 3228 4383 5685 8179 9852
1340 2211 3275 4390 5772 8194 9914
1371 2261 3302 4413 6201 8230
1410 2369 3408 4487 6364 8252
1447 2377 3831 4523 6578 8288
1480 2553 3982 4537 6634 8549
1498 2684 4027 4629 6713 8684

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 454120
2nd Prize Rs.7000/- 87815
3rd Prize Rs.3500/-
19442 21233 21822 32385 43425
54735 65427 76362 87270 98534
4th Prize Rs.200/-
1009 1117 3652 5079 7776 8186 8608
8802 9314 9998
5th Prize Rs.100/-
0332 2449 4066 4440 5277 5820 7569
8025 8516 9248
6th Prize Rs.50/-
0065 1682 3005 4441 5866 7777 8850
0077 1806 3073 4510 6022 7782 9132
0320 1856 3076 4556 6138 7829 9303
0542 1957 3144 4713 6147 7994 9373
0629 2062 3384 4878 6447 7996 9599
1008 2141 3402 4909 6566 8051 9664
1021 2205 3470 4936 6616 8103 9738
1247 2228 3494 5156 6650 8331 9752
1307 2350 3597 5321 6705 8338 9788
1310 2422 3724 5350 7263 8348 9980
1371 2433 3754 5409 7288 8350
1477 2445 3994 5570 7607 8415
1503 2465 4015 5603 7659 8527
1541 2868 4312 5624 7701 8567
1628 2982 4424 5794 7725 8782

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 564360
2nd Prize Rs.7000/- 29926
3rd Prize Rs.3500/-
18833 29162 31217 31949 42723
53649 64959 75595 86371 97385
4th Prize Rs.200/-
1522 3108 5125 5804 5854 6084 6182
7566 9481 9817
5th Prize Rs.100/-
1847 2772 2910 3615 4092 4993 6162
6587 7394 7843
6th Prize Rs.50/-
0107 1385 3282 4798 6531 7570 9050
0195 1506 3283 4881 6548 7737 9177
0235 1798 3403 4974 6567 7916 9182
0242 1820 3412 4976 6690 8016 9353
0347 1827 3427 5085 6781 8040 9445
0369 2018 3492 5582 6803 8325 9483
0488 2081 3633 5650 6837 8442 9498
0599 2230 3814 5690 6850 8454 9523
0653 2405 3851 5780 6864 8498 9838
0668 2570 4037 5998 6902 8516 9863
0820 2684 4217 6125 7237 8604
0871 2794 4269 6134 7273 8740
1164 2886 4271 6226 7311 8768
1311 3009 4518 6348 7502 8955
1314 3204 4689 6529 7524 8999



# ఇసుక మాఫియాతో కలిసి జగన్‌రెడ్డి రూ.50వేల కోట్లు లూటీ

## రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక తవ్వకాల రీచ్‌ల్లో టిడిపి-జనసేన ఆందోళనలు

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధికారంలోకి రాగానే టిడిపి ఇచ్చిన ఉచిత ఇసుకను రద్దుచేసి ఇసుక మాఫియాతో జగన్‌రెడ్డి అయిదేళ్లలో రూ,50 వేల కోట్లు లూఠీ చేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు.. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు నిజమేనని, అక్రమ తవ్వకాల ఫొటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలతోసహా కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ (ఎంఓఈఎఫ్), ఎన్జీటి నిర్ధారించాయన్నారు. అయినా జగన్‌రెడ్డి ఇసుక దోపిడీ మాత్రం ఆపటం లేదన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా నేతల కనుసన్నల్లో 500కి పైగా రీచ్‌ల్లో అక్రమంగా ఈసీలు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అక్రమ తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో ఈనెల 24న (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో టిడిపి-జనసేన ఆందోళనలు నిర్వహిస్తోందన్నారు.ఇందులోభాగంగా టిడిపి, జనసేన శ్రేణులు రీచ్‌ల వద్ద నిరసనలు తెలపటంతోపాటు వైకాపా అక్రమ ఇసుక దోపిడీని ఫొటోలు, సెల్ఫీల రూపంలో ప్రజల్లో ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

**- పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్**



హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకున్న విద్యార్థినిలతో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఏడాది మార్చి 1న జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న 10,52,221 మంది విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం గౌరవంగా ఉందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వ్యాఖ్యానించారు.ఇంటర్ విద్యార్దుల హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న విద్యార్దినిలకు ఆయన ఎన్నో సూచనలు చేసారు. విద్యా సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఈ ఏడాది అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రైవేట్ సంస్థలకు ధీటుగా మౌలిక వసతుల పునరుద్ధరణ ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ ఏడాది పరీక్షా కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఏర్పాటు చేసిన బెంచ్‌లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, త్రాగునీటి వసతి, టాయిలెట్లు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన, అభివృద్ధిని చూసి ప్రైవేట్ జూనియర్ కాలేజీల నుంచి పరీక్షలకు వచ్చే విద్యార్థులు ఆశ్చర్యపోతారన్నారు. 10,52,221 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకుగానూ గత ఏడాది ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాని 93,875 మంది విద్యార్థులు మళ్ళీ ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరయ్యేలా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రోత్సహించారని తెలిపారు.

విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ప్రోత్సహించిన సంబంధిత సిబ్బందికి ప్రవీణ్ ప్రకాష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## కల్యాణకట్ట క్షురకులకు వేతనాలు పెంచాలి

**- దశలవారీ ఆందోళనలకు సిద్ధం**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పిస్తున్నారని, వీరికి సేవలందిస్తున్న కల్యాణకట్ట పీస్‌రేట్ క్షురకులకు వేతనాలు పెంచాలని కల్యాణకట్ట క్షురకుల యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. చాలాకాలంగా క్షురకుల సమస్యలు పరిష్కారంకాలేదని, దీనికి నిరసనగా వరుసగా మూడురోజులు పలు విధాలుగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు యూనియన్ గౌరవ అధ్యక్షుడు కందారపు మురళి తెలిపారు. దశాబ్ధకాలంగా కల్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకులకు వేతనాలు పెంచకుండా టిటిడి యాజమాన్యం ఇబ్బంది పెడుతోందన్నారు. 850మంది పీస్‌రేట్ క్షురకులుగా పనిచేస్తున్నా, 18మందికి మాత్రమే వేతనాలు పెంచారన్నారు. మిగిలిన 800మందికి పైగా క్షురకులు తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నా ,కోర్టుకు వెళ్ళినా పెంచడం లేదన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారన్న కారణంగా కల్యాణకట్టలో యూనియన్ నాయకులు శ్రీహరి, ప్రసాద్‌లను తప్పుడు ఆరోపణలతో తొలగించడం సమంజనం కాదన్నారు. తొలగించిన 9మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నేతలు కోరారు. పీస్‌రేట్ క్షురకుల సమస్యల నిరసనలో భాగంగా నేడు కరపత్రాల ఆవిష్కరణ, రేపు రౌండ్‌టేబుల్ సమావేశం, 26న టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మురళి తెలిపారు.

## శ్రీవారి సేవలో విద్యాదీశ తీర్థస్వామి



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వ్యాసరాజమఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం స్వామి తిరుమలకు చేరుకుని భగవన్నామస్మరణతో వేంకన్నసేవలో పాల్గొన్నారు. ఆలయ మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం వేళ తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశంలో రామరాజ్యం నడుస్తోంది

**- శ్రీవారి అభిషేకసేవలో కేంద్రమంత్రి భగవత్‌కరద్**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో రామరాజ్యం నడుస్తోందని, ఇప్పటికే అయోధ్యలో బాలరాముడి దర్శనానికి భక్తులు భారీగా వెళుతున్నారని కేంద్రమంత్రి భగవత్‌కరద్ తెలిపారు. శుక్రవారం వేకువజామున కుటుంబసభ్యులతో కలసి ఆయన శ్రీవేంకటేశ్వరస్వామిని అభిషేకసేవలో పాల్గొని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలుఅందజేశారు.

## చంద్రబాబు,కాంగ్రెస్ నాటకంలో జగన్‌పై షర్మిల విషం చిమ్ముతోంది

**- వైఎస్సార్ ఎప్పుడో వారిద్దరికీ ఆస్తులు పంచారు :మంత్రి రోజా**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల చంద్రబాబు,కాంగ్రెస్ నాటకంలో పావుగా మారిందని, రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఆమె విషం చిమ్ముతున్నారని రాష్ట్రపర్యాటకశాఖామంత్రి ఆర్‌కె రోజా వ్యాఖ్యానించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన ఇద్దరు పిల్లలు (వైఎస్ జగన్, షర్మిలకు)కు ఎప్పుడో ఆస్తులుపంచారని ఆమె తెలిపారు. పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలకు రాజకీయ అవగాహన లేదని ఎద్దేవా చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు భర్తీచేయని డిఎస్‌సి పోస్టులను జగన్ భర్తీ చేశారని అన్నారు. 6,100పోస్టుల భర్తీకి ఇప్పుడు జగన్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తెలంగాణా బిడ్డఅని, అక్కడి ప్రజలకు అండగా ఉంటానని, నాలుగున్నరేళ్ళ తరువాత షర్మిల ఆంధ్రకు వచ్చి నానాయాగి చేస్తున్నారని రోజా విమర్శించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తన ఆస్థిలో అన్నాచెల్లెలు, భార్యలకు ఎంత పంచాడో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇంకా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలు మంచి తీర్పునివ్వబోతున్నారని ఆమె తెలిపారు. శుక్రవారం తిరుమలకు వచ్చిన మంత్రి రోజా ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'కుల' సర్వేతో బిసిల చిరకాల డిమాండ్ నెరవేరుతుంది

**- తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రభుత్వం త్వరితగతిన విధివిధానాలు ఖరారుచేసి ,"కులసర్వే"ఆరంభించి పూర్తిచేస్తే బలహీనవర్గాలకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు వివరించారు. తెలంగాణా ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణన ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కులగణనతో ప్రధానంగా రాష్ట్రంలో బిసిలు చాలా కాలంగా తమ లెక్కలు తీసి ,అందుకు అనుగుణంగా అన్ని రంగాలలో సమాన ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, కుల సర్వే బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. గతంలో తిరుమలకు వచ్చి ఈ కుల సర్వే అంశంపై తాను స్వామివారిని వేడుకున్నానని, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు ఉపక్రమించడం పట్ల తాను ఆనందంతో తిరిగి స్వామివారి దర్శనానికి వచ్చానన్నారు. చట్టబద్దమైన బిసికమిషన్ ఛైర్మన్‌గా తాను వ్యవహరిస్తున్న ఈ సందర్భంలో ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ చారిత్రాతక ఘట్టంలో తమ ప్రభుత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించినా అంకితభావంతో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్నారు. ప్రభుత్వం కుల సర్వేనిమిత్తమై విధివిధానాలను రూపొందించే ప్రాధమిక పనిలో ఉందని, ఈ ప్రక్రియను ఎలా చేపట్టనుందో ఇంకా స్పష్టత రావలసి వుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కరగపాడులో రెండు మేకలను చంపిన పెద్దపులి

**- భయాందోళనలో గ్రామస్థులు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గోపాలపురం మండలంలో కరకపాడు అటవీ ప్రాంతంలో పెద్దపులి ప్రస్తుతం సంచరిస్తుందని, గ్రామస్థులు అప్రమత్తంగా



ఉండాలని, రాజమహేంద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎల్.ధనరాజు తెలిపారు. గురువారం సాయంత్రం మలకపల్లి గ్రామ సమీపాన ఉందని, అంచనా వేయగా శుక్రవారం ఉదయానికి మతంగమ్మ మెట్ట, నందిగూడెం గ్రామాల మీదుగా కరకపాడు అటవీ ప్రాంతం చేరిందని తెలిపారు. కరకపాడు గ్రామ పంచాయతీ బుచ్చియపాలెం గ్రామస్థుడు బొమ్మిన బాబురావు రైతుకు చెందిన రెండు మేకలు పెద్దపులి మెడ కొరికి చంపింది అని, వాటిని తినలేదు అని తెలిపారు. రైతు అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు. పులి ఆకలి మీద ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం పెద్ద పులి కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, అతి త్వరలో పాపికొండల అభయారణ్యంలోకి చేరవచ్చునని ఒక అంచనా వేస్తున్నామని తెలిపారు. చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఇంటికే పరిమితమవ్వాలని హెచ్చరికలు జారీ చేశారు. పొగాకు తోటలలో పొగాకు ఆకు కొట్లకు వెళ్ళే వారు అతి జాగ్రత్తగా ఉండాలని, కుదిరితే మానుకోవాలని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలవరం రేంజ్ అధికారి దావీదురాజు, డిప్యూటీ ఆర్ఓ వేణుగోపాల్, ఎఫ్‌బిఓ కార్తిక్, శ్రీను, పోలవరం రేంజ్ సిబ్బంది, వన్యప్రాణి సంరక్షణ సిబ్బంది పాల్గొన్నారు. గమనికగా పులి సంచారంపై వాట్సాప్‌లలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల చంద్రబాబు సంతాపం

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సంతాపం తెలిపారు.. ప్రమాద ఘటనలో మరణించిన విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. తన తండ్రి సాయన్న మరణించిన ఒక ఏడాదిలోనే ఆమె మరణించటం దురదృష్టకరమని పేర్కొనానరు. ఆమె కుటుంబ సభ్యులు తన హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నానని చంద్రబాబు శుక్రవారం

## కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్ చమురును కాపాడాలి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కృష్ణా-గోదావరి బేసిన్‌లో లభ్యమవుతున్న గ్యాస్, చమురు నిక్షేపాలను పరుల పరం కాకుండా రక్షించాలని కోరుతూ కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి సభ్యులు పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డికి వినతి పత్రం అందచేసారు. సమితి ఛైర్మన్ డాక్టర్ కొల్లు రాజమోహన్, సభ్యులు అవధానం హరి, పి.వి.యం.రావ్‌లు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో షర్మిలను కలిసి వినతి పత్రం అందచేసారు. సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పోరాటానికి చమురును ప్రయివేటు పరం కాకుండా కాపాడాలని విజ్ఞప్తి చేసారు.

# ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య నేత ఎర్రన్నాయుడు: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యనేత యర్రన్నాయుడు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.. బిసిల తరపున , పార్టీ తరపున బలమైన గళమై గర్జించిన ప్రజానాయకుడు అని పేర్కొన్నారు.

శుక్రవారం టిడిపి సీనియర్ నేత యర్రన్నాయుడుజయంతి పురస్కరించుకుని చంద్రబాబు ట్వీట్ చేశారు..

యర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన అద్వితీయమైన ప్రజాసేవలను స్మరించుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చి నివాళులర్పించారు.

# రాష్ట్ర ప్రభుత్వ సమాచార హక్కు కమిషనర్ సీనియర్ మహిళా జర్నలిస్టు షేక్ రెహనాబేగం



**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ సమాచార హక్కు కమిషనర్ సీనియర్ మహిళా జర్నలిస్టు షేక్ రెహనాబేగం నియమితులయ్యారు. ఆ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ఐటి కమీషనర్‌గా నియమితురాలై మొదటి మహిళా జర్నలిస్టు రెహనా. ఆమె పాత్రికేయురాలిగా,రచయిత్రిగా ప్రసిద్దురాలు.20ఏళ్ళ ఒక న్యూస్ చానల్ రిపోర్టురుగా పనిచేస్తూ గుర్తింపు పొందారు.జర్నలిస్టుగా విధి నిర్వహణలో తన అనుభవాలను వివరిస్తూ రెహనా రచించిన " సరిహద్దులు" రచన మంచి ప్రసిద్ధం.ఆమెతో పాటు పిజిషిచన్ డాక్టర్ ఎ,.ఉదయభాస్కర్‌రెడ్డి, ఇండియన్ త్రోబాల్ ఆటగావడు చావలి సునీల్‌ను ప్రభుత్వం నియమించింది.ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక కమిటీలో వీరి ఎన్నిక జరిగింది.వీరి నియామకానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాజముద్రవేసారు.దాంతో వీరి నియామకానికి సబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.

# తల్లిదండ్రులను కడతేర్చిన కొడుకు

**బొండపల్లి (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** తల్లిదండ్రులను కొడుకే కడతేర్చిన విషాదకర సంఘటన విజయనగరం జిల్లాలోని బొండపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. డోల రాము, రామలక్ష్మి దంపతులు బొండపల్లి ఎస్సీ కాలనీలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. రాము తన మొదటి భార్య వెళ్ళి పోవంతో రామలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె కూడా ఉంది. మొదటి భార్యకి ఇద్దరు కుమారులు కాగా వారిలో చిన్న వాడైన లక్ష్మణరావు శుక్రవారం ఉదయం మొదటి తండ్రిని కత్తితో పొడిచి చంపే ప్రయత్నం చేస్తుండటంతో రామలక్ష్మి అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో లక్ష్మణరావు తన తండ్రితో పాటు రామలక్ష్మిని కూడా కత్తితో పొడవడంతో ఇరువురూ అక్కడికక్కడే మరణించారు. పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు దారితీసిన కారణాలు తెలియాల్సింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు : నిత్యఉత్సవాలతో సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు.ఇక ఆలయానికి వచ్చే భక్తులు నిత్యసేవలతో అభిషేకాలతో, అలంకరణలతో మంత్రముగ్దులౌతున్నారు. ఈ ఏడాది మహాశివరాత్రిని భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది బడ్జెట్‌ను ఖరారు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు.ఈ ఏడాదిబడ్జెట్‌తో సంబంధం లేకుండా పనులు సాగుతున్నట్లు అధికారులే చెబుతున్నారు.

**అమ్మవారికిబంగారు పుష్పాలతో అభిషేకం:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ద ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం



ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు ఖాతరు చేయని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

**- ఫీజులు కట్టని పిల్లల బట్టలు ఇప్పించి ఎండలో నిలబెట్టిన వైనం**

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలల్లో చదువుతున్న పాత్రికేయుల పిల్లలకు 2023-2024 విద్యా సంవత్సరానికి ఫీజుల్లో 50% రాయితో కలిపిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రైవేటు,కార్పోరేట్ స్కూళ్ళకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉన్నాయని, వాటిలో పిల్లల్ని చదివిస్తున్న పేద, మధ్య తరగతికి చెందిన జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, జర్నలిస్టుల ఆర్థికస్థితిని పరిగణనలోకి తీసుకొని వారి పిల్లలకు ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలని ఈ ఉత్తర్వులో స్పష్టంగా ఉంది.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఉత్తర్వులు అన్ని స్కూళ్ళకు జారీ చేసారు. ప్రభుత్వం ఈ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయడమే కాకుండా పత్రికల్లో ప్రకటనలు జారీ చేసింది ప్రైవేట్, కార్పొరేట్ అన్ని స్కూళ్ళలో కలెక్టర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులను కూడా బేఖాతరు చేస్తూ, ఫీజుల్లో 50%రాయితీ ఇవ్వకుండా స్కూలు యాజమాన్యం తప్పుకుంటున్నాయి. కొన్ని స్కూళ్ళు 10శాతం రాయితీ ఇచ్చి 50శాతం ఇచ్చినట్లు తల్లిదండ్రులను డిమాండ్ చేస్తున్నాయి

# అధికార పార్టీ అవినీతికి వ్యతిరేకంగా బిజెపి ప్రజా పోరు యాత్ర

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పోరు కార్యక్రమాన్ని పౌరులు స్వచ్ఛంధంగా పాల్గొని కార్యకర్త జయప్రదం చేయాలని భారతీయ జనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా నేత తొర్లికొండ సీతారామయ్య పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ నేతృత్వంలో నందిగామ నియోజకవర్గంలో ప్రజాపోరు యాత్ర సాగింది.భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌కి గత పది సంవత్సరాల్లో ఏం చేసింది అని వివరిస్తూ ఈ యాత్ర సాగింది.. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలను తన పథకాలుగా వైసీపీ ప్రభుత్వం చెప్పుకుంటూ ప్రజలను పచ్చిగా మోసం చేస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. వైసీపీ చేస్తున్న దురాక్రమాలను ప్రజలకు వివరించడం కోసం ఈ ప్రజా పోరు యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధిఇ శ్రీ కేదార్నాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో రకాల పథకాల ద్వారా కేంద్రం నిధులు వెచ్చించడం జరిగిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియనివ్వకుండా నేటి ప్రభుత్వం తనదంటూ స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేయడం వారికి తగదని అన్నారు. నందిగామ నియోజకవర్గంలో నాలుగు మండలాలు, నందిగామ మున్సిపాలిటీలో సహా వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఇళ్ళు, మంచినీళ్ళు, రైతులకు సబ్సిడీ, పంట రుణాలు, వ్యాపారస్తులకు చిన్న రుణాలు, పెద్ద వ్యాపారస్తులకు ముద్రా రుణాలు, విశ్వకర్మ యోజనలు లాంటి ఎన్నో పథకాల ద్వారా భా.జ.పా ప్రతి గడప తలుపు తట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అర్బన్ హెల్త్ సెంటర్లు కూడా రాష్ట్రంలో పలుచోట ప్రారంభించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇవన్నీ తామే చేసినట్లు వైసీపీ ప్రభుత్వం చెప్పుకోనడం సమంజసం కాదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 127-129/EE(R&B)/VZM/2023-24 తేది: 22.02.2024
విజయనగరం జిల్లాలో (ఆర్&బి) డివిజను పరిధిలో అత్యవసర మరమ్మతుల క్రింద 3 పనులు కొరకు టెండర్లు పిలువబడినది. మొత్తం పనుల విలువ: రూ.20.00 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 29.02.2024 సమయం సా.4.00గం. వరకు. తదుపరి వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్&బి), విజయనగరం.
DIPR.No. 13179/CL/Advt/1/1/2022-23 తేది: 23.02.2024

వార్త

ధైర్యం ఒక ఆయుధం, దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయి.

-రోజర్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం


ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. పాలకుల అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం దేశవ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతున్నది. తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసినవారు, కాంట్రాక్టులు, మరికొందరు రాజకీయ నాయకులు ప్రత్యేక్షంగా, పరోక్షంగా పాలుపంచుకుంటున్నారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపార ధోరణులు కన్పించేవి కాదు. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. ప్రభుత్వ విద్యకూడా అంతోఇంతో పటిష్టంగానే నడిచింది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు ఎన్నినీతులు వల్లిస్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన కూడా వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. మరొకపక్క దేశంలో అందరికి నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. దేశవ్యాప్తంగా ఇటీవల ఇరవైఆరు రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది జిల్లాల్లో పాఠశాల విద్యపై జాతీయ విద్యపరిశోధన, శిక్షణా మండలి (ఎన్‌సిఆర్టీ), ప్రథమ్ సంస్థలు సర్వే నిర్వహించాయి. ఆ సంస్థలు తాజాగా వెల్లడించిన నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఈ సర్వేలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే పద్నాలుగు యేళ్ల నుంచి పద్దెనిమిది యేళ్ల వయస్సు ఉన్న ముప్పైఐదువేల మంది విద్యార్థినీవిద్యార్థులతో సర్వే నిర్వహించారు. దాదాపు ఇరవైఐదు శాతం ప్రాంతీయ భాషల్లో రెండో తరగతి పాఠ్యపుస్తకాల్లోని పదాలు, వ్యాఖ్యాలను చదవలేకపోయారు. ఐదేళ్ల క్రితం నిర్వహించిన సర్వేలో కూడా ఇదే పరిస్థితి వెల్లడయింది. చదువుల విషయంలో ఒత్తిడి, భయాలు, పాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం లోపించడం వల్ల విద్యార్థులు ఆసక్తి చూపకుండా వెనుకబడిపోతున్నారు. ఒకపక్క ప్రైవేట్ పాఠశాలలు పెరిగిపోతుండడం, ఇంకొక ప్రభుత్వ విద్యావిధానంలో నాణ్యత ప్రమాణాలు తగ్గుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులెవరు? కారణాలు ఏమిటి?అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ విద్యావ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నాయి. ప్రతి యేడాది విద్యాసంవత్సరానికి ఎంతో ముందుగానే ప్రవేశాల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి జనవరి నుంచే ప్రవేశాల పేరుతో వసూళ్లు ఆరంభమయ్యాయి. దీనిని అడ్డుకునేందుకు ప్రభుత్వాలు ఏమీచేయడం లేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా యేటా వేలాది కోట్ల రూపాయలు ఈ విద్యావ్యాపారంలో చేతులు మారుతున్నాయి. అన్ని పాఠశాలలకు కలిపిఒకటో తరగతిలో దాదాపు నలభైలక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభైశాతం కూడా ఉన్నత విద్యకు చేరుకోవడంలేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువులకు స్వస్తిచెప్తున్న లక్షలాది మంది బాలబాలికలున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నం చేస్తున్నా వారు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి వసతులు లేకపోవడంతో ముఖ్యంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగు యేళ్ల వరకు బాలబాలికలందరికి ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలి. చట్టాలు తయారు చేయడమే కాదు. వాటి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

మనకున్న దానితో సంతృప్తి పడడం సబబే అయినా, మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



మహాత్మాగాంధీ

బాధ్యతని ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.



జార్జి ఎలియట్

## ప్రజావాక్కు



### పాఠశాలల్లో మొబైల్స్ నిషేధం

ఇంగ్లాండ్‌లోని రిషి సునాక్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మొబైల్ ఫోన్లపై నిషేధం విధించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు ఇచ్చినట్లు యూకే విద్యాశాఖ సెక్రటరీ గిలియన్ కీగన్ పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలకు రాగానే పాఠశాల సిబ్బంది తనిఖీ చేసి వారివద్ద ఉన్న మొబైల్స్‌ను తీసుకొని భద్రపరిచి పాఠశాల వదిలి వెళ్లేటప్పుడు ఇచ్చే అవకాశం కల్పించారు. పాఠశాలలు పిల్లలు చదువుకునే ప్రదేశాలు. పాఠశాలల్లో పిల్లలకు మొబైల్స్ అవసరం లేదు. వారి చేతుల్లో మొబైల్స్ ఉంటే ఏకాగ్రత దెబ్బతిని విద్యకు ఆటంకం కలుగుతుంది. ఉపాధ్యాయులకుసమస్యలు తెచ్చిపెడతాయి. ఇప్పటికే ఫ్రాన్స్, ఇటలీ, పోర్చుగల్ వంటిదేశాలుపాఠశాలల్లో మొబైల్స్ వాడకంపై ఆంక్షలువిధించి ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా తరగతి గదిలో మొబైల్స్ ఉండరాదని పేర్కొని ఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వయసు పెంచాలి

తెలంగాణ రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీకి టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువరించింది. ఈ విషయం నిరుద్యోగులకు సంతోషం కలిగించేదే అయినప్పటికీ చాలా మందికి వయోపరిమితి సమస్య వచ్చిపడింది. నోటిఫికేషన్‌లో సుమారు 30 శాతం పోస్టులు యూనిఫాం సర్వీస్ పోస్టులే ఉండడం, ఈపోస్టులకు గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలుగా నిర్ణయించడంతో చాలామంది అవకాశం కోల్పోతున్నారు. తెలంగాణ ఉద్యమకాలం నుండి గ్రూప్-1 నోటిఫికేషన్‌రాలేదు. స్వరాష్ట్రంలోవచ్చిన నోటిఫికేషన్‌లో వయసు మీరిన దృష్ట్యా 150పోస్టులకు అవకాశం లేకుండాపోతుంది. కావున ప్రభుత్వం అన్ని పోస్టులలాగే యూనిఫాం పోస్టులకు కూడాగరిష్ట వయోపరిమితిని 46 సం॥రాలకు పెంచాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామజిల్లా

### ఆరు గ్యారెంటీలు అమలు జరగాలంటే..

బి.ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానాలో డబ్బులు మిగిల్చి ఉంటే ఇప్పటికిప్పుడు నాలుగు గ్యారెంటీలు అమలు చేసి ఉందురు. అయితే బి.ఆర్.ఎస్‌అధికారంలో ఉన్న వాళ్లు దుబారా ఖర్చులు బాగాచేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖాళీఅయిన ఖజానాను అప్పులను అప్పగించి అధికారం నుంచి తప్పుకున్నారు.

-మిథునం, హైదరాబాద్

### కఠిన శిక్షలు విధించాలి

తెలంగాణరాష్ట్రంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఇటీవలి కాలంలో లంచాలు తీసుకుంటూ పట్టుబడడం పరిపాటిగా మారింది. ఇటువంటి పద్ధతి ఇలానే కొనసాగితే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోఇటువంటి ఘటనలే చోటుచేసుకుంటాయి. ప్రతి నెల చేసిన పనికి తగిన జీతం తీసుకుంటూ, ప్రభుత్వ పరంగా ఇతర సౌకర్యాలు అన్ని పొందుతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ కూడా ఇటువంటి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటు. లంచాలు తీసుకొని పట్టుబడి జైలుకి వెళ్లిన కొద్ది రోజుల్లోనే రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ బెయిల్ మీద బయటికి వచ్చి అదేపనితీరును పనుల్లో ప్రదర్శిస్తున్నారు. కాబట్టి ఇటువంటి వారికి కోర్టులు కఠినమైన శిక్షలు విధించాలి. ఇందుకోసం చట్టాల్లో సమూల మార్పులు తీసుకురావాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### షోకాజు నోటీసులు ఇవ్వడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలో స్కూళ్లలో టాయిలెట్ ఫోటోలు, మిడ్ డే ఫోటోలు, అప్లోడ్ చేయలేదని, మధ్యాహ్న భోజనాన్ని కొంతమంది విద్యార్థులు తీసుకోవడం లేదని తదితరపలు చిన్నకారణాలతో ఇటీవల కాలంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు షోకాజు నోటీసులుజిల్లా విద్యాశాఖ జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో ప్రతి చిన్న కారణాన్ని ఉపాధ్యాయులు తప్పిదంగా చూపుతూ, నెట్‌వర్క్ సమస్యలు, విద్యార్థుల వ్యక్తిగత సమస్యలు దృష్టిలో పెట్టుకోకుండా ప్రతి దానికి ప్రధానోపాధ్యాయులను బాధ్యులనుచేయడం, వారికి నోటీసులు ఇవ్వడం సమంజసంకాదు. నెల్లూరుజిల్లాలో 163మంది ప్రధానోపాధ్యాయులకు, ఇచ్చిన నోటీసులు తక్షణం ఉపసంహరించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### రైతు సమస్యలను పట్టించుకోండి

ప్రపంచవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కుతున్నారు అని ఆలోచించుకోవాల్సిన సందర్భంఇది. ఐరోపాలో ఒకప్పుడు కూరగాయల సంక్షోభంఒకవైపు, యుద్ధమేఘాలు మరోవైపు, ఎర్ర సముద్రం వ్యాప్తంగా వీస్తున్న వ్యతిరేక పవనాలు మరొకవైపు భారతదేశవ్యాప్తంగా 30 నెలలపాటు సాగిన మహారైతు ఆందోళన తెలియపరిచేది ఏమిటి? ఆర్థిక అభివృద్ధి నమూనా అని మాత్రమేకదా. 2024లో నమోదు అయిన అతి తక్కువ జాతీయ ఆదాయం మరోవైపు ప్రాథమిక రంగంపైన దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని తెలియచేస్తున్నాయి.

-భారత అవినాష్ భవాని, జనగామ

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆధ్యాత్మిక ముసుగులో నకి'లీలలు'

***ఒక నకిలీ బాబాపై ఒక ప్రాంతంలో చర్యలు తీసుకుంటే శిక్షలు అనుభవించి కూడా కొన్ని సందర్భాల్లో తిరిగి మరో ప్రాంతానికి వెళ్లి తమ స్థావరాలను ఏర్పర్చుకుంటున్నారు. ఏదిఏమైనా కులమత,వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర, విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమైన, అట్టుడికిపోతున్న మానవ హృదయ ఊహారాల్లో నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామీజీల,బాబాల వ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.***

దామెర్ల సాయిబాబ

సర్వమానవులు నిత్యంజీవన పోరాటంలో ఏదో విధమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉంటాడో కోరికలు లేని మనిషి లేడనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవుకాక తప్పదు. వారి వారి స్థాయిని బట్టి అవసరాలను బట్టి కోరికలు పెరుగుతూ ఉంటాయి. అందుకే అంటారు 'ధనము కలిగిన వానికి ధనము దాచుట రంధి (వ్యధ), ధనములేకున్ననూ పొట్టరంధి, సంతుకలిగిన వానికి సాకలేకను రంధి, సంతులేకున్ననూ చాలరంధి...'అలా పలురకరకాల సమస్యలతో,కోరికలతో,వ్యధలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం,భక్తి ముఖ్యంగా స్వామీజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరికి కొంతమేరకైనా ప్రశాంతత లభిస్తుందన్న ఆశతో స్వామీజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. భారతీయ ఆధ్యాత్మిక వాహినిలో స్వామీజీలు, గురువుల పాత్ర మహోన్నతమైంది. రాముడి పదసన్నిధి వైభవాన్ని కీర్తనలుగా పాడి తాను తరించి కోట్లాది ఆధ్యాత్మిక హృదయాల్లో త్యాగయ్య చిరంజీవిగా నిలిచారు. అలాగే తిరుమల వెంకటేశ్వరున్ని అనితర సాధ్యంగా కొలిచి అన్నమయ్య చరిత్రాత్ముడయ్యాడు. ఎందరో స్వామీజీల, పీఠాధిపతుల చరిత్ర చూసినా మనల్ని తరింప చేసేందుకు అవతరించిన మానవ మూర్తులుగా సాక్షాత్కరిస్తారు. ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలుకూడా మొలకెత్తడం అత్యంత దురదృష్టకరం. ప్రజల తపనను,ఆరాటాన్ని కొందరుస్వార్థపరులు స్వామీజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు కూడా చేస్తున్నారు. అందరు స్వామీజీలు, బాబాలు అలా చేస్తున్నారని చెప్పడంలేదు. ఇప్పటికీ త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసేవారు అనేక మందిఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాములు, బాబాల సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇదికూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెద్దగా పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి ఇది దగ్గర దారిగా కొందరు ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతల నాడిని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కాషాయ వస్త్రాలు ధరించి తెల్లవారేసరికి స్వామీజీలుగా, బాబాలుగా అవతరించవచ్చు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా, మరేచిన్న దుకాణం పెట్టాలన్నా ఎన్నో లైసెన్సులు, మరెందరో అధికారులచుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. దీనికి అలాంటి ఇబ్బందులు ఏమీ లేవు. అనుమతులు కానీ, లైసెన్సులు కానీ అవసరం లేదు. నాయకులనో, అధికారులనో తమ దారికిమళ్లించుకోగలిగితే ప్రభుత్వపరంగా రాయితీలపై భూములు పొందవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే కనీసం తమ పేరు కూడా తాము రాసుకోలేనివారు కాషాయ వేషధారణతో ఏవేవో చెప్పి ప్రజలను నమ్మిస్తున్నారు. దక్షిణతాంబూలాలతోపాటు పాద పూజలు చేయించుకుంటున్నారు. అలాంటి వారుచేసే కొన్ని వికృత చేష్టలు అమాయక ప్రజల ప్రాణంమీదకు తెస్తున్నాయి. తమ మంత్రాలతో రోగాలను నయం చేస్తామంటూ కింద పడేసి తొక్కడం,వాతలు పెట్టడం, ఇష్టానుసారంగా కొట్టడం, ఒకటేమిటి వారికితోచిన అటవీక చర్యలన్నీ చేస్తున్నారు. ఇదంతా చిన్న,చిన్న చోటస్వాముల లీలలు. ఏదైనా సంఘటన జరిగి ఫిర్యాదు అందితే పోలీసులు రంగప్రవేశం చేసి కేసులు పెట్టి వారిని అరెస్టు చేయడం,ఆతర్వాత మరచిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ఇక బడాస్వాముల సంగతి వేరు. వారి కార్యకలాపాలు, సంపాదన కూడబెట్టిన కోట్లాది


## ఒక్క మాట

రూపాయల ఆస్తులుచూస్తుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. వారు సల్పుతున్న రాసలీలు, అమ్మాయిల ఎగుమతులు, గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాల వ్యాపారం తదితరాలు బయటపడుతుంటే 'ఛీ' వీరా మన స్వాములు, వీరికా ఇంతకాలం మనం పూజలు చేశామని భక్తులే చీదరించుకుంటున్నారు. కొందరు దేశాన్ని విడిచి పలాయనమంత్రం పఠిస్తున్నారు. అలా వెళ్లిన వారిలో ఒకరు ఏకంగా ఒకద్వీపానికి రారాజుగా ప్రకటించుకున్నారు. కిడ్నాప్, అత్యాచారంలాంటి అభియోగాలతో 2019లో భారత్ నుంచి పారిపోయిన నిత్యానంద స్వామి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్‌కైలాస్ (యుఎస్‌కె) అంటూ ఒక దేశాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. చివరకు ఐక్యరాజ్యసమితిలో జరిగిన కీలక సమావేశంలో ఈ కైలాస్ దేశ ప్రతినిధిగా ఒక మహిళ హాజరుకావడమే కాదు ప్రసంగించడం ఆశ్చర్యం కలిగించింది. ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సును మధ్యలో వదిలేసి ఆధ్యాత్మిక గురువుగా అవతారం ఎత్తారు. దేశంలోని అతిపెద్ద రాజకీయ నాయకులతో ఆయన సంబంధాలు ఏర్పడ్డాయి. ఇన్ని లక్షలాది మంది ఆరాధించే గురువు ఒక సినీనటితో చేసిన రాసలీలలు టీవీల్లో ప్రసారం కావడంతో కొంతవరకు ఆయన ఏమిటో బయటకువచ్చింది. అయితే ఆయనను అప్రతిష్టపాలు చేసేందుకు బ్లాక్‌మెయిల్ చేసేందుకు ఇది సృష్టించారన్నది మరికొందరి వాదన. ఇదేదో ఆయన ఒక్కడే కొత్తగా చేయలేదు. ఎంతోమంది స్వామీజీల ముసుగులో ఇలాంటి కార్యక్రమాలు చేస్తూపట్టుబడి, జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో పేరొందిన ఒక స్వామీజీని ఆరుగురు యువతులతో రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్నారు. ఆ ముసుగులో ఆయన దాదాపు రెండువందల మందికిపైగా యువతులను విలాసవంతమైన హోటళ్లకు సరఫరా చేసేవారని పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఆయన చరిత్రను ఒకసారి పరిశీలిస్తే స్వామీజీ వేషంలో ఎంత సులభంగా మోసం చేసి కోట్లు ఆర్జించవచ్చో ఆచరణలో చేసి చూపెట్టాడు. ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్‌మి ప్రాంతం నుండి కట్టుబట్టలతో ఢిల్లీకి వచ్చి చాలా సంవత్సరాలపాటు ఒక హోటల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేశారు. ఆ తర్వాత కొంతకాలం మసాజ్ సెంటర్‌లో పనిచేసి అదేమీ లాభదాయకంగా లేకపోవడంతో స్వామీజీ అవతారంఎత్తాడు. అంతే ఆయన స్టార్ ఒక్కసారిగా తిరిగిపోయింది. పదేళ్లు తిరగకుండానే వందల కోట్లకు అధిపతి అయ్యాడు. ఒకటి, రెండుసార్లు పట్టుబడినా తన పలుకుబడి, డబ్బును ఉపయోగించి బయటపడ్డాడు. తమిళనాడులో ఒక స్వామీజీ అనేక మానభంగాలు, హత్యానేరం కింద జైలుపాలయ్యాడు. అవశేష ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక స్వామీ నకిలీ నోట్లు, నీలిచిత్రాలతోపట్టుబడ్డాడు. ఇలా రాసుకుంటూపోతే ఎన్నో సంఘటనలు ఎందరో నకిలీ బాబాలను, స్వామీజీలను ఉదహరించవచ్చు. ఇవన్నీ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసి వెలుగులోకి వచ్చిన సంఘటనలు మాత్రమే. మూడో కంటికి తెలియకుండా, తెలిసినా బయటపడకుండా నిరాటంకంగా కొనసాగుతున్న దొంగబాబాలు, స్వామీజీలు ఎందరో ఉండొచ్చు. కానీ ఆయాప్రాంత ప్రజలకుమాత్రం వీరి గురించి కొద్దోగొప్పో తెలిసే ఉంటుంది. అన్నింటికంటే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే కొందరునాయకులు,అధికారులు, ముఖ్యంగా పోలీసు అధికారులు, వివిఐపిలు ఇలాంటి వారికి భక్తులుగా మారి పాదపూజలు చేయడంతో సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. నమ్మకం, విశ్వాసం, భక్తిశ్రద్ధలనేవి వారివారి వ్యక్తిగతం. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. వారికి ఎలాంటి ఉద్దేశ్యాలు ఉండకపోవచ్చు. కానీ వివిఐపిల రాకను, వారు చేసే పూజా కార్యక్రమాలను ముందుగానే మీడియా ప్రతినిధులకు తెలిపివిస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యుల్లో విశ్వాసం పెంచేందుకు వీటిని ఎంతగానో ఉపయోగించుకుంటున్నారు. పెద్ద పెద్ద అధికారులు, నేతలే కాళ్లమీదపడి మొక్కుతుంటే మనమెంతఅని సామాన్యులు క్యూలు కడుతున్నారు. దీంతో ఈ నకిలీ బాబాలకు ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఇది రానురాను విస్తరిస్తున్నది. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు అరికట్టేందుకు ఎలాంటి చట్టాల్లేవు. మోసం చేసినప్పుడు బాధితులు పోలీసులదృష్టికి తీసుకు వెళ్లినప్పుడు చీటింగ్‌కేసుపెట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఒక నకిలీ బాబాపై ఒక ప్రాంతంలో చర్యలు తీసుకుంటే శిక్షలు అనుభవించి కూడా కొన్నిసందర్భాల్లో తిరిగి మరో ప్రాంతానికివెళ్లి తమ స్థావరాలను ఏర్పర్చుకుంటున్నారు. ఏదిఏమైనా కులమత,వర్గ,వైషమ్యాలతో విచ్ఛిన్నకర, విపరీత ఆలోచనా విధానాలు,కక్షలు కార్పణ్యాలు,స్వార్థంతో అతలాకుతలమైన, అట్టుడికిపోతున్న మానవ హృదయ కుహారాల్లోనుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామీజీల,బాబాలవ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత దురదృష్టకరం,బాధాకరం. ●

# పార్టీల ఉనికిని శాసిస్తున్న ఉచిత పథకాలు!

జోస్యుల వేణుగోపాల్

దేశంలో పేదరికం, అసమానతలు తొలగడం కోసం రిజర్వేషన్ల పేరుతో మొదలై పార్టీలకు ఓటు బ్యాంకులుగా అంచెలంచెలుగా రచించిన వినూత్న ఉచిత పథకాలు విశ్వరూపం దాల్చి, కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు లక్షలకోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, ఆర్థిక మాంద్యంతో అల్లాడిపోతున్నా, రూపాయి విలువ పడిపోతున్నా, అధికారి అందలాన్ని కాపాడుకోవడం కోసం అమలు చేయక తప్పనిసరి పరిస్థితి. ఎవరు అధికారంలోకి రావాలన్నా, అంతకుమించి అనాల్సి వస్తోంది. పదిసంవత్సరాల పాటు రిజర్వేషన్లు కొనసాగిస్తే పేదరికం పోతుందన్న ఆనాటి పెద్దల ఆలోచనలు క్రియాశూన్యతతో ఈ దేశంలో నలభైశాతం జనాభా ఇంకా కటిక పేదరికంలోనే మగ్గుతున్నారు. నాణ్యతలేని సరుకులు అరకొరగా చౌకడిపోల ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీ జరుగుతున్నా అది పేదరికాన్ని రూపుమాపలేదు. చౌక డిపోల ద్వారా కొన్ని ఉచితంగాను, కొన్ని అతి తక్కువ ధరల్లోను నాణ్యమైన సరుకులు నిబద్ధతతో పంపిణీ జరిగి ఉన్నట్లయితే ప్రజలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడి నేడు ఉచితాలకు ఎగబడే పరిస్థితి ఉండేది కాదు. స్వాతంత్ర్యానంతర 75 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ 'గరీబీ హటావో' 20 సూత్రాల లాంటి నినాదాలు కాగితాలకు పరిమితమైన దేవతా వస్త్రాలే. ఉపాధి, ఉద్యోగాల కల్పనపై ఏ ప్రభుత్వాలు సరైన దృష్టి సారించలేదు. సుదీర్ఘకాలం తర్వాత కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ విధి విధానాలు, ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు,అధికారపు



అలసత్వాలు, ప్రచారార్భాటాలు ప్రజలందరికీ పూర్తిగా అవగాహన అవుతున్నాయి. ప్రభుత్వాలకు జవాబుదారీతనం తప్పనిసరి అయింది. జాతీయ స్థాయిలో కూడా కేంద్ర ప్రభుత్వ మనుగడకు కూడా ఉచితాలు తప్పనిసరైనాయి. ప్రభుత్వాల నుంచి ఎంతో ఆశిస్తున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత కొత్త ఆలోచనలతో ఉచిత పథకాలనేవి చాలావరకు చేరువ చేశారు. ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు ఏమేరకు లబ్ధిపొందగలరో అందరికీ అర్థమయింది. కానీ ఉచిత పథకాలకు అలవాటు పడ్డ ప్రజలు ఉపాధి కల్పనను ప్రశ్నించడం మానేశారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం అర్రులు చాస్తున్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబాల వారంతా కుటుంబ పోషణకు దాదాపు ఉచితాల మీదనే ఆశపెట్టుకుని బతుకుతున్నారు. కాబట్టి ఏ ప్రభుత్వం ఏర్పడితే తమకు ఉచిత పథకాల లబ్ధి చేకూరుతుందో అని మాత్రమే ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో రెండు లక్షల యాభైవేల కోట్ల రూపాయల పైన పేదల ఖాతాల్లో నేరుగా జమ అయి బిలోప్రావర్టీ వర్గాల వారు బాగా లబ్ధిపొందారు. ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణా, తమిళనాడు ఇలా ఇంకా దేశంలోని చాలా రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లోని పథకాలను అధ్యయనం చేసి వాటిని అమలు చేసి అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల మనసుల్లో నాటుకుపోయిన ఈ అనుచిత లబ్ధి ఆలోచనను ఒడిసిపట్టిన రాజకీయపార్టీలు ఉచిత వరాల జల్లులకు గ్యారంటీ పత్రాలు ముద్రించి మరీ ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఒకరికి మించి మరొకరు ఇస్తున్న హామీలు సహేతుకమైనవేనా, ఆచరణ సాధ్యమైనవేనా, వీటిని ప్రోత్సహించాల్సిన అవసరముందా అన్నప్రశ్నలు పక్కనబెడితే ఏ పార్టీ అయినా 'అంతకు మించి' అనే హామీ ఇవ్వగలిగితేనే మనుగడ సాగిస్తుందనే విషయం అందరు రాజకీయ నాయకులు గ్రహించారు. ●

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అవసరం

డాక్టర్. కోలాహలం రామ్ కిషోర్

మన రాజ్యాంగం భారత్‌ను రాష్ట్ర యూనియన్‌గా స్పష్టంగా నిర్వచించింది. కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన చేస్తూ కేంద్రానికి కీలకమైన ఎక్కువ ఆదాయం వచ్చేశాఖలను కేంద్ర జాబితాలో చేర్చింది. ఖర్చుతో కూడిన పరిమిత అధికారాలనే రాష్ట్రాలకుఇచ్చింది. ఉమ్మడి జాబితాలోని అంశాలలో కూడా కేంద్రానికి, రాష్ట్రాలకు చట్టాలను చేసుకొనే అధికారాలను సమంగా ఇస్తూ ఒకవేళ వాటి మధ్య ఘర్షణ వస్తే మాత్రం కేంద్రంమాటే చెల్లుబాటు అయ్యేలా పెత్తనం అప్పగించింది. వీటితోపాటుపై మూడు జాబితాలలో చేర్చని అధికారాలను అవశిష్ట అధికారాల పేరుతో కేంద్రానికే అధికారాలను ఇచ్చింది. అనేక ఆదాయ వనరులను,విశేష పరిపాలనా అధికారాలనూ అనుభవిస్తూ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని పాలించే రాజకీయ పార్టీలకు సంతృప్తి ఉండటం లేదు. వాటి అధికార దాహం చల్లారటం లేదు. కేంద్రానికి ఆదాయం ప్రధానంగా రాష్ట్రాల నుండే వస్తుంది. చట్టప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో నుండి రాష్ట్రాలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు రాష్ట్రాలకు పంపిణీ చేసే బాధ్యతను రాజ్యాంగం కల్పించింది. అయినా కేంద్ర ప్రభుత్వాలు విపక్షాలు పాలించే రాష్ట్ర ప్రభుత్వాలను తమకు గల విశేష అధికారాలతో, అన్యాయాలతో తమ గుప్పిటలో ఉంచుకోవటానికి కృషి చేస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను తమ ఏజెంట్లుగా ఉపయోగించుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను పరోక్షంగా వేధిస్తున్నాయి. విపక్ష రాష్ట్రాలకు వచ్చే ఆదాయానికి గండికొడుతూ కేంద్రమే వసూలు చేసుకుంటుంది. అందుకు విపక్ష ముఖ్యమంత్రులు ఆందోళన బాటపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధినేతల నినాదాలతో మొన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ దద్దరిల్లింది. మొన్న విపక్ష ముఖ్యమంత్రులు నిరసన దీక్షలతో దేశరాజధాని హోరెత్తింది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య,డిప్యూటీ సీఎం శివకుమార్ ధర్నాచేశారు. తమిళనాడుకు చెందిన డీఎంకే, దాని మిత్ర పక్షాలు, ఎంపీలు సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికి కేరళ సీఎం విజయన్ కేంద్రం తీరుపై చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఢిల్లీ,పంజాబ్ ముఖ్యమంత్రులు జత కట్టారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ, విపక్షాల సమరోత్సాహం కూడా ఈ నిరసనలకు ఒక ప్రధాన కారణం. అయితే, కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న ఆదాయ పంపిణీపై ఏర్పడిన తగాదాలు ఈ నిరసనకు మూల కారణం అయిందనే విషయం తెలిసిందే. ఈపోరు అంతిమంగా ఉత్తర-దక్షిణ భారతదేశం సమస్యలుగా పరిణమించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఇప్పుడికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. ఇటీవల సంవత్సరాలలో ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత శృతిమించింది. అత్యధిక పన్ను వసూళ్లలో అధిక ఆదాయం సమకూర్చే దక్షిణాది రాష్ట్రాలు తమ వాటాలో అరకొరగా నిధులు పొందుతూ ఉంటే, అంతంత మాత్రమే ఆదాయం కలిగిన ఉత్తరాది బిజెపిరాష్ట్రాలు కేంద్రపక్షపాత పాలనతో అధిక నిధులను కాజేసుకుపోయే అన్యాయ ధోరణి ఇందుకు కారణం. ఒకవైపు జనాభాను అదుపులోఉంచుతూ, అధిక ఉత్పాదకతను సాధించి, బోలెండత పన్ను వసూళ్లు చేయటమే మేము చేసిన నేరమా! అని దక్షిణాది రాష్ట్రాలు వేస్తున్న ప్రశ్నలకు ఏ కేంద్ర ఆర్థికమంత్రి వద్ద సహేతుక సమాధానం లేదు. కేంద్రప్రభుత్వం విపక్షాలను ఉద్దేశపూర్వకంగా అణచివేస్తుంది. అనే భావన దక్షిణాది రాష్ట్రాల్లో పాతుకుపోయింది. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం కావాలి. సీఎంలు ఆందోళన బాట పట్టడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. ఫైనాన్స్ కమిషన్ నిర్ణయం ప్రకారమే అంతాజరుగుతుందని అందులో తమప్రమేయం ఉండదని ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌ను, ఇతర సభ్యులను తమ పార్టీ అనుచరగణంతో నియమించేది ఎవరు? కేంద్రమే కదా! ఇక ఆ గూటి చిలక వేరే పాట పాడుతుందా? ఇదంతా వేర్పాట్లు ఆలోచన ధోరణి వల్ల జరుగుతుందని బిజెపి కేంద్ర నాయకులు అంటున్నారు. ఈ నిధులు పంపిణీ ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ సిఫారసుల పరిధిలో జరుగుతున్నది. అయితే కమిషన్ ఉపయోగించిన సూత్రంపైన సంపన్నరాష్ట్రాలకు ఏకాభిప్రాయంలేదు. రాష్ట్రాలలో ఆదాయాన్ని బట్టి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ పంపిణీ మాత్రం జనాభా ప్రాతిపదికన జరుగుతూఉండడం ప్రస్తుతం వివాదానికి అసలుకారణం. తక్కువ జనాభా కారణంగా,సంపన్న దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఆదాయాలు పెద్దగా లేని ఉత్తరాది రాష్ట్రాలోలని జనాభాపెరుగుతూ ఉండటం అవికేంద్రంలో నిధులు అధిక వాటాను పొందగలుగుతున్నాయి. రేపు 'డిలిమిటేషన్' వల్ల తక్కువ జనాభా వల్ల తక్కువ ఎంపీ సీట్లు దక్షిణాది రాష్ట్రాలకు వస్తాయి. ఫ్యామిలీ ప్లానింగ్ అనే గత ప్రభుత్వ పథకాలను దక్షిణాది రాష్ట్రాల వలే అమలు పరచకపోవటం వల్ల ఉత్తరాది రాష్ట్రాల అధికఓటర్లతో ఎంపీలు ఎన్నిక అవుతారు. కేవలం ఉత్తరాది ఎంపీలతో దేశపాలన సాగుతుంది. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత నష్టపోతాయి. ఇకనైనా కేంద్ర-రాష్ట్ర సంబంధాలను తెగేదాక లాగకూడదు. 16వ ఫైనాన్స్ కమిషన్ అయినా ఏ మేరకు దిద్దుబాటు చర్యలను సూచిస్తుందో వేచిచూడాల్సి ఉంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం రాజకీయ కారణాలతో,మొత్తం దక్షిణాది రాష్ట్రాలపట్ల వివక్షత చూపుతుందనేఆరోపణలున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న నిరసన దక్షిణాదికి చెందిన తమిళనాడు, కేరళ,కర్ణాటక రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. కేంద్రం నిధులు విషయంలో అన్యాయానికి గురవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉంది. నిధుల విషయమై ఇప్పటికి వరకు గత ప్రభుత్వం కేంద్రంపై అలుపులేని పోరాటం చేసింది. నిపుణులు చెప్పినట్లు కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు సహకారసమాఖ్యా దిశగా ప్రయాణించాలి. ఉత్తర -దక్షిణ ధృవాలుగా కాకుండా ప్రజలంతా భారతీయులే అనేభావంతోముందుకు సాగాలి. ●

24-2pg5.qxd:24-2pg5.qxd 1/1/02 6:08 AM Page 1



# నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు ఖరారు

## థాకరే శివసేన, ఎస్పీ, ఆప్ పార్టీలతో ముగిసిన చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** లోక్‌సభ ఎన్నికలకోసం కాంగ్రెస్ ఆమ్ ఆద్మీపార్టీలు నాలుగు రాష్ట్రాల్లో అవగాహనకు వచ్చాయి. ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని కూడా ఖరారుచేసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మొత్తం వివరాలను మీడియాకు తర్వాత వెల్లడించాలని నిర్ణయించాయి. ఢిల్లీలోని ఏడుస్థానాల్లో నాలుగుస్థానాలు ఆప్, మూడు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కేటాయింపులు జరిగాయి. ఆప్ తమ అభ్యర్థులను, తూర్పు, పశ్చిమం, దక్షిణ ఢిల్లీల్లో పోటీకి దించుతుంది. వీటికితోడు న్యూఢిల్లీ స్థానంలో కూడా ఆప్ పోటీలో ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ వాయవ్య, ఈశాన్యఢిల్లీ, చాందిచౌక్ స్థానాలనుంచి పోటీ చేసేందుకు నిర్ణయించాయి. 2019 ఎన్నికల్లో బిజెపి అన్నిస్థానాల్లోను పోటీచేసి గెలిచింది. అలాగే గోవా, ఛండీఘర్, గుజరాత్; హర్యానాల్లోకూడా సీట్లసర్దుబాటు జరిగిందని తెలుస్తోంది. గుజరాత్‌లో రెండుస్థానాలు, హర్యానా, ఛండీఘర్‌లలో చెరొక స్థానంలోపోటీ చేయాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్రమోడీ స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ రెండుస్థానాల్లో పోటీచేస్తుంది. ఛండీగర్ స్థానం మాత్రం కాంగ్రెస్‌కు వెళుతుంది. అలాగే దక్షిణగోవాస్థానం కూడా కాంగ్రెస్‌కే పోతున్నది. ఇక ఆప్ హర్యానాలు ఒకస్థానంలో పోటీకి నిలబడుతుందని చెపుతున్నారు. మోడీ పార్టీకూడా ఛండీఘర్‌స్థానం గత ఎన్నికల్లో నిలబెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ గడచిన మూడు సార్లు ఈస్థానంలో గెలిచింది. 1999, 2004, 2009 సంవత్సరం ఎన్నికల్లో పవన్‌కుమార్ బన్సాల్ ఈస్థానంనుంచే గెలిచారు. ఇక కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి ఈవారంలో సీట్ల కేటాయింపు సర్దుబాట్లతో బిజీగా ఉంది. లోక్‌షభ తేదీల ఎన్నికలకు తేదీలు వెలువడుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో కూడా సీట్లసర్దుబాటును ఖరారుచేసుకుంటున్నది. అలాగే బెంగాల్‌లోక ఊడా మరోసారి చర్చలుజరుపుతోంది. ఇక పంజాబ్‌లో అయితే మొత్తం 13స్థానాల్లో ఆమ్ ఆద్మీపార్టీయే పోటీ చేస్తుందని గతంలోనే కేజ్రీవాల్‌ప్రకటించారు. యుపి డీల్‌పరంగాచూస్తే కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లోపోటీచేస్తుంది. మొత్తం 80 స్థానాల్లో అఖిలేష్‌యాదవ్ సమాజ్‌వాదిపార్టీ ఇతరప్రాంతీయ పార్టీలు 63స్థానాల్లో పోటీచేస్తాయి. భార్‌జోడో న్యాయ్‌యాత్రలో పాల్గొంటున్నట్లు ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా దేశంలోని అతిపెద్ద రాష్ట్రంలో సీట్ల సర్దుబాటు జరిగింది. ఇండియాకూటమినుంచి మిత్రపక్షంగా నితీష్‌కుమార్‌తోపాటు ఆపార్టీకూడా వైదొలిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి ఆవిర్భావనేతగా నిలిచిన నితీష్ తిరిగి కూటమికే ఝలక్ ఇచ్చారు. ఇక జయంత్‌చౌదరి ఆర్‌ఎల్‌డీ కూడా ఇండియా కూటమినుంచి వైదొలిగింది. ఈ రెండుపార్టీలు కూడా ఇపుడు బిజెపి, ఆరెల్‌డీ, జెడియు ఒక్కటిగా మారాయి. సీట్ల సర్దుబాటులో జాప్యం నివారించేందుకే ఇపుడు కాంగ్రెస్ సీనియర్లు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, సోనియా గాంధీలు రంగంలోకి దిగికీలకంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే శివసేన యుబిటి బాస్ ఉద్ధవ్‌థాకరేతో చర్చలుఏజరిపారు. ఇక ప్రియాంకగాంధీ వాద్రా కూడా అఖిలేష్‌యాదవ్‌తో డీల్‌ను ఖరారు చేసారు. సోనియాగాంధీ సాయంతో బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీతో మరోసారి సంప్రదింపులు జరిపి డీల్ ఖరారు చేస్తారని అంచనా. మమతతో సోనియాకు మంచి సంబంధాలున్నాయి. అందువల్లనే బెంగాల్ సమస్యను సోనియాకే పార్టీ నేతలు అప్పగించారు.



## కుటుంబ పాలనవల్లే దశాబ్దాలుగా యుపిలో కుంటుపడిన అభివృద్ధి

### వారణాసిలో ప్రధాని మోడీ

**వారణాసి, ఫిబ్రవరి 24:** కుటుంబరాజకీయాలు, వారసత్వ రాజకీయాలు, అవినీతి, ఆశ్రితపక్షపాతం వల్లనే ఉత్తరప్రదేశ్ గడచిన కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనకబడిపోయిందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. వారణాసి రోడ్లపై మద్యంసేవించి యువత పడిపోతున్నారని రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. స్పృహలో లేనివారే ఇలాంటి వ్యాఖ్యలుచేస్తారని, యువత మత్తులో ఉందని అర్థరహిత విమర్శలుచేస్తారని తిప్పికొట్టారు. తన సొంత నియోజకవర్గం వారణాసిలో 13 వేల కోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేసిన తర్వాత ప్రధానిమోడీ మాట్లాడుతూ దశాబ్దాలుగా వారణాసిలో కుటుంబ వాదం నడిచిందని బుజ్జగింపు రాజకీయాలు నడపడంలో సిద్ధహస్తులుగా మారిపోయారని వాదించారు. కాంగ్రెస్ సభ్యులు, షాహి పరివార్ మొత్తం ఇపుడు వారణాసి యువతను మత్తులో జోగుతున్నారన్న అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గడచిన పదేళ్ల కాలంలోనే వారణాసిలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని అన్నారు. పదేళ్లుగా వారణాసి తనను బనారసీబాబుగా మార్చిందని, కాశీలోని ప్రజల జీవనశైలిని ఆసాంతం మార్చివేసేందుకు తాను కృషిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు, నిరుపేదలకు తమ ప్రభుత్వంచేసిన మంచి పనులను చెపుతూనే పశుసంవర్ధకశాఖ సాయంతో మహిళలు స్వయం సమృద్ధి దిశగా వెళ్లేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సన్నకారు, చిన్నకారు రైతులతోపాటు భూమిలేని నిరుపేదలు సైతం పశుపోషణతో లబ్దిపొందుతున్నట్లు తెలిపారు. చేతివృత్తులను ప్రోత్సహించేందుకు స్థానిక నినాదం మరింతగా పుంజుకోవాలని అన్నారు.

చిన్నరైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నేనే అంబాసిడర్‌నని మోడీ చెప్పారు. ఈసందర్భంగానే గాడ్గే మహారాజ్ శత జయంతి సందర్భంగా ప్రధానిమోడీ నివాళు లర్పించారు. సంత్ రవిదాస్ 647వ జయంతి సందర్భంగా మోడీ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మాదిరే గాడ్గే బాబా కూడా దళితులు, అణగా రిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసారని తెలిపారు. దళితు అభ్యున్నతి సంక్షేమంపరంగా తనకు బాబాసాహెబ్ స్ఫూర్తి అని గాడ్గే బాబా కూడా అంబేద్కర్ ఆశయాలను గౌరవించేవారని అన్నారు. మహారాష్ట్రలో సామాజిక పరివర్తనానికి విశేషకృషిచేసారని గాడ్గేబాబాను గుర్తుచేసారు. ఆయన అసలు పేరు దేబుజీ ఝింగ్రాజీ జనోర్కార్ అని అమ్రావతి జిల్లాలోని అంజన్‌గాంవ్ సూర్జితాలాకూలోని షెంద్‌గాంవ్‌లో జన్మించిన గాడ్గేబాబా దళితులు, పీడిత వర్గాల మేలుకోసం అహర్నిశలు తపించారని అన్నారు.

## పవార్ ఎన్సీపీకి ట్రంఫెట్ గుర్తు కేటాయింపు

### కొత్తగుర్తుతోనే పోటీ చేస్తామంటున్న శరద్‌పవార్ ఎన్సీపి

**ముంబయి, ఫిబ్రవరి 23:** అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీనే అసలైన ఎన్సీపీగా గుర్తిస్తున్నట్లు ప్రకటించిన ఎన్నికల సంఘం పాత ఎన్సీపీ గుర్తు, పేరును అజిత్ వర్గానికే కేటాయించిన తర్వాత పవార్ వర్గం ఎన్సీపీఎస్పీ పేరుతోపాటు కొత్త గుర్తును కూడా తెచ్చుకుంది. ఎన్నికల సంఘం సాంప్రదాయబద్ధమైన ట్రంఫెట్ ఊదుతున్న వ్యక్తి గుర్తును పవార్ వర్గానికి కేటాయించింది. ఎన్నికలసంఘం పూర్తిగా అజిత్‌పవార్ వర్గానికే కొమ్ముకాసిందని పేర్కంటూ శరద్‌పవార్ శిబిరం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీం తాజాగా సోమవారం తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ శరద్‌పవార్‌వర్గానికి కేటాయించిన పేరు కొనసాగుతుందని అన్నారు. ఈనెల ఏడో తేదీ ఎన్నికల సంఘం జారీచేసిన ఉత్తర్వులపై పవార్ వర్గం సుప్రీంకోర్టులో సవాల్‌చేసిన సంగతి తెలిసిందే. శరద్‌పవార్ వర్గానికి కూడా కొత్త గుర్తును ఇవ్వాలని సూచించిన సుప్రీం ఉత్తర్వులకు అనుగుణంగానే సాంప్రదాయకంగా వినియోగించే ట్రంఫెట్ గుర్తును కేటాయించింది. ఈ గుర్తునే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పవార్‌పార్టీ అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులకు కేటాయించుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. పార్టీ ప్రతినిధి క్లైడ్ క్రాస్టో కూడా ఇదే అంశాన్ని ధృవీకరిస్తూ తమ పార్టీ ఇదే గుర్తుతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తుందని అన్నారు.

## పంటరుణాలపై వడ్డీమాఫీని ప్రకటించిన హార్యానా సిఎం

### 1.89 లక్షలకోట్లతో కొత్త సంవత్సరం బడ్జెట్

**ఛండీఘర్,ఫిబ్రవరి 23:** రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హర్యానాలోని మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం రైతులను బుజ్జగించే పనిలో పడింది. సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, పంజాబ్, హర్యానా సరిహద్దులతోపాటు ఢిల్లీ సరిహద్దుల్లో కూడా రైతుల నిరసనలను దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకున్న పంటరుణాలకు వడ్డీ మాఫీనీ ప్రకటించింది. ఇందుకోసం బడ్జెట్‌లోనే నిధుల కేటాయింపులు జరిపింది. హార్యానా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి 1.89 లక్షలకోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లో రైతులు, వ్యవసాయ రంగానికి ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చింది. వడ్డీ రాయితీతోపాటు, కొన్ని రకాల పంటరుణాలపై పెనాల్టీలను కూడా రద్దు చేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికే 14 పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించిన హార్యానా ప్రభుత్వం రాష్ట్రం పరంగా రైతులు ఎవ్వరూ నిరసనల్లో పాల్గొన కుండా ఉండేవిధంగా వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. పంటరుణాల అసలు



మొత్తాన్ని వచ్చే మే 31వ తేదీలోపు చెల్లించిన పక్షంలో రైతులకు వడ్డీరాయితీ అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు మాజీ సిఎం భూపేంద్ర సింగ్ హూడా స్పందించారు. రైతులపట్ల అంత ప్రేమే ఉంటే వారిపై ఎన్‌ఎస్‌ఎ చట్టాన్ని ఎందుకు ప్రయోగించారని, హర్యానా సరిహద్దుల్లో రైతులపై ఎందుకు దాడులుచేసారని ప్రశ్నలు కుమ్మరించారు. నేను ఒక రైతు బిడ్డనని, రైతుల కష్టాలు తనకు ఆసాంతం తెలుసునని మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా రైతు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని హూడా వ్యాఖ్యలకు హర్యానా సీఎం ఘాటుగా స్పందించారు. రైతు బిడ్డగా తనకు రైతు కష్టాలు మొత్తం తెలుసునని, రైతు సంక్షేమపథకాల అమలు తీరుపట్ల కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకుండా ఉందని అన్నారు.

## అర్ధరాత్రి వేళ వారణాసి రోడ్డును తనిఖీ చేసిన మోడీ

**వారణాసి, ఫిబ్రవరి 23:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. తన సొంత నియోజకవర్గం వారణాసి చేరుకున్న ఆయన వచ్చి రాగానే స్థానికంగా ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన శివ్‌పుర్, ఫుల్‌వరియా, లహరతారా మార్గ్‌ను అర్ధరాత్రివేళ తనిఖీ చేశారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని సోషల్ మీడియాలో పంచుకున్నారు. రూ.360 కోట్లతో నిర్మించిన ఈ మార్గ్‌ను ఇటీవలే ప్రారంభించారు. దీని వల్ల దక్షిణ వారణాసి ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయని మోడీ తెలిపారు. ఈ రహదారి మార్గంతో బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి వారణాసి ఎయిర్‌పోర్టుకు వెళ్లే సమయం దాదాపు సగం తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీలకు ముందు వారణాసి వీధుల్లో మోడీ రోడ్‌షోలో పాల్గొన్నారు. రాత్రివేళ అయినప్పటికీ, ఆయనను చూసేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. ప్రధానిపై పూలవర్షం కురిపించారు. పర్యటనలో భాగంగా వారణాసిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. సంత్ గురు రవిదాస్ జన్మస్థలిని దర్శించుకున్నారు.



## ప్రధాని మోడీపై ప్రశ్న.. గూగుల్ జెమినీ వివాదాస్పద సమాధానం.. కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** ఇప్పుడు ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హవా నడుస్తోంది. ఈ క్రమంలోనే అన్ని టెక్ దిగ్గజాలు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాట పడుతున్నాయి. అయితే టెక్నాలజీలో చిన్న చిన్న పొరపాట్లు పెద్ద తప్పులకు కారణం అవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఉన్న సమాచారం అంతా నిజమైందో కాదో తెలియక నెటిజన్లు తీవ్ర అయోమయానికి చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలె టెక్ దిగ్గజం గూగుల్ కూడా జెమినీ అనే ఏఐ టూల్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది అత్యంత అడ్వాన్స్‌డ్ వర్షన్ ఎఐ టూల్‌అని చాలా ఖచ్చితత్వంతో సమాధానాలు ఇస్తుందని గూగుల్ ప్రకటించింది. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురించి గూగుల్ జెమినీ ఎఐ టూల్‌లో అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ సమాధానం పట్ల కేంద్రప్రభుత్వం చాలా సీరియస్ అయింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫాసిస్టా అంటూ ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు గూగుల్ జెమిని ఎఐ ఇచ్చిన సమాధానం ప్రస్తుతం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇదే ప్రశ్నను అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ గురించి అడిగితే మాత్రం ఖచ్చితంగా, స్పష్టంగా సమాధానం చెప్పలేం అంటూ జెమినీ ఎఐ టూల్ జవాబు ఇవ్వడం గమనార్హం. అయితే ప్రధాని నరేంద్రమోడీ గురించి అడిగిన ప్రశ్న, దానికి గూగుల్ జెమినీ ఎఐ టూల్ ఇచ్చిన సమాధానికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను ఓ నెటిజన్ సోషల్ మీడియాలో షేర్ చేయగా అవి తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో గూగుల్ జెమిని ఎఐ టూల్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ ఎఐ టూల్ పక్షపాతంగా వ్యవహరిస్తోందంటూ నెటిజన్లు తీవ్రస్థాయిలో మండి పడుతున్నారు. ఈ విషయం కాస్తా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కేంద్రం దీన్ని తీవ్ర విషయంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై కేంద్ర ఐటిశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. ఇది ఐటిచట్టం నిబంధనలను ఉల్లంఘించడం కిందకి వస్తుందని పేర్కొన్నారు. క్రిమినల్ కోడ్ నిబంధనలను కూడా ఉల్లంఘించినట్లేనని తీవ్ర హెచ్చరికలు చేశారు. గూగుల్ గతేడాది డిసెంబర్‌లో ఈ అడ్వాన్స్‌డ్ వెర్షన్‌జెమినీ ఎఐ టూల్‌ను పరి చయం చేసింది. ఇది టెక్స్ట్, ఫొటో, ఆడియో, వీడియో, కోడింగ్ వంటి వివిధ రకాల సమా చారాన్ని 90 శాతం ఖచ్చితత్వంతో అందిస్తుం దని తెలిపింది. అయితే ఇటీవల జెమినీ వాడ కంపై గూగుల్ తమ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది. ఈ ఎఐ టూల్ ద్వారా సందే హాలు నివృత్తి చేసుకునే క్రమంలో లేదా సమా చారం తెలుసుకునే సమయంలో వ్యక్తిగత, సున్నితమైన డేటాని షేర్ చేయవద్దని సూచించింది.


## బెంగాల్‌పైనే బిజెపి ఫోకస్

### రెండుసార్లు మోడీ పర్యటనకు ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** లోక్‌సభకు వచ్చే ఏప్రిల్, మేనెలల్లో ఎన్నికలు జరగనున్న తరుణంల ప్రధానమంత్రి నరేంద్రమోడీ రెండురోజుపాటు పశ్చిమబెంగాల్‌లోపర్యటించనున్నారు. మార్చి 1,2 తేదీల్లో ఆయన బెంగాల్‌లోని రెండు కీలక లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటిస్తారని బెంగాల్ బీజేపీ చెపుతోంది. ఆరాంబాగ్, కృష్ణ నగర్‌లలో ప్రధాని పర్యటన ఉంటుందని పేర్కొంటున్నారు. 2019లో బీజేపీ టిఎంసిల మధ్య హోరాహోరీ పోరుసాగింది. సందేశ్‌ఖాలీ ఘటనతో బెంగాల్‌ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో మోడీ పర్యటించడం తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే మార్చి ఆరో తేదీ మరోసారి బెంగాల్‌లోని బరసాత్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తారని చెపుతున్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ మాట్లాడుతూ ఆరోజు జరిగే మహిళా ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారని చెపుతున్నారు.

సందేశ్‌ఖాలీబాధిత మహిళలతో కూడా మోడీ ముచ్చటిస్తారని చెపుతున్నారు. బాధిత మహిళలు కోరితే ప్రధానితో మాట్లాడే ఏర్పాట్లు చేస్తామని సుకాంత మజుందార్ చెప్పి నప్పటికీ వాస్తవానికి ఏ చిన్న సంఘటన జరి గినా తమకు అనువుగా మలుచుకునేందుకు బీజెపీ ఉత్సాహంతో ఉన్న సంగతి తెలిసిందే.

## చంద్రుడి ఉపరితలం చేరిన తొలి ప్రైవేట్ ల్యాండర్



**కేప్‌కెనవెరాల్, ఫిబ్రవరి 23:** అమెరికాకు చెందిన ప్రైవేటు ల్యాండర్ ఒడిస్సస్ గురువారం చంద్రుడిపై దిగింది. 1972లో అపోలో మిషన్ తర్వాత నాసా చేపట్టిన చంద్రమండల యాత్ర ఇదే కావడం గమనార్హం. తాజా ప్రయోగంతో ఒక ప్రైవేటు సంస్థ చంద్ర మండల యాత్రను తొలిసారిగా దిగ్విజయంగా చేపట్టినట్టయింది. గతవారమే ఇంట్యూటివ్ మెషీన్స్ ఈ ల్యాండర్‌తో కూడిన రాకెట్‌ను ప్రయోగించింది. ల్యాండర్ నుంచి వచ్చే సంకేతాలు బలహీనంగా ఉన్నాయని ఇంట్యూటివ్ మెషీన్స్ వెల్లడించింది. అయితే, చంద్రుడి ఉపరితలంపై దిగిందని మాత్రం ధ్రువీకరణ అయినట్లు తెలిపింది. ప్రస్తుతం దాని పరిస్థితి ఏమిటి? ఏ ప్రాంతంలో ల్యాండ్ అయ్యిందనే విషయాలు మాత్రం వెల్లడించలేదు. చంద్రుడిపై దిగినట్లు ప్రకటించిన వెంటనే లైవ్ వెబ్‌క్యాస్ట్‌ను నిలిపివేశారు. ల్యాండర్ నుంచి వస్తున్న బలహీన సిగ్నల్స్‌ను ఎలా మెరుగుపర్చాలో విశ్లేషిస్తున్నామని ఈ ప్రాజెక్టు డైరెక్టర్ టిమ్ క్రెయిన్ ప్రకటించారు.

ఈ ప్రయోగంతో దాదాపు 50 యేళ్ల తర్వాత అమెరికా చంద్రమండల యాత్ర చేపట్టినట్టయింది. మరోవైపు చంద్రుడి ఉపరితలంపైకి చేరిన తొలి ప్రైవేట్ కంపెనీగా ఇంట్యూటివ్ మెషీన్స్ నిలిచింది. గత నెలలో ఆస్ట్రోబోటిక్ ఆ దిశగా అడుగులు వేసినప్పటికీ అది విఫలమైంది. ఒడిస్సస్ ప్రయోగం కోసం ఇంట్యూటివ్‌కు నాసా 118 మిలియన్ డాలర్ల నిధులను అందజేసింది. రోదసీ యాత్రలను వాణిజ్యీకరించడంలో భాగంగా దీన్ని చేపట్టింది.

దక్షిణ ధ్రువానికి 300 కిలోమీటర్ల దూరంలో ల్యాండర్‌ను దింపాలని ఇంట్యూటివ్ మెషీన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. 'మాలాపెర్ట్ ఏ' అనే బిలానికి సమీపంలో అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని ల్యాండ్ అయ్యేలలా ప్రోగ్రామ్ చేశారు. వారంపాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు.



## మహారాష్ట్ర మాజీ సిఎం మనోహర్ జోషి కన్నుమూత

**ముంబయి, ఫిబ్రవరి 23:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మనోహర్ జోషి (86) కన్నుమూశారు. రెండు రోజుల క్రితం గుండెపోటుతో ముంబయిలోని పిడి హిందుజీ ఆస్పత్రిలో చేరిన ఆయన శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు గురువారం సాయంత్రమే ఆస్పత్రివర్గాలు ప్రకటించాయి. గత యేడాది మే నెలలోనూ మెదడులో రక్తస్రావం కారణంగా ఆస్పత్రిలో చేశారు. శివసేన పార్టీలో కీలక నేతగా ఎదిగిన మనోహర్ జోషి 1995 నుంచి 1999 మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో 2002-2004 మధ్య లోక్‌సభ స్పీకర్‌గానూ వ్యవహరించారు. 1937 డిసెంబరు 2న నాంద్వేలో జోషి జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం ముంబయిలో సాగింది. సతీమణి అనఘ మనోహర్ జోషి 2020లో మరణించారు. ఆయనకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తొలినాళ్లలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన మనోహర్ జోషి 1967లో రాజకీయల్లోకి ప్రవేశించారు. 1968-70 మధ్య మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గానూ వ్యవహరించారు. 1967-77 మధ్య ముంబయి మేయర్‌గా పనిచేశారు. 1972లో మహారాష్ట్ర శాసనమండలికి ఎన్నికయ్యారు. మూడుసార్లు ఎమ్మెల్సీగా పనిచేసిన తర్వాత 1990లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 1990-91 మధ్య అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లో శివసేన తరఫున ముంబయి నార్త్-సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎంపిగా విజయం సాధించారు.

### అమిత్‌షాపై చేసిన వ్యాఖ్యల కేసులో

## రాహుల్‌గాంధీకి జార్ఖండ్‌హైకోర్టు షాక్

**రాంచి, ఫిబ్రవరి 23:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై 2018లో ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలయిన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి షాక్ తగిలింది. ఈకేసు విచారిస్తున్న జార్ఖండ్ హైకోర్టు ఈకేసును కొట్టివేసేందుకు నిరాకరించింది. ఈనెల 16వ తేదీ రాహుల్‌గాంధీ లిఖితపూర్వక నివేదికను కోర్టులో అందించారు. అయితే ఆనాడు జస్టిస్ అంబుజ్‌నాథ్ తన నిర్ణయాన్ని రిజర్వులో ఉంచుకున్నారు. ఎన్నికల ర్యాలీల్లో 2018లో రాహుల్ గాంధీ చాయిబాసాలో జరిగిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బిజెపి నాయకుడు నవీన్‌ఝూ క్రిమినల్ పరువునష్టం కేసు దాఖలుచేసారు. రాహుల్‌గాంధీకి ఈనెల 20వ తేదీన ఇదే తరహా మరోకేసులో బెయిల్ మంజూరయింది. సుల్తాన్‌పూర్‌లో బిజెపి నాయకుడు విజయ్‌మిశ్రా దాఖలుచేసిన కేసులో ట్రయల్‌కోర్టు బెయిల్ ఇచ్చింది. అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని బిజెపి నాయకుడు చెప్పారు. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసారని, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అమిత్‌షాపై అవమానకర వ్యాఖ్యలు చేసారని బిజెపి నాయకుడు వాదించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడే అయినా కూడా అమిత్‌షా ఒక హత్య కేసులో నిందితుడని పేర్కొన్నారు. అయితే అంతకు ముందే సిబిఐ 2005లో బోగస్ ఎన్‌కౌంటర్ కేసుకు సంబంధించి ఆయనపై పెట్టిన కేసును ఎత్తివేసింది. భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఇపుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గత 18వ తేదీ విచారణకు కూడా రాలేదు. దీనితో రాహుల్‌పై నమోదు చేసిన కేసుపరంగా విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. అలాగే హైకోర్టు సైతం రాహుల్ దాఖలుచేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.




## సూర్య పరిశోధనలో మరో మైలురాయి

### ఆదిత్య ఎల్1 మిషన్‌లో కీలక పరిణామం ప్రకటించిన ఇస్రో

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సూర్య పరిశోధనల కోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్రో శాస్త్రవేత్తలు శుక్రవారం ఈ మేరకు పరిశోధనను సగర్వంగా ప్రకటించారు. ఆదిత్య ఎల్1లోని ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజి (పాపా) పేలోడ్ విజయవంతంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. దీని అధునాతన సెన్సార్ల ఈ నెల 10, 11వ తేదీలలో సంభవించిన పరిణామాలతో పాటు కరోనల్ మాస్ ఎజెక్షన్ల (సిఎంఇ) సౌర గాలి ప్రభావాన్ని విజయవంతంగా గుర్తించినట్లు ఇస్రో ట్వీట్ చేసింది. ఇది సూర్య పరిశోధనలో ఒక కీలక ఘట్టంగా, మైలురాయిగా భావిస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా భారతీయ తొలి సూర్య పరిశోధన ఉపగ్రహం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్-1 పాయింట్‌కు 127 రోజుల వ్యవధిలో ఈ ఆదిత్య ఎల్1 చేరి పరిశోధనలు ప్రారంభించింది. ఇప్పటికే మాగ్నెటో మీటర్ పనితీరును విజయవంతంగా ముగించినట్లు ఇస్రో గతంలోనే ప్రకటించింది.

ప్రస్తుతం పాపా పరిశోధన కూడా సక్రమంగా జరుగుతున్నట్లు గుర్తించి ఇస్రో వర్గాలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి.



## మహువాకు ఢిల్లీ హైకోర్టు ఝలక్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ మాజీ ఎంపీ మహువా మొయిత్రాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. విదేశీ మారక ద్రవ్యనిర్వహణ చట్టం ఉల్లంఘన కేసులో మహువా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం ఢిల్లీ హౌకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించి ఈడీ తనకు సంబంధించిన సమాచారాన్ని లీక్ చేస్తోందని.. దాన్ని నిరోధించాలని మహువా ఈడీకి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ జడ్జి జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్ తీర్పును రిజర్వులో పెట్టి నేడు విడుదల చేశారు. మహువా మెయిత్రి చేసిన ఆరోపణలను ఈడీ తరఫు న్యాయవాది ఖండించారు. ఈ కేసు సంబంధించి మహువా సమాచారాన్ని ప్రెస్ రిలీజ్ లేదా మీడియాకు వెల్లడించడంలేదని తెలిపారు.

24-2pg6exHMNWJQE-ff.qxd:24-2pg6exHMNWJQE-ff.qxd 1/1/02 7:49 AM Page 1



## చిరుధాన్యాల వినియోగం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలి : మంత్రి కాకాణి



చిరుధాన్యాలతో రుచికరమైన వంటలు చేసుకునే విధానం పై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్తమైన చిరుధాన్యాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యావసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 సందర్భంగా చిరుధాన్యాలతో రుచికరమైన 100 రకాల వంటలు చేసే విధానంపై వ్యవసాయశాఖ రూపొందించిన పుస్తకాన్ని శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు మంత్రి ఈసందర్భంగా తెలిపారు. గతంలో చిరుధాన్యాలు విరివిగా వాడేవారని మళ్ళీ ఇప్పుడు ప్రజలు చిరుధాన్యాల వినియోగం వైపు దృష్టిసారిస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యసంరక్షణకు చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతిఒక్కరూ చిరుధాన్యాలను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు, ఇంగ్లీషులో రూపొందించిన ఈపుస్తకం ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని పుస్తకం రూపొందించిన వ్యవసాయశాఖ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంట వ్యవసాయశాక ప్రత్యేక కమీషనర్ చేవూరు హరికిరణ్, డాక్టర్ శారదాజయలక్ష్మీ, సిహెచ్.బాలూనాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నేడు సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానానికి ఏర్పాట్లు



త్రిశూల స్నాన ఘట్టాలను పరిశీలిస్తు చైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** నేడు సద్యోముక్తి ఉత్సవం. ఈ ఉత్సవంతో శివయ్యసన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం అని చెప్పవచ్చు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరౌతారు. ఈ ఉత్సవాలను గతంలో స్వర్ణముఖి నది ప్రకృతి వాతావరణంలో నిర్వహించే వారు. కానీ నేడు ఇక్కడంతా ఫ్లోరింగ్ చేసారు. గత ఏడాది నుంచి ఇక్కడ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లను పరిశీలించారు.

**బ్రహ్మోత్సవాలకు ముస్తాబులు:**

దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమౌతుంది. ఈ మేరకు అధికారులు చక చకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాలను జనరంజకంగా నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు. మార్చి 3 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తారని భావించి చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది చక్రస్నానానికి హాజరౌతారనే అంచనాలతో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టారు. ఇక నదిలో ప్రతి ఏడాది సద్యోముక్తి ఉత్సవంలో మహిళా భక్తులు ఉత్సవాల్లో తోసులాట చోటు చేసుకుంటుంది. ఈ సమస్యపై అవగాహన ఉన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సద్యోముక్తి కి ఏర్పాట్లు ఇఇ నూకారత్నమ్మ, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానం అని పిలుస్తారు. ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంకేతం. ఈ రోజు పంచమూర్తుల ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో జరిగే 'త్రిశూల స్నానానికి' భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ఆలయం నుంచి పంచమూర్తుల్ని జీవనది స్వర్ణముఖి నదిలోకి తరలిస్తారు. ఇక్కడ వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తూ సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తూ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తారు. త్రిశూలాన్ని జీవనది పవిత్ర నీటిలో స్నానమాచరింపజేస్తారు. ఇందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శుద్ధనీటిని ఏర్పాటు చేశారు. గతానుభవాల దృష్ట్యా ఇక్కడ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏర్పాటు చేశారు. తోసులాట తొక్కిసలాట జరగకుండా వచ్చే మహిళా భక్తులు ప్రశాంతంగా కూర్చొని ఉత్సవాల్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా వేదికలను రూపొందించారు. కాగా చలమలో భక్తులు మునిగి మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఇందుకు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. చలమ చుట్టూబారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి పది రోజుల ముందు వచ్చే ఈ కార్యక్రమాల్ని మాఘపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేయటం ఆనవాయితి. ఇందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. త్రిశూల స్నామాచరించే స్వర్ణముఖి నదిలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించే చోట సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చి దిద్దుతున్నారు. త్రిశూల స్నానంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారని భావిస్తున్నారు. దాంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపధ్యంలో శుక్రవారం పరిపాలనా భవనంలో ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు నిర్వహించిన సమీక్షల్లో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, సూర్యప్రసాద్, సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం, రాజేశ్వరి, వెంకటస్వామి, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్‌గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి స్వామి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రఘునాథ్‌రెడ్డి వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్, సూర్య ప్రసాద్ పాల్గొన్నారు.

## తెలుగు, సంస్కృత భాషల ప్రత్యేకత శతావధానం

### భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యత

### 26నుండి 5రోజులు శతావధానం



ధర్మపథంలో నృత్యనీరాజనమందిస్తున్న కళాకారిణులు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 23, ప్రభాత'వార్త' :** తెలుగు మరియు దేవభాష సంస్కృతంలో మాత్రమే ప్రత్యేకంగా వుండే శతాశధానం నేటి విద్యార్థులకు, ప్రజలకు పరిచయం చేసే దిశగా విజయవాడలో శతావధానం నిర్వహించబోతున్నారు. సంస్కృతం, తెలుగు భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యతగా స్వీకరించి

బెజవాడ దుర్గమ్మ ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని వంటి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ నేతృత్వంలో ఈనెల 26 నుండ మార్చి 1 వరకు ప్రతిష్టాత్మకంగా శతావధానం నిర్వహించాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆదేశం మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. వందమందికి పైగా పృఛ్చకుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ఈ బృహత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని భవిష్యత్‌తరాలకు భాషను, సాహిత్యాన్ని, సంస్కృతిని అందించేందుకు నిర్వహిస్తున్నామన్నారు. భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు, అటల్‌బీహారీ వాజ్‌పేయి, మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ వంటి ప్రముఖుల సమక్షంలో అవధానములు నిర్వహించిన బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ చేత ఈనెల 26 నుండ మార్చి 1 వరకు శ్రీ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు, తిరిగి మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 8 వరకు నిర్వహిస్తామన్నారు. శ్రీ కనకదుర్గమ్మ వారి వైభవం, కీర్తి, మహిమలు గురించి విశేషరీతిలో వివరిస్తూ, సంస్కృతాంధ్ర భాషలో 126 మంది పండితులు పాల్గొనే ఈ కార్యక్రమం విజయవాడలోనే మొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు విద్యాభాషా వికాసం, విజ్ఞన వికాసం కలిగించే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

**- దుర్గమ్మ సేవలో జస్టిస్ సివి నాగార్జున రెడ్డి:**

దుర్గమ్మను శుక్రవారం ఏపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఇఓ కె ఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానపథకానికి లక్ష విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన నవీన్‌కుమార్, ఆయన కుటుంబసభ్యులతో కలిసి రు.1,16,150ల విరాళాన్ని శుక్రవారం ఆలయ అధికారులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు నృత్యనీరాజనం:**

శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా పలువురు కళాకారులు నృత్యమందించి దుర్గమ్మను సేవించుకున్నారు. శ్రీ వాగ్దేవి నృత్యాలయ కు చెందిన నాట్యాచార్య శివకుమార్ నేతృత్వంలో భవ్య, చరిష్మ, హాసిని, సాధన, మోక్షిత, లాస్య శ్రావ్య, జ్యోతి, ఇషా, హిత, సహస్ర, సంగీత తదితర కళాకారిణులు అదిగో అల్లదివో, జయజనార్ధన, గరుడగమన, నమశ్శివాయ, భోశంభో, జతీశ్వరి, మహాదేవశివశంభో, రాముడు రాఘవుడు, కొండలలో నెలకొన్న తదితర కీర్తనలకు నర్తించి వీక్షకుల మన్ననలందుకున్నారు.

**- నేడు గిరి ప్రదక్షిణ:**

ప్రతి మాసంలోను పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరప్రదక్షిణను శనివారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ అమ్మవారి పాత గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి ఉదయం 5.55గంటలకు ప్రారంభమయ్యే ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అదివోఅల్లదివోతో జనబాహుళ్యంలోకి వెంగమాంబ కీర్తనలు



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తరిగొండ వెంగమాంబ రచించిన కీర్తనలను జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళడానికి ఎస్వీబిసి భక్తిఛానెల్ ఆధ్వర్యంలో "అదివోఅల్లదివో" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్వేత డైరెక్టర్ భూమన్ తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో మూడురోజులుజరిగిన అదివో అల్లదివో కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా తరిగొండ వెంగమాంబ రచనలతో స్వరపరిచిన సంకీర్తనల ఆడియో సిడిని శ్వేత డైరెక్టర్ భూమన్, ఎస్వీబిసి ఛైర్మన్ డాక్టర్ సాయికృష్ణయాచేంద్ర ఆవిష్కరించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామి తన రచనలతో సేవించి తరించిన పరమభక్తురాలు వెంగమాంబ అని, ఆ భక్తాగ్రేసురాలికి ఛిహ్నంగా తిరుమల శ్రీవారికి ముత్యాలహారతిని సమర్పించే కార్యక్రమాన్ని నేటికీ టిటిడి ఆచరిస్తున్నారన్నారు. మూడురోజులు జరిగిన అదివో అల్లదివో కార్యక్రమంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి 17మంది గాయనీగాయకులు పాల్గొని తరిగొండ వెంగమాంబ కీర్తనలను ఆలపించి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం గాయనీగాయకులు పవన్‌చరణ్, సాయిచరణ్, లోకేశ్వర్, హారిణితోబాటు ఆర్థిక సహాకారం అందించిన రామును టిటిడి ఘనంగా సత్కరించింది.

## హాస్తకళలకు ఆదరణ పెరుగుతుంది : మార్కెటింగ్‌శాఖ కమిషనర్ పి.ప్రశాంతి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** హస్తకళలకు ఆదరణ రోజురోజుకీ పెరుగుతుందని మార్కెటింగ్‌శాఖ కమీషనర్ పి.ప్రశాంతి అన్నారు. విజయవాడలోని స్దిద్దార్ధ ఇన్సిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజి కళాశాల ప్రాంగణంలో క్రాఫ్ట్‌కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన దస్తకార్ క్రాఫ్ట్ బజార్‌ను శుక్రవారం ప్రశాంతి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈక్రాఫ్ట్ బజార్‌లో దేశంలోని 20రాష్ట్రాలకు చెందిన చేతి వృత్తుల కళారూపాలు విక్రయానికి ఉంచారని ఇవి నగరవాసులను విశేషంగా ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. ఈ బజర్ సందర్శకులకు మంచి అనుభతిని ఇవ్వటమే కాకుండా విభిన్నమైన సంస్కృతులకు చెందిన కళారూపాలు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. గృహాలంకరణ సామాగ్రితోపాటు, చిన్నపిల్లలకు ఆటవస్తువులు, విభిన్న ప్రాంతాల వస్త్రాలు,

మట్టి, వెండి, మెటల్, చెక్క, గాజు, తోలు, వెదురుతో చేసిన అద్భుతమైన వస్తువులు సందర్శకులను ఆకట్టు కుంటాయన్నారు. హస్తకళలను ప్రోత్సహించి చేతివృత్తుల వారికి ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు.



## ఒంగోలులో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే

**- గతంలో చంద్రబాబు 2 సెంట్లు ఇస్తే.. దాన్ని సెంటుకు కుదించిన వైఎస్సార్సీ**

**-టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్ రెడ్డి, ఆయన ముఠా సభ్యులు గత 57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేయటం పేదల ద్రోహులు కాదా? అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి నిలదీశారు. సిఎం జగన్ తాజాగా ఒంగోలులో తిరిగి అవే అబద్ధాలు చెప్పారన్నారు.. చంద్రబాబు 2 సెట్లు ఇంటి పట్టా ఇస్తే. దాన్ని సెంటుకు జగన్ కుదించారన్నారు. గృహనిర్మాణానికి కేంద్ర నిధులకు తోడు రాష్ట్ర నిధుల నుంచి రూ,లక్ష చంద్రబాబు ఇచ్చారన్నారు. గృహనిర్మాణానికి కేంద్ర నిధులతోనే సరిపెట్టి రాష్ట్ర నిధుల నుంచి ఒక్క రూపాయి ఇవ్వకుండా జగన్‌రెడ్డి పేదలను అప్పులపాలు చేశారన్నారు. 57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేసిన జగన్‌రెడ్డి ముఠా పేదల ద్రోహులు అని అన్నారు.. దళిత, బడుగు, బలహీనవర్గాల కోసం చంద్రబాబు భూమి కొనుగోలు పథకం పెట్టి 5 వేల ఎకరాలు పేదలకు ఇస్తే,. జగన్ ఈ పథకాన్ని రద్దుచేశారన్నారు. చంద్రబాబు విలువైన 2.60 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మిస్తే, వాటిని లబ్దిదారులకు ఇవ్వకుండా ఎన్నికలు వచ్చేసరికి పేదల్ని మోసం చేయటానికి ఇళ్లపట్టాల పేరుతో మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.. రాబోయే చంద్రబాబు ప్రభుత్వం ప్రతి పేదవారిక 2 సెంట్ల ఇంటి పట్టాల ఇస్తారన్నారు. టిడిపి 5 ఏళ్ల పాలనలో 12 లక్షల ఇల్లు నిర్మించి పేదలకు ఇచ్చారన్న జగన్‌రెడ్డి 25 లక్షల ఇళ్ళ నిర్మించి పేదలకు ఉచితంగా ఇస్తామని హామీ మాట తప్పారనానరు.

కేవలం 5 లక్షల ఇళ్లే నిర్మించారని అన్నారు.. గృహనిర్మాణం పేరుతో పేదల్ని అప్పులపాటు చేశారన్నారు.. ఇంత కాకుండా ఎన్టీఆర్, చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు ఓటిఎస్ పేరుతో బలవంతంగా రూ.10 వేల నుంచి రూ.30వేలు వసూలు చేశారని అన్నారు.. ప్రజారాజధాని అమరావతి 29గ్రామాల్లో దళితులు, బీసీలు, మైనారిటీలు 80శాతంపైగా ఉన్నారన్నారన్నారు.

## సైకో పాలన అంతం కోసం కష్టపడండి : నారా భువనేశ్వరి

### బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం




తుంబూరులో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న నారా భువనేశ్వరీ

**నారాయణవనం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలన అంతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలుగుదేశంఅధినేత నారా చంద్రబాబునాయుడు సతీ మణి నారా భువనేశ్వరి కోరారు. శుక్రవారం తిరుపతి జిల్లా నారాయణవనం మండలపరిధిలోని తుంబూరులో చంద్రబాబుఅరెస్టు సమయంలో మృతి చెందిన కుమ్మరి మునివేలు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సైకో జగన్ పాలనలో ప్రతి ఒక్కరు కష్టాలు పడుతున్నారన్నారు. మరో 50రోజులపాటు టిడిపి, జనసేన కార్యకర్తలు సమిష్టిగా పని చేసి జగన్ పాలనను అంతం చేయడానికి కృషి చేయాలన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సిఎం జగన్ రిగ్గింగ్‌లు చేసి గెలుచుకోవాలని చూస్తున్నట్టు గుర్తు చేశారు. కానీ ఎక్కడ గానీరిగ్గింగ్‌లకు తావులేకుండా ఎవరి ఓటును వారే వేసుకొనే విధంగా ఎదిరించి నిలబడాలన్నారు. అనంతరం మునివేలు కుటుంబాన్ని ఓదార్చి 3లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు టిడిపి ఇంచార్జ్ హెలెన్ హేమలత, మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు, నాయకులు టి షణ్ముగం, కెఎస్‌రవి, సుబ్రమణ్యం, బిట్ర బాలసుబ్రమణ్యం, ప్రేమ్‌కుమార్, పురుషోత్తం, రాజశేఖర్‌యాదవ్, కె.వాసుదేవన్, పొన్నుస్వామియాదవ్, మునివేలు, గోపి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేరికల జోరుతో హోరెత్తిన గొలకోటివారిపాలెం

## వైస్సార్సీకి 150 మంది రాజీనామా, తెలుగుదేశం పార్టీలో చేరిక

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన బండారు సత్యానందరావు**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీలో చేరికలతో జోరు సాగిస్తుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో సుమారు 150 మంది వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, కొత్తపేట నియోజకవర్గంలోనూ వైసీపీని ఇంటికి సాగనంపడమే కార్యకర్తల లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించవచ్చని తెలిపారు. పార్టీలో చేరిన అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతూ అందరికీ పార్టీలో ప్రాముఖ్యత కల్పిస్తామని అన్నారు. గోలకోటివారిపాలెం గ్రామం నుండి వందలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారంటే గ్రామం నుండి గతంలో కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఏ విధమైన సందేహం లేదని,

గెలిచిన తర్వాత నా బాధ్యత నేను నిర్వర్తిస్తానని, మోడేకుర్రు గ్రామాన్ని అభివృద్ధి వైపు పరుగు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, మోడేకుర్రు గ్రామంలోని అన్ని శివారు పాలాల నాయకులు, గోలకోటివారిపాలెం నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక దోపిడీపై నిజమైన చంద్రబాబు మాటలు

**- అక్రమ తవ్వకాలను కప్పిపెడుతూ, అవాస్తవాలతో కేంద్ర సంస్థలకు లేఖలు**

**- మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికారి ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల సొంటింటి కలను నెరవేర్చటానికి , భవననిర్మాణ అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి లభించేలా నాడు చంద్రబాబునాయుడు ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తే, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చింది మొదలు వేలటన్నుల ఇసుక దోచేసి, వేల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నాఉ.. 6 నెలల క్రితం చంద్రబాబునాయుడు స్వయంగా జగన్‌రెడ్డి రూ.40వేల కోట్లు ఏవిధంగా ఇసుకలో దోచేశారో ప్రజంటేషన్ ద్వారా వాస్తవాలను వివరించారని, నాడు ఆయన చెప్పినవన్నీ అక్షరసత్యాలే అని, స్వయంగా నేడు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఉమ్మడి కమిటీ ఒక నివేదిక ద్వారా నిర్ధారించిందని అయన అన్నారు. శుక్రవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. నాడు చంద్రబాబు చెప్పిదానిపై సిఎం సహా, వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టానుసారంగా మాట్లాడారని అన్నారు.. టిడిపిపై ఎదురుదాడి చేశారని అన్నారు. మరి ఇపుడు జగన్‌రెడినడ ఇసుక దోపిడి నిజమేనని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖన నేతృత్వంలోని ఉమ్మడి కమిటీ నిర్ధారించటంపై జగన్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. అలానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పటి వరకు ఎందుకు నోరు మెదపలేదని అన్నారు.. కేంద్ర కమిటీ ఇచ్చిన నివేదికలోని అంశాలు చూశాక, పెద్దిరెడ్డి నోరు పడిపోయిందా అని అన్నారు.. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీ తమ దృష్టికి వెళ్లటంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నిబంధనలకు విరుద్ధంగా ఏపిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించిందన్నారు. కానీ, ఎన్జీటీ ఆదేశాలను బేఖాతరుచేస్తూ, జగన్‌రెడినడ తన ఇసుకదోపిడీని కొనసాగించారని అన్నారు.

దీంతో ఎన్జీజీ ఆదేశాలతో ఏపీలోని ఇసుక రీచ్‌లను పరిశీలించిన ఉమ్మడి కమిటీ తుది నివేదికను ఎన్జీటీకి సమర్పించిందని పట్టాభి పేర్కొంటూ, కేంద్ర బృందం నివేదికలోని అంశాలను ఈసందర్భంగా ప్రస్తావించారు.

## టిడిపిలో వేమిరెడ్డికి పదవి, వైఎస్సార్సీలో అవమానానికి ప్రతీకారం



**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్నా రాజ్యసభసభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తగిన గుర్తింపు, పదవి ఇచ్చేందుకు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. నెల్లూరుజిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉంటూ అన్ని అసెంబ్లీ స్థానాల పరిధిలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనసొంత నిధులు దారాణంగా ఖర్చుచేసేవారు. పలు సామాజిక కార్యక్రమాలను సైతం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత నమ్మకమైనవ్యక్తిగా కొనసాగాడు. అలాంటి వేమిరెడ్డి వైసీపీ జిల్లా అధ్యక్షుడి పదవితోపాటు, రాజ్యసభ పదవికి రాజీనామా చేయడం సంచలనం రేకెత్తించింది. ఇది వైసీపీకి పెద్దషాక్. తను పార్టీ అధ్యక్షుడుగా ఉన్నప్పటికీ కనీసం మాటమాత్రమైనా చెప్పకుండా నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సీఎం జగన్ ఇన్‌చార్జ్‌ని ప్రకటించడం వేమిరెడ్డిని తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మరోవైపు తన భార్య ప్రశాంత్‌రెడ్డికి సిటీ ఎమ్మెల్యే టిక్కెట్టు ఇప్పించుకోవాలన్న ఆశపై సీఎం నీళ్ళు చల్లాడు. దీంతో తనకు జరుగుతున్న అవమానాన్ని గుర్తించిన వేమిరెడ్డి వైసీపీని వీడారు. ఆయనతోపాటు ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఆ సామాజికవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు వేమిరెడ్డి బాటలోనే పయనించేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మొత్తం వ్యవహారం జిల్లా రాజకీయాల్లో పెద్దఎత్తున రాజకీయ మార్పులకు కారణం కానుంది. వివాదాలు, అవినీతి, పదవి దుర్వినియోగం చేయకుండా ఉండే మనిషి వైసీపీని వీడడంతో ఆపార్టీలో నిరాశ, నిస్పృహాలు ఏర్పడ్డాయి, పనిచేయని బుజ్జగింపులు వేమిరెడ్డి పార్టీని వీడుతున్న సమాచారంతో ఎంపీ విజయసాయిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నెల్లూరు నుంచి మంత్రి కాకాణి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి లాంటి వైసీపీ అగ్రనాయకులను ముఖ్యమంత్రి వేమిరెడ్డి వద్దకు పంపించారు. వీరు పార్టీని వీడకుండా ఎంతో నచ్చచెప్పారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అయితే ఏకంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంట్లోనే తిష్టవేసి ఎంతో బుజ్జగింపు ప్రయత్నాలు మొదలుపెట్టినప్పటికి ఫలితం లేకుండాపోయింది. టీడీపీ నుంచి స్పష్టమైన హామీ టీడీపీలో తగిన గుర్తింపుతోపాటు స్పష్టమైన పార్టీ పదవి, అధికారంలోకి వచ్చాక మంత్రిపదవి ఇచ్చేందుకు ఆపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డికి నామినేటెడ్ పదవిని ఇచ్చేందుకు కూడా టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా మాజీమంత్రి పొంగూరు నారాయణ సైతం వేమిరెడ్డికి తగిన పదవులు ఇచ్చేలా చంద్రబాబునాయుడుతో ఇప్పటికే మాట్లాడినట్లు సమాచారం.

వేమిరెడ్డికి మద్దతుగా క్యూకడుతున్న నేతలు వేమిరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ పార్టీలకి అతీతంగా టీడీపీ, జనసేన, వైసీపీ, బీజేపీ, సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ తదితర పార్టీలకి చెందిన నాయకులు తమ అనుచరులతో మాగుంటలే అవుట్‌లోని వేమిరెడ్డి నివాసానికి వెళ్ళి మద్దతు తెలిపారు.



# ఇళ్ల చోరీ కేసులో అంతరాష్ట్ర పాత నేరస్తుడు అరెస్ట్

## సుమారు రూ.13,06,400 విలువైన చోరీ సొత్తు స్వాధీనం






12లో

# సార్వత్రిక ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి



10లో

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు

## జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ



8లో



# తుంగలాం పరిసర ప్రాంతాల ప్రజలకు నెరవేరనున్న చిరకాల కోరిక

## ఆర్ఓబి నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన -రూ.16కోట్లతో సత్వరమే పనులు ప్రారంభం



విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న తుంగలాం చుక్కవానిపాలెం కాపు తుంగలాం గొల్ల జగ్గరాజుపేట తదితర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు శుభవార్త చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజలు తుంగలాం రైల్వే గేటు వలన ట్రిఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరికొంత కాలంలోనే వీరికి ఆ సమస్య ఉండదు ఈప్రాంత ప్రజలు చాలాకాలంగా ఎదురుచూస్తున్న రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గాజువాక ఆటోనగర్‌లోని తుంగలాం చుక్కావాని పాలెం కాపుతుంగలాం గొల్ల జగ్గరాజుపేట తదితర ప్రాంతాల ప్రజలు దశాబ్దాల కాలంగా ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. రైల్వే గేట్ పడితే పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని దీని పరిష్కారానికి ఇక్కడ ప్రజలు చాలాకాలంగా ఎదురుచూస్తూ వచ్చారని చెప్పారు. ఈ తాను కొద్ది కాలం కిందట ముఖ్యమంత్రితో కలిసి హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్నప్పుడు ఈ ప్రాంతాన్ని చూపిస్తూ ఇక్కడ సమస్యను వివరించానని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా సత్వరమే ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అప్పట్లోనే ఆదేశించారని అమర్నాథ్ తెలయజేశారు. ఈ ఆర్‌వోబికి సంబంధించి రైల్వే శాఖ తన పరిధిలోని ఫ్లైఓవర్ నిర్మానానికి అవసరమైన పనులు పూర్తి చేసిందని చెప్పారు. ఈ పనులు కూడా త్వరితగతిని పూర్తి చేసిందని ఆర్ అండ్ బి ఇప్పుడు 16కోట్ల రూపాయలు వ్యయంతో మిగిలిన పనులు పూర్తి చేస్తుందని మిగతా 8లో

# జల్లేడ పట్టి సంక్షేమం అందించడమే జగనన్న పాలనా లక్ష్యం : ముత్తంశెట్టి




విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతోయ పద్మనాభం మండలం కొవ్వాడ పంచాయితీలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం పర్యటనలో భాగంగా ఈ నాలుగున్నర ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం పానలపై మీ మీ పరిదిలో గల ప్రజలు అభిప్రాయం తెలుపమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు వాలంటీర్లును అడిగారు. గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలు తో దళారీ వ్యవస్థతో నరకం చూసామని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే మిగతా 8లో

# విశాఖ ఎయిర్‌పోర్టులో గొల్ల బాబురావుకి ఘన స్వాగతం

## పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు -జగనన్న ఋణం తీర్చుకోలేను -రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు



10లో

# మార్చి 3న పల్స్ పోలియో విజయవంతం చేయండి

## 1.16 లక్షల పిల్లలకు పోలియో చుక్కలు టార్గెట్ -జిల్లా కలెక్టర్ విజయ సునీత



8లో

# గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం లాంటి పాలన కావాలి అంటే రాష్ట్రానికి జగనన్న కావాలి : అవంతి



8లో

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న బైరా దిలీప్




8లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో

# టిడ్కో గృహాలు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ

## పేదవాడి సొంతింటి కల సాకారం కావాలి : కెకె రాజు



8లో

# అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## 66బాటిల్స్, ఆరు లీటర్ బాటిల్స్ స్వాధీనం



12లో

# రాజకీయ సామాజిక సాధికారతతో బలహీన వర్గాలు బలోపేతం



## 9వ వార్డులో 47వ రోజుకు చేరుకున్న పాదయాత్ర : తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా పట్టాభిషేకం చేద్దామని పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పిలుపునిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ మేరకు 47వ రోజు శుక్రవారం హనుమంతవాక జంక్షన్ నుంచి వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతిదాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఎంవివి మాట్లాడుతూ నియోజకవర్గంలో 47వ రరోజుల నుంచి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రనజల సమస్యలను అడిగి తెలుసుకుంటు న్నామని ప్రతి గడపగడపకు వెళ్లి పాదయాత్రగా వెళ్లి మరల ఏపీ ముఖ్యమంత్రిగా సంక్షేమ సారధి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 రాత పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

అనకాపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

జిల్లాలో ఈనెల 25వ తేదీ ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంట గంట వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తేదీన జరిగే గ్రూప్ 2, స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 33సెంటర్‌లలో 10, 627మంది అభ్యర్థులు పరీక్ష రాయను న్నారు. ఉదయం 9.30గంటల నుంచి రాత పరీక్ష రాసే సెంటర్‌లకు అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం 10.15 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను వ్రాత పరీక్షకు అనుమతించరు పరీక్ష మిగతా 8లో



## తుంగలాం పరిసర ప్రాంతాల ప్రజలకు నెరవేరనున్న చిరకాల కోరిక

7వ పేజీ తరువాయి..

చెప్పారు. ఈ పనులు కూడా త్వరితగతిని పూర్తిచేస్తామని అలాగే ఈఈ నిర్మాణ సమయంలో స్థానికులకు ఇబ్బందిలేకుండా కూడా చూస్తామని మంత్రి అవసరమైతే ఏపీఐఐసీ విధులు కూడా వెచ్చిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అనకాపల్లి,ఆనందపురం ఫ్లైవర్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత గాజువాకలో కూడా ఫ్లైవర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. కాగా విశాఖ నగంలో సుమారు 11 ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన డిపిఆర్ సిదధమైందని త్వరలోనే ఈ నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయని మంత్రి చెప్పారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి,ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,గాజువాక వైసీపీ ఇన్చార్జి ఊరుకుటి చందు, వైసీపీ నాయుకుడు కాకి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థపకులు రవిశంకర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న బైరా దిలీప్

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామికివేత్త బైరా ఫౌండేషన్ ఛైర్మన్ బైరా దిలీప్ బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో రవిశంకర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా బైరా దిలీప్ చక్రవర్తి రాజకీయాల్లో రాణించాలని ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వాదించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థపకులు రవిశంకర్‌ను బైరా దిలీప్ కలిసిన సందర్భంలో అక్కడ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఉన్నారు. ఆయనతో కూడా పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## జల్లేడ పట్టి సంక్షేమం అందించడం జగనన్న పాలనా లక్ష్యం అంటున్న ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి..

ప్రతీ పథకం ప్రతి సేవలు అందుతున్నాయని మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసారని మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ప్రజలు కోరుకుంటున్నారని వాలంటీర్లు చెప్పడం జరిగింది. అనంతరం ప్రజలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకి శ్రీకారం చుట్టడానికి ముఖ్య ఉద్దేశం పాదయాత్రలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను ఒక భగవద్గీత బైబిల్ ఖురాన్‌లా భావించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎలాంటి ద్వారా వ్యవస్థ లేకుండా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా గడపగడపకు నేరుగా వాలంటీర్లు ద్వారా అందించడం జరిగింది. అలా 99శాతం అందించినా సంతృప్తి చెందని జగనన్న అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ఆ ఒక్క శాతం ఉన్నారేమో వారికి కూడా అందులో ఏ ఒక్కరు పథకం అందని ఆ ఒక్క శాతం ఉన్నారేమో వారికి కూడా అందులో ఏ ఒక్కరు పథఖం అందని వారు ఉండకూడదు అనే ఆలోచనలతో జగనన్నే మా నమ్మకం జగనన్నే మా భవిష్యత్తు అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష అలాగే రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి ఇలా వినూత్న కార్యక్రమాలుకి శ్రీకారం చుట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేసిన సంతృప్తి చెందని ఆయన ఏకంగా స్థానిక శాసనసభ్యులు గడపగడపకు పంపి వారికి పదకాలు అందాయా లేదా ఇంకా అందని వారు ఎవరైనా ఉన్నారా. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవాలని మమ్మల్ని మీ వద్దకు పంపడం జరిగింది. అని ఆయన ఆలోచన నుంచి పుట్టిన ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వలన వాడ వాడలా గ్రామ గ్రామనాన పర్యటించి ప్రతీ గడపకు వెళ్ళి మిమ్మల్నీ కులుసుకొని మీ సమస్యలు తెలుసుకుని తద్వారా పరిష్కారం చేయడం జరిగింది అని నియోజకవర్గంలో ప్రజలు స్థితి గతులు సమస్యలు తెలుసుకోవడం మాకిచ్చిన పదవులకు సంపూర్ణ న్యాయం చేస్తామని సంతృప్తి మాకు కలిగింది. అని,ఆయన సుభిక్షమైన పాలనలో నేను ఈ నాలుగున్నర ఏళ్ళలో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధి క్రింద 1200కోట్లుకు పైగా వచ్చించడం జరిగింది. అని గత ప్రభుత్వాలుకి వైసీపీ ప్రభుత్వా పాలనలో గల తేడాలను ప్రజలు గమనించి జగనన్న పానలకు జై కొట్టి జగనన్ననే మరలా ముఖ్యమంత్రి చూడాలని రావాలని ప్రజలు కోరుకోవడం మా పాలనపై మాకు మరింత నమ్మకంతో పాటు బాధ్యతను రెట్టింపు చేసిందని ఇదే నియోజకవర్గంలో నన్ను రెండు మార్లు గెలిపించారని మూడో సారి కూడా మీ చల్లని దీవనలతో రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్నురెండు మార్లు గెలిపించారని మూడో సారి కూడా మీ చల్లని దీవెనలతో రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. పద్మనాభం మండలంలోగల స్వచ్ఛంద సేవా వారధులు అయిన 329 మంది వాలంటీర్లుకు సేవా మిత్ర అవార్డులు 322 మందికి సేవా వజ్ర 2 మందికి సేవా రత్న 5మొత్తం మీద 50.70లక్షలు రూపాయలు అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 రాత పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

7వ పేజీ తరువాయి..

పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్ర నుంచి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరుచుకోవాలి వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలి వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌లో సూచించిన నియమనిబంధనలు పాటించాలి సెల్‌ఫోన్లు క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు, మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ ,ఇంటర్నెట్ షాపులు మూసి వేయాలని 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధం. అనకాపల్లి, చోడవరం, మాకవరపాలెం, నర్సీపట్నం మండలాలలో గ్రూప్ 2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం పోలీస్ హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

**అభ్యర్థులకు ముఖ్య గమనిక:**

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూ డ్ ఐడి కార్డ్‌తో మాత్రమే అనుమతించబడును మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కానీ మొబైల్ ఫోన్స్ ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు క్యాలిక్యులేటర్లు కానీ పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించబడవు వాటిని పూర్తి బాధ్యత అభ్యర్థులదేనని తెలియజేయుచున్నాము. అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్, చెడు ప్రవర్తన పాల్పడితే ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ 1997అనుచట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును.

## పథకాలను క్షేత్రస్థాయి ప్రజలకు అందిస్తున్న వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం



జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిప్రజలకు అందిస్తున్న వాలంటీర్లుసేవలు ప్రశంసనీయమని వైఎస్సార్సీపి మండల (36,38,39 వవార్డులు) పార్టీ అధ్యక్షులు, 39 వార్డ ఇన్‌చార్జ్ కొల్లిసింహాచలం కొనియాడారు. శుక్రాం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన వాలంటీర్ల సత్కార సభలో ఆమె ప్రసంగిస్తురు. జగనన్న మానస పుత్రికగా భావిస్తున్న వాలంటీర్లను సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మండల జెసిఎస్‌కన్వీనర్ సనపల రవింద్రభరత్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. అనంతరం వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయాల అడ్మిన్లు, కార్యదర్శులు, వార్డు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్‌ప్రెసిడెంట్లు, కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట,
కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/ బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848306312


## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున, పోలీసు కమీషనర్ డా.ఎ రవిశంకర్ జీ వి ఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ ఏడీసీ కె ఎస్ విశ్వనాధన్‌లు పరిశీలించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం మార్చి 1న దేశ ప్రధాని విశాఖపట్నం వస్తున్న నేపధ్యంలో ఏయూ వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించను న్నారు. ఈ మేరకు నగర ఉన్నతాధికారులు పరిశీలించారు. హెచ్ పిసిఎల్ ఉన్నతాధికారులతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ మైదానాన్ని శుక్రవారం పరిశీలించారు. దేశ ప్రధాన మంత్రి వస్తున్న నేపధ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. బలమైన బ్యారికేడ్లు వేయాలని విద్యుత్ సంబంధిత సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తాగునీటి వసతి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఉన్న హెలిప్యాడ్‌ను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మతో, హెచ్‌పిసిఎల్ ఉన్నాతాధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఏయే విభాగాల ఏయే పనులు చేపట్టాలి ఎలాంటి చర్యలు తీసికోవాలి అనే అంశాలపై క్షుణంగా చర్చించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ పోలీసు హెచ్ పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజీవ్ గోయల్, అభిషేక్ త్రివేది, సురేంద్ర గుప్త, సీజీఎం (హెచ్ఆర్) కిరణ్‌కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్,శాసనసభ ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వాలి

### డిస్ట్రిక్ట్ లెవల్ విజిలెన్స్‌కమిటి సభ్యుడు కస్తూరి వెంకటరావు

జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గం నుండి కాంగ్రెస్‌పార్టీకి పోటీచేయడానికి విజయవాడ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసానని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కస్తూరి వెంకటరావు తెలిపారు. గత 33 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తు, మాజీ ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి, స్వర్గీయ జనార్ధనరెడ్డి,స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వీరి వెనుక ఉండి పార్టీకోసం అహర్నిశలు పనిచేసానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఎటువంటి పదవులు రెల్లికులస్తులకు ఇవ్వలేదని, నేను దళిత కులానికి చెందిన వాడినని, దక్షిణ నియోజకవర్గంలో బడుగు, బలహీనవర్గాల వారు ఎక్కువగా ఉన్నారని,అందుకోసం దక్షిణంగా నేను పార్టీ టిక్కెట్ ఆశిస్తున్నానని విజ్ఞప్తిచేసారు. ఈ విషయమై గౌరవ పెద్దలకు విన్నవించానని, వారు కూడా పరిశీలిస్తాం దరఖాస్తు పెట్టండని చెప్పారన్నారు. రాష్ట్రంలో రెల్లి కులస్తుల జనాభాఎక్కువగా ఉందని, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి కుడి, ఎడమ భుజంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ ఓటర్లకు తిరిగి మనవైపు తీసుకురావడానికి కాంగ్రెస్‌పార్టీ పూర్వవైభవానికి కృషిచేస్తానని, అర్హత గల నాకు విశాఖ దక్షిణ నియోజవర్గంలో టిక్కెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసానని కస్తూరి వెంకటరావు తెలిపారు.

## ఛలో సచివాలయంకు వెళ్ళకుండా అదుపులోకి తీసుకున్న పోలీసులు

జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



విశాఖ నుంచి అమరావతి ఛలో సచివాలయం కార్యక్రమానికి బయల్దేరి వెళ్తున్నారని సమాచారం అందుకుని కాంగ్రెస్ నాయకుడు, పిసిసి సభ్యుడు వైయస్ జగన్నాధరావును పోలీసు అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం ఏడు గంటలకు నోటీస్ ఇచ్చి ద్వారకా పోలీస్‌స్టేషన్ కుతరలించారు. ఈయనతోపాటు మరికొత మంది స్థానిక నాయకులను అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం వరకు స్టేషన్‌లో ఉంచి అనంతరం విడిచిపెట్టినట్టు పోలీసులు తెలిపారు.

## నవ్యాంధ్రలాయర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొయ్యహరిహరరెడ్డి ఎన్నిక

జగదాంబ, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త



నవ్యాంధ్ర లాయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొయ్య హరిహరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవ్యాంధ్ర లాయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం ఎన్నిక గురువారం విశాఖ జిల్లాకోర్టులోనిన్యాయవాదుల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో అసోసియేషన్ ఫౌండర్ కొయ్యహరిహరరెడ్డిని అధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగాబగాది తులసీదాస్, ఉపాధ్యక్షులుగా అప్పలనాయుడు, జాయింట్ సెక్రటరీగా గాలిరామిరెడ్డి, కోశాధికారిగా జిఎల్‌కుమార్‌తోపాటు 9 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నికయ్యారు. అసోసియేసన్ అధ్యక్షులు హరిహరరెడ్డి నాయకతంలో కార్యవర్గం మూడు సంవత్సరాలు కాలపరిమితిలో కొనసాగుతారు.ఎంపికైన సభ్యులు న్యావాదుల అభ్యున్నతికి పలు రూపాల్లోకార్యక్రమాలు చేపట్టి న్యాయవాదుల సంఓమానికి పనిచేయడానికి కృత నిశ్చయంతో ఉన్నట్టు తెలియచేసారు.

## ఆకాశవాణి సీనియర్ అనౌన్సర్ డా.బండికి ఉమ్మిశెట్టి అవార్డు



జగదాంబ, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త

చిట్టిపదాలతో లోతైన భావ వ్యక్తీకరణ బండిఉమ్మిశెట్టికి సొంతంఅని ఆకాశవాణి కేంద్రం కార్యక్రమ విభాగ అధిపతి పివిరాంగోపాల్ పేర్కొన్నారు. చిట్టిపదాలతో లోతైన భ్రావ వ్యక్తీకరణ ఆవిష్కరించడం డాక్టర్ బండిసత్య నారాయణ ప్రతే ్యకతఅని ఆకాశవాణి కార్యక్రమ విఆగాధిపతి పివిరాంగోపాల్ పేర్కొన్నారు. అనంతరపురం 36వ ఉమ్మిడిశెట్టిసత్యాదేవి సాహితీ అవార్డును బండికి ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ప్రాంగణంలో డాక్టర్ బండిని ఉచిత రీతిన అభినందించారు. కార్యనిర్వహక అధికారులు ఇందిర, సంఘమిత్ర,సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివి రాంగోపాల్ మాట్లాడుతూబండి సత్యనారాయణ సీనియర్ అనౌన్సర్ గా ,గ్రంథకర్తగా, మంచి భావాలను సులువైన రీతిలో ఆవిష్కరించడంలో దిట్ట అని కొనియాడారు.మరో సీనియర్ అనౌన్సర్, కవి,రచయిత, పలుగ్రంధాల ఆవిష్కర్తవ్యాఖ్యాత, భారతీభూషణ రాంభట్ల నృసింహాశర్మ మాట్లడుతూ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికవ్వడం అందుకోవడం డాక్టర్ బండికి మాత్రమే చెల్లిందన్నారు. సత్కరించిన ఆకాశవాణి సిబ్బందికి డాక్టర్ బండిసత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపిన కార్యక్రమంలో ఇతర అధికారులు టి.దిలీప్‌కుమార్‌రెడ్డి, ఎం.వెంకటరమణ, ప్రియాంక, జిఆర్ఆర్ఎస్‌వి ప్రసాద్,శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆయనటువంటి కోటగిరి శ్రీధర్ ఆదేశాల ప్రకారం శుక్రవారం విశాఖపట్నం, రైల్వే గ్రౌండ్‌లో ఏపీఎఫ్ఎ లీగ్ ఆంధ్రప్రదేశ్ గ్రాస్ రూట్స్ కో కన్వీనర్ సుస్మిత ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాజారావు సెక్రటరీ చినబాబు అలాగే ఏపీ ఎఫ్ఎ క్లబ్ ఛాంపియన్షిప్ మ్యాచ్ కమిషనర్ రామకృష్ణ గోవింద్ అలాగే మాని వెంకటరావు పాల్గొనడం జరిగింది.విశాఖపట్నం, ప్రభాతవార్త

## వేగంగా స్పందన సమస్యలు పరిష్కారం

### జిల్లా అధికారులు స్పందనకు హాజరు కావాలి -110 వినతులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



వేగంగా జగనన్నకు చెబుదాం స్పందన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ భావనా విశిష్ట, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్‌లతో కలసి ఐటిడిఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన స్పందనలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 110 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు, తాగునీటి సదుపాయాలు కోసం అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా అధికారులు నిర్దేశించిన సమయానికి స్పందనకు హాజరు కావాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వినతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ, లక్ష్మణమూర్తి, ఎస్డీసిలు వి.వి.ఎస్.శర్మ, భవానీ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి.వి.ఆర్. ఎం.రాజు, కె.వేణుగోపాల్, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డి.ఎల్. పి.ఓ. పి.ఎస్.కుమార్, ఎల్.డి.ఎం.ఎన్.రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

### స్పందనలో స్వీకరించిన వినతులు కొన్ని....

అరకు వ్యాలీ మండలం పెదలబుడు పంచాయితీ శరభగుడ గ్రామ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని పెదలబుడు ఎంపిటిసి దురియా ఆనంద్ కుమార్ వినతిపత్రం అందజేశారు. పెదబయలు మండలం కుంతుర్ల గ్రామ పంచాయితీ శ్రీపురం గ్రామం జంక్షన్ నుండి జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయితీ చేరువీధి వరకు మట్టి రోడ్డు నిర్మించాలని కె రాంబాబు, బి.క్రిష్ణ పడాల్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామ సచివాలయం భవనం త్వరితగతిన పూర్తి చేయాలని, పాడేరు మండలం చింతల వీధి జంక్షన్ నుండి పెదబయలు మండలం గల గండ వరకు రహదారి విస్తరించాలని పాంగి ప్రసాద్ వినతి పత్రాలను అందజేశారు. పెదబయలు మండలం కుర్తాడ గ్రామం నుండి బూరుగు వీధి వరకు రోడ్డు నిర్మించాలని పేర్కొన్నారు. బొండపల్లి సర్పంచ్ జి.మత్స్యరాజు వినతిపత్రంలో పాడేరు మండలం చింతల వీధి పంచాయితీ నడింవీధి గ్రామం లో తాగు నీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు వి.మంగమ్మ, కె.కొండమ్మ తదితరులు వినతి పత్రం సమర్పించారు. హుకుంపేట మండలం తడిగిరి, తాడేపుట్టు, తీగల వలస, జర్రకొండ, పెదబయలు మండలం ఇంజరి, గ్రామాలకు ఉపాధి హామీ పథకంలో రోడ్లు నిర్మించానని సంబంధిత బిల్లులు విడుదల చేయాలని కాంట్రాక్టర్ ఎ.నాగభూషణం వినతిపత్రంలో కోరారు. భాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని భాషా వాలంటీర్లు వినతిపత్రం సమర్పించగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. పి.వి.టి.జిలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.

## మార్చి 3న పల్స్ పోలియో విజయవంతం చేయండి

### 1.16 లక్షల పిల్లలకు పోలియో చుక్కలు టార్గెట్ : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త

మార్చి మూడవ తేదీ ఆదివారం సున్నా నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమం అనంతరం ఆమె పల్స్ పోలియో గోడాపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,15,860 మంది సున్నా నుండి ఐదు సంవత్సరాల వయసు పిల్లలు ఉన్నారని అంచనా వేయడం జరిగిందని, వారందిరికీ శత శాతం పోలియో చుక్కలు వేయాలని సూచించారు. జిల్లాలో 4252 గ్రామాలలో 352 సబ్ సెంటర్లు ఉన్నాయని, 2402 పోలియో బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అందుకు గాను 3723 ఇంటి ఇంటి బృందాలు ఏర్పాటు చేశామని, 77 సంచార వాహనాలు కేటాయించామని, 21 ట్రాన్సిట్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 9608 వేక్సినేటర్లను, 268 మంది సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందన్నారు. ఇందులో అందరు ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ వర్కర్లు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ భావన వశిష్ట్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, డిఆర్ఓ లక్ష్మణమూర్తి, డిఎంహెచ్ఓ డా.జమాల్ భాషా, ఎస్డీసి వివిఎన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం లాంటి పాలన కావాలి..

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

6వ వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు ఆధ్వర్యంలో 6వ వార్డులో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్పోరేటర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6వ వార్డులో జీవియంసి సాధారణ రూ.35 లక్షలు నిధులతో నాడు పలు పార్కులు అభివృద్ధి చేయగా నేడు వాటిని అవంతి శ్రీనివాసరావు ప్రియాంక చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అందునా విలువ జీవిఎంసి సాధారణ రూ.18:30 లక్షలు నిధులతో సంపత్ నగర్‌లో పార్కు అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పోరేటర్ ప్రియాంక మాట్లాడుతూ ఇదే 6వ వార్డులో ముఖ్యమంత్రి చొరవతో అవంతి తోడ్పాటుతో ఈ నాలుగున్నర ఏళ్ళలో 130 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద వెచ్చించడం జరిగిందని, ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసి ఉన్నతమైన వార్డుగా చేయడం జరిగిందని, జగనన్న పాలనలో ఒకటి రెండు అని కాకుండా రాష్ట్రంలో చాలా మట్టుకు పేదరికం నిర్మూలన చేశారని, పేదలకు మెరుగైన వైద్యం, కార్పోరేట్ స్కూల్‌కి ధీటుగా ఉండే విద్య, లంచం లేని వాలంటీర్లు ద్వారా నేరుగా అందే పాలన, మెండుగా పండే రైతన్నల పంట పండాలన్నా, ఇలా ప్రతీ సంక్షేమంతో కూడిన పాలన కావాలంటే ఆంధ్ర ప్రదేశ్‌కి మళ్ళీ జగనే రావాలి అంటూ ప్రజలకు ఈ నాలుగున్నర ఏళ్ళలో జగనన్న అందించిన పాలన కోసం వివరిస్తూ మాట్లాడారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలు గెలిచాక తుంగలో తొక్కిసి ప్రజా పాలనను అటకెక్కించేస్తే జగనన్న మాత్రం పాదయాత్రలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను మ్యానిఫెస్టోను బైబిల్ ఖురాన్ భగవద్గీత అంత పవిత్రంగా భావించి సంక్షేమ పథకాలు రూపంలో అర్హత ఉన్న ప్రతీ గడపకు అందించడం చేశారని, గత ప్రభుత్వాలు పథకాలు ఎలా ఎగ్గొట్టాలా అని ఆలోచిస్తే జగనన్న మాత్రం ప్రజలకు మంచి ఎలా చేయాలో చేతుల్లో చేసి చూపారని, పేదలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని ఆయన వస్తేనే మళ్ళీ మరిన్ని పథకాలు అమలు చేస్తారని, ఆయనకు ఓటేస్తే మీకు మీరు న్యాయం చేసుకున్నట్లు అని, ఇది మరువకుండా రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ నా గెలిపించేలా ఫ్యాన్ గుర్తు పై ఓటేసి భీమిలిలో నన్ను గెలిపించాలని అలాగే ఈ రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వాడవాడలా ప్రతీ గడపకు చేరేలా ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన పాలనను చెరేలా నాయకులు కార్యకర్తలు బాధ్యతతో పని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జీవిఎంసి చీఫ్ విప్ డా.లక్ష్మి ప్రియాంక, 6వ వార్డు వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో టిడ్కో గృహాలు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ..

### పేదవాడి సొంతింటికల సాకారం కావాలి : కె.కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు ఎఎస్సార్ నగర్లో 45వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో టిడ్కో గృహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటికల సాకారం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధికి పెద్ద పేట వేసిన ముఖ్యమంత్రి పేదవాడు సొంత ఇల్లు కలిగివుండే విధంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, ఎపిడి పద్మావతి, ఇతర అధికారులు, 45వార్డు నాయకులు హరిపట్నాయక్, ఆదిలక్ష్మీ, నాయుడు, నేపాల్ శ్రీను, సన్నీ, బాబూరావు, దుర్గా, గణపతి, మాత ఇసు, సతీష్, పైడి నాగరాజు, నరసరావు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.


**CLASSIFIEDS**

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, Vahida Begum W/O Mohammed Abdul Hameed, R/O 8-3-3/1, Vijaya Bank Street, Kovvur, East Godavari, changing my name from Vahida Begum to Waheeda Begum W/O Mohammed Abdul Hameed henceforth being called as Waheeda Begum for all purposes.
(Ro.No.51004)

★ I, Mohameed Abdul Raheem S/O Mohammed Abdul Hameed, R/O 8-3-3/1, Vijaya Bank Street, Kovvur, East Godavari, changing my name from Mohameed Abdul Raheem to Mohammed Abdul Raheem S/O Mohammed Abdul Hameed henceforth being called as Mohammed Abdul Raheem for all purposes.
(Ro.No. 51007)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# సీతంరాజు చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమం



విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు సీతంరాజు సుధాకర్ శుక్రవారం స్థానిక 29వ వార్డులో మహిళలకు చీరలను పంపిణీ చేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న సుధాకర్ ఊటగడ్డ సూర్యా నగర్ గ్రాండ్ బే వెనుక ఉన్న వీధిలో చీరలు అందజేశారు. ప్రతిచోట మహిళలు సుధాకర్ కు నీరాజ నాలు పట్టారు. రోడ్లపై పూలు వెదజల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లా డుతూ నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని అల్పదాయ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు ఇతర నాయకులు కండిపల్లి సతీష్, చొల్లంగి శేఖర్, ఒమ్మి కిషోర్ పల్లా రాధాలోఈ్మ పాల్గొన్నారు.

# విమ్స్‌లో సిబిఆర్ఎన్ మెడికల్ మేనేజ్మెంట్ సెంటర్ ఏర్పాటుకు పరిశీలన

## సీనియర్ రీజనల్ డైరెక్టర్ ఎం.అనురాధ

ఆరిలోవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ (విమ్స్) నందు కేంద్ర ప్రభుత్వం సెకండరీ లెవెల్ కెమికల్ బయోలాజికల్ రేడిలాజికల్ అండ్ న్యూక్లియర్ (సిబిఆర్ఎన్) మెడికల్ మేనేజ్మెంట్ సెంటర్‌ను విమ్స్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసేందుకు పరిసరాలు సంతృప్తికరం గాఉన్నాయని కేంద్ర ప్రభుత ఆరోగ్యశాఖ సీనియర్ రీజినల్ డైరెక్టర్ ఎం అనురాధ అన్నారు. ఈ సెంటరు ఏర్పాటుకు మౌలిక సదుపాయాలు స్థల పరిశీల నిమిత్తం శుక్రవారం కమిటీ సభ్యులుఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని 12వ బ్లాక్ లో ఉన్న స్పైనల్ రిహిబిలిటేషన్ సెంటర్ బ్లడ్ బ్యాంకు, క్యాజువాలిటీ, వార్డులను కమిటీ సభ్యులు పరిశీలించారు. అనంతరం సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. కమిటీ సభ్యులకు విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు విమ్స్ ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతుల కోసం వివరించారు. ఆసుపత్రి వాతవరణం, మౌలిక వసతుల పై కమిటీ సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అతి త్వరలో విమ్స్ నందు సిబిఆర్ఎన్ మెడికల్ మేనేజ్మెంట్ సెల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యోగేష్, చీఫ్ ఇంజనీర్ కె. రాజీవ్, డిప్యూటీ ఆర్కిటెక్ట్లు ఇమ్రాన్ ఖాన్, సచిన్ మహింద్రోలు సలహాలు, సూచనలను అందించారు. ఈ ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ శ్యాంకుమార్, స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ అండ్ వెల్ఫేర్ ఎస్ ఎన్ ఓ డాక్టర్ మోహన్ కృష్ణ, విమ్స్ పరిపాలన అధికారి షేక్ భాజిత్, అనస్తీసియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంచే చిత్రం ఆపరేషన్ వాలెంటైన్

## ఎయిర్ ఫోర్స్ బ్యాక్ డ్రాప్ సినిమా, మార్చి 1న విడుదల మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా మిస్ వరల్డ్ బాలీవుడ్ నటి మానుసి చిల్లర్ హీరోయిన్ గా శక్తి ప్రతాప్ సింగ్ ధ్రిల్లర్ సినిమా ఆపరేషన్ వాలెంటైన్ చిత్రం ప్రయోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ శుక్రవారం బీచ్ రోడ్డు లో గల పార్క్ హోటల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. హీరో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన విడుదల అవుతుంది అని పేర్కొన్నారు. విజ యవాడ, విశాఖ నగరాల్లో చిత్ర ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం 2019ఫిబ్రవరి లో పల్వామ ఘటన లో సిఆర్‌పిఎఫ్ చెవాన్లు మరణించడం కోవర్ట్ ఆఫరేషన్ సక్సెస్ తెర కెక్కించాము అన్నారు. వార్ వెనుక వున్న నిజమైన కథ సిఆర్‌పిఎఫ్ జవాలన్లు మృత్యువాత పడటం కథ కథనంతో రూపొందిన చిత్రం అని ఆయన వివరించారు.ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొత్త బ్యాక్ డ్రాప్ కథతో సైనికుల త్యాగం ప్రజలకు తెలిసేలా తీసిన ఈ సినిమా తెలుగ హిం దీ, భాషల్లో విడుదల అవుతుందన్నారు. బాల కోట స్థావరాల మీద దాడులు చిత్రంలో చూపిం చాము అని వివరించారు. ఇది బాయో పిక్ కాదు ఇటువంటి సినిమా తీయడం సంతోకరం అన్నారు మంచి సినిమా తీయాలి అన్న సంకల్పంతో ఈ తీసాము అన్నారు. దర్శకులు తీసిని తొలి సినిమా ఇదే అన్నారు. గత ఏడాదే మహిళలు కూడా పైలట్ గా రంగ ప్రవేశం చేసిన నేపథ్యంలో హీరోయిన్ పాత్ర కీలకంగా వుండేలా దర్శకుడు తీర్చిదిద్దారు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆర్మీలో సైనికులు కస్టం ప్రతిబింబించేలా ఈ సినిమా వుంటుంద అని స్పష్టం చేశారు.వాలంటైన్స్ డే రోజున జరిగిన ఘటన నేపధ్యంలో జరిగిన కథతో తీసిన ఈ సినిమా యువతలో తప్పకుండా దేశభక్తి పెంచుతుంది ఈ సినిమా ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్న నమ్మకంతో వున్నాము అని ముగించారు.

# బోల్ట్ వ్యూహాత్మక రిటైల్ విస్తరణ

ఆరిలోవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



సరికొత్త సాంకేతికతలను అర్థం చేసుకొని విన్నూతమైన ఉత్పత్తులను లాంచ్ చేసి యువతను మెప్పించిన బోల్ట్ ఆంధ్రప్రదేశ్. తెలంగాణ మార్కెట్లకు పంపిణీదారు అయిన డికాజో సొల్యూషన్స్ పైవేట్ లిమిటెడ్ తో బాగస్వామ్యం కుదుర్చుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. దీని ద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ ప్రణాళికాల్లో బోల్ట్ సంచలనాలు సృష్టించేందుకు స్టిమైందని తవ ఆఫ్ లైన్ రిటైల్ నెటవర్క్‌దక్షిణాదిలో మరింత బలమైన శక్తిగా మార్చి ఉనికిని చాటుకు నేందుకు ప్రయ త్నాలు మొదలు పెట్టిందన్నారు.

**ఇండియన్ బ్యాంక్ / ఇండియన్ బ్యాంక్ — ఎం.వి.పి. కాలనీ శాఖ**
ప్లాట్ నెం.11, ఎం.ఐ.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222

**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ క్యాపిటల్ ఎలక్ట్రికల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ రంగూరి వరుణ్ శరత్ దొర,** వారు మా యొక్క **ఎమ్‌వీపి కాలనీ బ్రాంచ్‌కు** చెల్లించవలసిన **ఒసిసి ఖాతా** యొక్క బకాయి మొత్తం **రూ.19,62,688/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల అరవై రెండు వేల ఆరు వందల ఎనభై ఎనిమది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.05-12-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.21-02-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.19,62,688/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల అరవై రెండు వేల ఆరు వందల ఎనభై ఎనిమది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**యజమాని పేరు - శ్రీమతి రంగూరి రాజ్యలక్ష్మి, షెడ్యూలు-ఎ:** ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, జివిఎమ్‌సి, చిన్నగదిలి మండలం, మధురవాడ గ్రామం వద్ద ప్లాట్ నెం.5 లోని ఎ.19.35 సెంట్లు లేదా 93654 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో ఎ.7.30 సెంట్లు లేదా 35332 చ॥గ॥లు లేదా 29542.10 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి.

| గ్రామం పేరు | భూమికి మొదటిగా కేటాయించిన ఎస్.నెం.లు | క్రొత్త ఎస్.నెం.లు | విస్తీర్ణం |
|---|---|---|---|
| మధురవాడ | 355/1P | 355/1C | Ac.2.60 cts. |
| మధురవాడ | 355/6P | 355/6C | Ac.3.10 cts. |
| మధురవాడ | 355/7C (P) | 355/7C | Ac.1.80 cts. |
| మధురవాడ | 355/8P | 355/8A | Ac.2.63 cts. |
| మధురవాడ | 355/9P | 355/9A | Ac.4.62 cts |
| మధురవాడ | 355/10P | 355/10B | Ac.4.60 cts. |
| | | Total | Ac.19.35 cts. |

**హద్దులు: తూర్పు :** అమ్మకందారుని మిగిలిన భూమి మరియు అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి, **పడమర :** అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి & 100 అ॥ల రోడ్డు, **ఉత్తరం :** అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి & 80 అ॥ల రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.11 (ఇండియన్ బుల్స్ స్థలం).

**షెడ్యూలు - బి :** ఈ దస్తావేజు ద్వారా తెలియజేయబడిన 50.00 చ॥గ॥లు లేదా 41.806 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో "ఆర్‌జి ద అడ్రెస్" అను పేరు గల అపార్ట్‌మెంట్ "ఎల్-బ్లాక్" 5వ అంతస్తు నందు 1600 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) తో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 70 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.606. **హద్దులు : తూర్పు:** ఓపెన్ స్పేస్, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.608, **దక్షిణం :** ఫ్లాట్ నెం.604.

తేది : 21-02-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

# టీడీపీ హయంలోనే మసీదులు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాయంలో ఆరిలోవలో ఉన్న మసీదులు అభివృద్ధి కొరకు నిధుల మంజూరయ్యయని తూర్పు శాసనసభ్యులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం 13వ వార్డు ఆరిలోవ కాలనీలో ఉన్న మసీదుకు వెళ్ళి ముస్లిం సోదరులను కలిశారు. మసీదు నిర్మాణం కొరకు 20 రోజుల క్రితం వైసీపీ నాయకులు శంకుస్థాపన చేశారని తెలిసిందని, అయితే అప్పటి టీడీపీ ప్రభుత్వంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో మైనారిటీ మంత్రిగా ఉన్న చంద్రబాబు 2018లో 13 మసీదులకు గాను 2కోట్ల 25 లక్షలుమంజూరి చేయడం జరిగింది. అందులో భాగంగానే తూర్పులో రెండు మసీదులకు 50 లక్షలు మంజూరి అయిందని, 2019లో కల్టెకర్ విజయచంద్ర ఫండ్స్ రిలిజ్ చేయడం జరిగిందన్నారు. అయితే అప్పటి నుండి సుమారు ఐదు సంవత్సరాలు కనీసం అటు వైపుచూడని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు హుటహుటిన ఎన్నికలు ముందు శంకుస్థాపన చేసి నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని మసీదు నిర్మాణం చేశారో చెప్పాలన్నారు. అబద్దలతో ప్రజలను మభ్యిపెట్టె ప్రయత్నం మానుకోవాలని, నిజాలు చెప్పాలని, రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాత్రికొండ ధర్మరావు, యల్లమల్లి సురేష్, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల నడుమ గరిడీ మహోత్సవం

గోపాలపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవాం



విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన గరిడీ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అట్ట హాసంగా సాగింది. గోపాలపట్నంలోని నివాసం వద్ద నుంచి సింహాచలం వరకు పాదయాత్రగా సాగిన గరిడీలో సింహాద్రి అప్పన్నకు ప్రతికలుగా చెప్పుకునే తొడిపెద్దులు కూడా పాల్గొనడం విశేషం. తప్పెటగుళ్ళు, మేళతాళాలు, కోలాటాల మధ్య ఉత్సాహంగా స్వామిని స్మరించుకుంటూ నడుచుకుంటూ సింహాద్రినాధుని కొండకు చేరుకున్న గణబాబు కుటుంబసభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం ప్రారంభం

గోపాలపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

స్థానిక లక్ష్మీనగర్ ఇ బ్లాక్‌లోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని శుక్రవారం జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సదుపాయాలు అవసరమైన చిన్నారులకు ఈ కేంద్రం ద్వారా సేవలందు తాయన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ మాట్లాడుతూ వారానికి రెండు మార్లు ప్రత్యేకంగా ఫిజియోథెరపీ అందించడం జరుగుతుందని, చెవుడు, మూగ విద్యార్థులకు మాట్లాడడంలో తర్ఫీదుని స్తారని తెలిపారు. ఎస్ఎస్ఏ ఎఎస్ఓ బి.గీత, డిపిఓ డి.అప్పలనాయుడు, ఎంఇఓ ఎ.సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ కళాశాలలో ప్రత్యేక జాతీయ సేవా శిబిరం ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




డా విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 4 ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొని అతిథి ఉపన్యాసం చేస్తూ విద్యార్థి దశ నుంచే సేవా భావం క్రమశిక్షణ సమాజంపై అవగా హన కల్పించేందుకు జాతీయ సేవా పథకం ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కళాశాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోనూ ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్య పర్చడంలో ను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెలకట్టలేనిదని ఏపీ ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ యస్ హరనాథ్ అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ఐ విజయబాబు మాట్లాడుతూ సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తు కు పునాదులు వేసినట్లవుతుందని అన్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్ లో వలంటీర్లుగా చేరతారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ చెప్పారు. కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 స్థానిక రెల్లి వీధిని దత్తత తీసుకుని ఈ వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరం ఇక్కడ నిర్వహిస్తున్నామని విద్యార్థులు రోజూ ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవలందిస్తామని ఇంటింటికి వెళ్లి పరసరాలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ పోలా ఉమామహేశ్వరావు అన్నారు. ప్రత్యేక శిబిరాలతో సామాజిక చైతన్యం మూడ నమ్మకాలపై చైతన్యవంతం చేస్తామని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరిస్తామని తాగునీటి వనరులను ఆయా శాఖల అధికారులు సిబ్బందితో కలిసి క్లోరినేషన్ చేస్తామని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలను తెలియజేస్తామని ప్రభుత్వ పథకాలు పొందడంపై అవగాహన కల్పిస్తామని ఓటరుగా పేరు నమోదు చేసుకోవడం ఓటు విలువ తెలియజేయడం ఉన్నత లక్ష్యాలు సమాజానికి మేలు చేసే వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎంపిక చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తామని పోలా ఉమమహేశ్వరావు అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జివి ప్రతాప్, డా. బి లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో కోరమాండల్ గ్రూప్ సిఎస్ఆర్ కార్యక్రమాల విస్తరణ

ఆరిలోవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భారతదేశంలో వ్యవసాయ రంగంలో విశ్వసనీయమైన పేరు కోరమాండల్‌గ్రూప్, వైజాగ్ నగరంలోని ప్రజల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. కోరమాండల్ వైజాగ్ ప్లాంట్స్ ద్వారా, వారు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆరు వార్డులలోని లక్ష మందికి పైగా నివాసితుల అవసరాలను తీరుస్తున్నారు.వారి విశేషమైన కార్యక్రమాలలో ఒకటి, కోరమాండల్ మెడికల్ సెంటర్ (సీఎంసీ) వైజాగ్ ఏప్రిల్ 2015లో ఇది ప్రారంభమై ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ముందుకు వచ్చి ంది. గత ఏడాది దాదాపు 28,160 మంది రోగులు ఈ కేంద్రం ద్వారా లబ్ధి పొందారు.వారిలో ఎక్కువ మంది సాధారణ ఆరోగ్య సమస్యల కోసం సహాయం కోరగా మరికొందరు ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, పల్మనాలజీ, డెర్మటాలజీలో ప్రత్యేక సంరక్షణ పొందారు. అదే విధంగా కోరమాండల్ గ్రూప్ వైజాగ్ కమ్యూనిటీలోని మహిళలకు ఉపాధి అందించే లక్ష్యంతో అక్టోబర్ 1, 2022 న మెహందీ శిక్షణా కోర్సు ను ప్రారంభించి ఇప్పటికే 164 మంది మహిళలకు సహాయం చేసి వీరిలో 30శాతం మంది కుటుంబ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈ కోర్సు మహిళలకు ఆదాయ వనరున అందించడమే కాకుండా మార్కెట్‌లోఎక్కువగా డిమాండ్ చేయబడింది.

# ప్రభుత్వ ఉద్యోగులతో జగన్‌రెడ్డి చెడుగుడు

## జీతాల కోసం ప్రతినెల పడిగాపులే టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇంటీరియం రిలీఫ్ 30శాతం ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్ జిఐఎస్ ఎపిజిఎల్ఐ,పెండింగ్‌లో ఉన్న డిఎ కరువు భత్యం రిలీజ్ చేయాలని పెన్షన్ లో ఉన్న క్వాంటంలో ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే తొలగించి పూర్తిస్థాయిలో పెన్షన్ దారులకు చెల్లింపులు చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ రాష్ట్ర పెన్షన్ దారులు అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పాలనలో గంట కొట్టినట్లుగా ఒకటో తేదీన వేతనం పిఎఫ్ జీపీఎఫ్ , డీఏ తదితర సదుపాయాలు పిలిచి మరీ రుణాలిచ్చే బా ్యంకులు సకాలంలో పదవీ విరమణ ప్రయోజనాలు లెక్క తప్పకుండా వచ్చే ఫించను డీఏ చెల్లించాలని ధరలకు అనుగుణంగా ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరే స్వేచ్ఛ వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వం ఉద్యోగులు హక్కులు కోల్పోయారని ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. ఇప్పుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎప్పుడొస్తుందో తెలియని వేతనం, పీఎఫ్ జీపీఎఫ్ ఆర్జిత సెలవు బిల్లుల ఊసే లేదని పెండింగ్‌లో డీఏలు పీఆర్సీ బకాయిలు సకాలంలో అందని పదవీ విరమణ ప్రయోజనాలు పింఛన్ల కోసం నెలల తరబడి నిరీక్షణ ఏదైనా అడగాలంటేనే భయం వెరసి వేతన జీవులు, వేదన జీవులుగా మారిన దుస్థితి నెలకొందని అన్నారు. ఉద్యోగ సంఘాలు ధర్నాలు రాస్తారోకోలు చేయడం సరికాదని ఏ సమస్యనైనా కలిసి కూర్చొని పరిష్కరించుకోవాలని అవసరమైతే కాళ్ళు పట్టుకునే నేర్పు ఉండాలి 2022 నవంబర్ 27న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేసి వారిని నట్టేట ముంచేసారని అన్నారు. ఉద్యోగుల సొమ్మును వాడేసుకుంటున్న సర్కారు ఎన్నికలకు ముందు ఉద్యోగులకు జగన్‌రెడ్డి అనేక హామీ లిచ్చారని తీరా అధికారంలోకి వచ్చాక వారిని ఎన్ని రకాలుగా వేధించాలో అంతా చేశారని వారంలో సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ ను పునరుద్ధరిస్తానని చెప్పి మడం తిప్పేసారని ఈ ఐదేళ్ళలో ఒక డీఏ బకాయినీ విడుదతల చేయలేదని నెల జీతాలు పదవీ విరమణ పొందిన వారికి ప్రయోజనాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి జీపీఎఫ్ పీఎఫ్ డబ్బుల కోసం పెట్టే బిల్లుల మంజూరు కూ దిక్కు లేదని ఉద్యోగులు సొమ్మును సర్కారు వాడేసుకోవడంతో అవసరాలకు వారు అవస్థలు పడాల్సి వచ్చిందని అన్నారు. సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన డబ్బును గత ఏప్రిల్ నుంచి సంబంధిత ఖాతాల్లో జమ చేయడం లేదని సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధమవ్వాలని ఆయా సంఘాలు పిలుపునిస్తే పోలీసులతో అణచివేస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ప్రజాసామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఒక్కో ఉద్యోగికి జగన్ సర్కార్ సరాసరిన రూ. రెండున్నర లక్షలకు పైగా బకాయి పడిందని 2023కు సంబందించిన జనవరి జూలై డీఏలను మంజూరు చేయలేదని 2022 జూలైలో మంజూరు ఉత్తర్వులు ఇచ్చినా ఇంతవరకు ప్రయోజనాలు అందలేదని 2018జూలై 2019 జనవరి డీఏలకు సంబంధించిన 66నెలల బకాయిలను కొంతమంది ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంది సాంకేతికంగా ఇచ్చేసినట్లు చూపి ఉద్యోగుల నుంచి ఆదాయపు పన్ను మినహాయంచేశారని కరోనా కారణంగా ప్రభుత్వ ఆదాయం తగ్గిందని చెల్లించలేమంటూ 2020 జనవరి జూలై, 2021 జనవరికి రావాల్సిన మూడు డీఏలను ఎగ్గొట్టిందని ఇలా అబద్దాలు చెప్పుకుంటూ జగన్‌రెడ్డి ఉద్యోగులను మోసం చేస్తూ వారిపై పోలీసుల చేత గృహనిర్బంలో అక్రమ కేసులు పెట్టి దురా ్మర్గంగా అక్రమ కేసులు పెట్టి దురా ్మర్గంగా వ్యవహరిస్తున్నారని ఈప్రభుత్వానికి నూకలు చెల్లిపోయానని ఇక సాగనంపడమే ఉందని నాగజగదీష్, కాశీ సత్యనారాయణ జోష్యం చెప్పారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

33/11కెవి సబ్‌స్టేషన్ విమ్స్‌కి సంబంధించిన 11కెవి కైలాసగిరి ఫీడర్ నిర్వహాన పనుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్ 3 డీఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.హనుమంతవాక రోడ్ నుండి కైలాసగిరి వెళ్ళే మార్గంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

# ఉరి వేసుకుని వృద్ధుడు మృతి



గోపాలపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

సింహాచలం తొల పావంచ వద్ద శుక్రవారం సుమారు 60 సంవత్సరాల వ్యక్తిఉరి వేసుకునిఆత్మహత్యకు పాల్పడ్డాడు.గోపాలపట్నం పోలీసుల వివరాల ప్రకారం గవర జగ్గరాజుపేట గ్రామానికి చెందిన ఆనంద్ గత కొంతకాలంగా సింహాచలం పరిసరకాలంవెలిబుచ్చుతున్నాడు.ఇటీవల అనారోగ్యం కారణంగా అవస్థలు పడుతున్న ట్టుగా తెలుస్తున్న ఆనంద్ దేవస్థానం సంస్కృతి పాఠశాల ప్రధాన ద్వారం వద్ద నున్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని బంధువుల వివరాలు తెలియరాలేదు.గుర్తుపట్టిన వారు గోపాలపట్నం స్టేషన్ హౌస్ అధికారిని గాని, గాని సంప్రదించాలని కోరారు.

# నేటి యువత ఎర్రం నాయుడు స్ఫూర్తిగా తీసుకోవాలి

## టీడీపీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖసిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



ఎర్రంనాయుడు పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. నాయకులు లోక్‌సభ మాజీ సభ్యులు కార్యాలయంలో దివంగత నేత కింజరావు ఎర్రంనాయుడు జయంతి సందర్భంగా శుక్రవా రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. యువ నాయకులు ఎర్రం నాయుడు పోరట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని ఢిల్లీ లో ఉత్తరాంధ్ర వాణిని వినిపించిన వ్యక్తి స్వర్గీయ ఎర్రం నాయుడు అని కొనియాడారు. ఎర్రం నాయుడు స్ఫూర్తిని తీసుకొని తనయుడు రామోహన్‌నాయుడు ఉత్తరాంధ్ర సమస్యలు పై పార్లమెంట్ లో తన గళం వినిపిస్తున్నారు అని చెప్పారు. ఎర్రం నాయుడు ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని వైసీపీ నాయకులు విచ్చల విడిగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని అని ఆరోపించారు వైసీపీ ప్రభుత్వం ఇసుక విషయంలో ఇష్టానుసారం వ్యవహరించిదని ఎన్‌జీటీ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. సీఎం జగన్ ధన దాహం ఇప్పటికైనా ఆపాలని ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఉన్న ఒక్క నెలలో ఆయన సీఎం జగన్ సక్రమైన పాలన అదించాలేదని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ ఎర్రం నాయడు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి తన సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలీ నియోజకవర్గం ఇన్చార్జీలు కోరాడ రాజబాబు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి లోడగల కృష్ణ,విశాఖ పార్లమెంటు నాయకులు పైల ముత్యాల నాయుడు,విల్లూరి చక్రవర్తి,కోట నరేష్,ముక్తరాజారావు,తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి నవీకరణ గెలాక్సీ ఏఐ

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మొబైల్ ఏఐ ప్రజాస్వామ్యీకరణను మరింతగా మెరుగుపరచడానికి రూపొందించిన నూతన వన్ యుఐ 6.1 అప్‌డేట్ ద్వారా మరిన్ని గెలాక్సీ పరికరాలలో గెలాక్సీ ఏఐ ఫీచర్ల లభ్యతను శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఈరోజు ప్రకటించింది. ఈ నవీకరణ గెలాక్సీ ఎస్ 23 సిరీస్ ఎస్ 23 ఎఫ్ఈ ,జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5 ఎస్9 సిరీస్‌లలో అందుబాటులో ఉంటుంది.ఇది మార్చి చివరి నుంచి అందుబాటులో ఉంటుంది. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో సమలేఖనం చేస్తూ ఈ నవీకరణ ఆన్ డివైస్ క్లౌడ్ ఆధారిత ఏఐని మిళితం చేసే హైబ్రిడ్ విధానం ద్వారా వినియోగదారుల మొబైల్ ఏఐ అనుభవం ప్రమాణాన్ని పెంచుతుంది గెలాక్సీ ఏఐతో మా లక్ష్యం మొబైల్ ఏఐ యొక్క ప్రారంభం మాత్రమే ఎందుకంటే మేము 2024లోపు వంద మిలియన్లకు పైగా గెలాక్సీ వినియోగదారులకు ఈ అనుభవాన్ని అందించాలని ప్రణాళిక చేస్తున్నాము మొబైల్ ఏఐ యొక్క అపరిమిత అవకాశాలను ఉపయోగించుకునే మార్గాలను ఆవిష్కరించడం కొనసాగిస్తున్నాము అని అన్నారు.




## ముంచంగిపుట్టు మండలంలో అరకు అసెంబ్లీ టీ.డీ.పీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం విస్తృత పర్యటన

### రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ బిడ్డగా, తమ్ముడిగా, కుటుంబ సభ్యునిగా ఒక్క అవకాశం కల్పించండి -నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా -జీవో నెం.3 పునరుద్ధరణకు పోరాడుతా -అరకు నియోజకవర్గం టీడీపీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండలంలోని బరడ, లక్ష్మీపురం పంచాయితీల్లో బిర్రిగూడ, బరడ, జబద, ఉబెంగుల, సుత్తిగూడ, కోదోముజుల, వంద్రేగుల, సగ్గుల, బిమిడి, గ్రామాల్లో అరకు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సివేరి, సోమ తనయుడు అరకు అసెంబ్లీ టీడీపీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం విస్తృత పర్యటన జరిపారు. అబ్రహం ష్యూరిటీ అరకు నియోజకవర్గం అభివృద్ధి గ్యారెంటీ కార్యక్రమంలో అబ్రహం మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలకై చట్ట సభలో పోరాటమే శరణ్యమని ఆయన అన్నారు. తనను అరకు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే జిఓ. నెం.3 రిజర్వేషన్ పునరుద్ధరణకై అసెంబ్లీలో తన వాని వినిపించి పోరాడుతానన్నారు. సుప్రీం కోర్టులో పిటిషన్ దఖాలు వేసి బెంచ్‌లో పిటిషన్ కోసం చర్చించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో చర్చించి నూరుకి నూరు శాతం ఎస్.టి రిజర్వేషన్‌కు సమగ్ర చట్టం చేసే విధంగా పాటు పెడతానని గిరిజన జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని 1970లో ఎల్‌టిఆర్ యాక్ట్ 1/70 చట్ట సవరణ-గిరిజనుల హక్కులు సక్రమంగా అమలుకై కృషి చేస్తానన్నారు. పిసా, అటవి హక్కులు చట్టం, అటవి ఉత్పత్తులు, అటవి భూమిపై స్థానిక, నివాస పత్రాలు కోసం పోరాడుతానన్నారు. రాష్ట్రంలో ఉన్న గిరిజనుల పట్టిపిడిస్తున్న సమస్యలపై చర్చిచి అసెంబ్లీలో మాట్లాడుతానని గిరిజన చైతన్యనన్ని అద్దం పట్టినట్టు రూపుదిద్దడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నాకు మీ బిడ్డగా అన్నగా తమ్ముడుగా మీ కుటుంబ సభ్యునిగా ఒక్క అవకాశం ఇచ్చి సివేరి అబ్రహం అనే నాకు శాసనసభలో మాట్లాడనికి అవకాశం అరకు నియోజకవర్గం ప్రజలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబల్ నాయకులు పాంగి శాస్త్రిబాబు అరకుపార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, నీలకంఠపాత్రో మాజీ మండల్ అధ్యక్షులు, పేలుమల చిరంజీవి అధికార ప్రతినిధి, కూడ సుబ్రహ్మణ్యం యూనిట్ ఇంచార్జి, కిముడు రామదాసు యూనిట్ ఇంచార్జి, కిల్లో లైకోన్ యూనిట్ ఇంచార్జి, చెండా. బాపూజీ యూనిట్ ఇంచార్జి యువ నాయకులు రఘు, రామదాసు, హరీష్, నాగేష్, నరేష్, ధనుర్జయి, కామేష్, గురుమూర్తి, క్రిష్ణపాత్రో, భగీరధి, పరుశరామ్, రూప్పు, జగన్నాధం, బాలన్న, కోమిటి, జాంబ్రి, రామన్న, వెంకటి, కామేష్, గోపాల్, సోద, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనబడుటలేదు...



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగి పుట్టు మండలం బరడ పంచాయితీ హంస బంద గ్రామానికి చెందిన కిల్లో నీలంబరం ఇంట్లో నివాసముంటున్న కమల సాగరియ ఈ నెల 02 తేది నుండి కనబడుట లేదు. వివరాల్లోకెళ్లితే ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా, లమతాపుట్టు బ్లాక్, ఒనకడెల్లి పంచాయితీ, ఒన్మహెల్ గ్రామానికి చెందిన కమల సాగరియ, 60సం.ల వయస్సుగల ఆమె ఆంధ్ర రాష్ట్రంలో హంసబంద గ్రామంలో తన అల్లుడు, కుమార్తె దగ్గర ఉంటుంది. గత నెల ఒడిస్సా తన సొంతూరు వెళ్ళిన ఆమే ఈ నెల ఫిబ్రవరి 2న తన గ్రామమైన ఒన్మహెల్ నుండి ఆంధ్ర రాష్ట్రా, హంసబందకు వచ్చుటకు బయలదేరిన ఆమే ఎక్కడికి వెళ్ళిందో ఇప్పటి వరకు ఆచూకీ తెలియ రాలేదు. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో తన కోసం వెతికినను ఆమే కనిపించడం లేదు. ఇదే విషయమై ఒడిస్సా మాచ్‌ఖండ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు సిబ్బంది మిస్సింగ్ కేసు నమోదు చేసి ఆమె ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఎవరికైనా ఈ ఫొటోలో ఉన్న ఆమె ఆచూకీ లభ్యమైతే 8280419854, నంబర్లకు ఫోన్‌చేసి తెలుపగలరని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

## ఢిల్లీలో రైతులపై కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మరణ దమన కాండ ఆపాలి

### రైతులు చేసే ఉద్యమాన్ని దేశ ప్రజలు మద్దతు తెలిపాలి -సీపీఎం ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

సిపిఎం నాయకులు కొర్ర త్రినాద్, ఎంఎం శ్రీను మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని ఎంఎస్‌పి అమలు చేయాలని వ్యవసాయంలో కార్పొరేట్లకు చోటు కల్పించరాదని, స్మార్ట్ మీటర్స్ రద్దు చేయాలని, గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని తదితర డిమాండ్స్‌తో ఢిల్లీలోని రైతులు శాంతివంతంగా నిరసన తెలుపుతుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులపై టియర్ గ్యాస్, బస్సా వాయువు, డ్రోన్లతో పొగ బాంబులతో రైతులపై ప్రయోగించి రైతు ఉద్యమకారుడు యువనాయకుడు శుభకరణ్ సింగ్ మృతికి కారకులయ్యారన్నారు. అనేక మంది రైతులకు గాయాలు పాలయ్యారని, ఇదే మాదిరిగా గతవారం రోజులుగా మోడీ ప్రభుత్వం మారణ హోమం సృష్టిస్తుందని వారు ఆరోపించారు. రైతులను ప్రోత్సహించకుండా, కార్పొరేట్లకు రాయితీలు, ప్రోత్సాహకాలు, ఋణ మాఫీలు చేస్తుందని, ఇదే జరిగితే వచ్చే ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని తెలిపారు. ఇందులో సీపీఎం సీనియర్ నాయకులు ఎస్.గాసిరం దొర, వి.లైకోన్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు కోసం మరలా జగన్ సీఎం కావాలి

### -రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల గలిపే లక్ష్యంగా పనిచేయాలి -అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



మునగపాక, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

భావితరాల భవిష్యత్తు కోసం మరల జగన్ ముఖ్యమంత్రి కావాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ కోరారు. శుక్రవా రం మునగపాకలోని బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన విభాగంలో స్థానం దక్కించుకోవడం ద్వారా మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే యువజన విభాగం పాత్ర కీలకమైందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తధ్యమన్నారు. ప్రజలను ఎన్నికలకు సిద్ధం చేయాలన్నారు. మనం చేసిన మంచిని ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థుల విజయం కోసం శ్రమించాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయాలన్నారు. వైఎస్సార్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరాలశెట్టి సూర్యనారాయణ, కన్నూరు నాయుడు, ప్రధాన కార్యదర్శి పిన్నమరాజు రవీంద్రరాజు, కార్యదర్శి చామంతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణ విడుదల కోసం

పీఎం పాలెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




ప్రిన్సిపల్ ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్, విశాఖపట్నం సాయుధ దళాల సిబ్బందికి అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు గ్రాడ్యుయేట్లను అభినందించింది. ప్రిన్సిపల్ ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం, డా.కె.వెంకటరమణ, ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ సిబ్బందికి అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సులో గ్రాడ్యుయేట్‌లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 20 వారాల కార్యక్రమం, వారి పదవీ విరమణకు ముందు భారత సాయుధ దళాలలోని మూడు విభాగాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, పాస్ సర్టిఫికేట్ జారీ కార్యక్రమంతో ముగిసింది. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ (డీటీఈ) ఆంధ్రప్రదేశ్ మాజీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్వీయూఎం ప్రసాద్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ వేడుకలో గర్వించదగిన అధ్యాపకులు, గౌరవనీయ అతిథులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. డా.కె.వెంకటరమణ తన ప్రసంగంలో పట్టభద్రులందరికీ అభినందనలు తెలిపారు. వారి పౌర జీవితంలో ఉజ్వలమైన, విజయవంతమైన భవిష్యత్తును ఆకాంక్షించారు. అసోసియేట్ లెక్చరర్ ఎన్.పార్థసారథి ఎస్వియుఎం ప్రసాద్‌ని పరిచయం చేస్తూ, ఆయనకు స్వాగతం పలుకుతూ, విశిష్ట అతిథి, ప్రేక్షకుల గురించి అవగాహనాపూర్వకమైన పరిచయాన్ని అందించారు. డా.ఎస్వియుఎం ప్రసాద్ తన ప్రసంగంలో పదవీ విరమణకు ముందు ఉపయోగకరమైన ధృవీకరణను పొందడం, ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. సాయుధ దళాల సిబ్బంది గౌరవప్రదంగా పౌర జీవితంలోకి సాఫీగా మారడానికి వీలు కల్పిస్తుంది. క్రమశిక్షణతో కూడిన సైనిక జీవితం నుండి మరింత స్వేచ్ఛను అందించే పౌర జీవితానికి మారడంలోని సవాళ్లను ఆయన హైలైట్ చేశారు. మిస్టర్ ప్రసాద్ వారి సేవలో పొందిన నైపుణ్యాలను సమర్థవంతంగా ఉపయోగించడం, ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. పరిస్థితి, డిమాండ్ల ఆధారంగా మందు గుండు సామగ్రిని ఎప్పుడు, ఎలా ఉపయోగించాలో తెలుసుకోవడంతో పోల్చారు. సద్భావన సూచనగా, పూర్తి చేసిన కోర్సు విద్యార్థులు ఇన్‌స్టిట్యూట్‌కి ఎల్‌సిడి ప్రొజెక్టర్‌ను బహుకరించారు. డా.కె. వెంకట రమణ వారి ఆలోచనాత్మకమైన సంజ్ఞకు కృతజ్ఞతలు తెలుపుతూ బహుమతిని దయతో స్వీకరించారు. ప్రిన్సిపల్ ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం, గ్రాడ్యుయేట్‌లకు తన శుభాకాంక్షలు తెలియజేస్తుందని అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సులో వారి అంకితభావం, నిబద్ధత కోసం వారిని మెచ్చుకుంటుంది. సాయుధ బలగాల నుండి పౌర జీవితానికి విజయవంతంగా మారాలని కోరుకునే వ్యక్తులకు నాణ్యమైన విద్య మరియు శిక్షణను అందించడంలో ఇనిస్టిట్యూట్ దాని నిబద్ధతలో స్థిరంగా ఉందన్నారు.

## 29న మునగపాకలో నారా భువనేశ్వరి పర్యటన

### -టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలనీ పిలుపు



మునగపాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 29న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో మునగపాక మండలంలో గవర్ల అనకాపల్లి, వాడ్రాపల్లి, కాకరపల్లి గొల్లలపాలెం గ్రామాల్లో చనిపోయిన కుటుంబాలను పరామర్శించడానికి విచ్చేస్తున్నారని యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ సమావేశం దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రగడ నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండలం ప్రతి గ్రామంలో పూర్తి చేయాలని, గ్రామంలో ఉన్న ప్రతి గడపగడపకు వెళ్లి ఈ కార్యక్రమం గురించి ప్రజలందరికీ వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసిలినాయుడు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మొల్లేటి సత్యనారాయణ, కొప్రపాటి వీర రాజశేఖర్, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు, సబ్బి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బీలా స్రవంతి,శరగడం యోగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో బిజెపి ప్రజా పోరుయాత్ర

నక్కపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 22 నుంచి 29 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగు ప్రజా పోరు యాత్రలో భాగంగా శుక్రవారం నక్కపల్లిలో ప్రజా పోరుయాత్ర వాహనాన్ని పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ శ్రీరంగ రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి రాజు, అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పోలనాటి నానాజీ, నక్కపల్లి మండల అధ్యక్షులు కోసూరి శ్రీనివాస్‌రావు, పాయకరావుపేట మండలం అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు, ఎస్.రాయవరం మండల అధ్యక్షులు బి.జోగి నాయుడు, కోటఉరట్ల మండల అధ్యక్షులు పైలా కనకరాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోనే రంగయ్య స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మంచాల గాంధీ, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్, బిజెపి పార్టీ నియోజకవర్గ విస్తారక్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్‌పోర్టులో గొల్ల బాబురావుకి ఘన స్వాగతం

### పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు -జగనన్న రుణం తీర్చుకోలేను : రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు





నక్కపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికై శుక్రవారం విజయవాడ నుంచి విశాఖపట్నంకి విమానంలో చేరుకున్నారు అప్పటికే విశాఖపట్నం జిల్లా నలుమూలల నుంచి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వైకాపా కార్యకర్తలు అభిమానులు దళిత సంఘాల నాయకులు అక్కడ చేరుకొని బాబురావుకు ఘనంగా స్వాగతం పలికారు గజమాలతో సత్కరించి బాబురావు నాయకత్వం వర్ధిల్లాలంటూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాజాం శాసనసభ్యులు ప్రస్తుత పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు కేకే రాజు అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోలా గురువులు విశాఖ డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాతా గురునాథరావుతోపాటు పాయకరావుపేట నియోజకవర్గం చెందిన వైకాపా మండల, జిల్లా పార్టీ నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, తాతారావు, లంక సూరిబాబు, రాజేష్ ఖన్నా, శ్రీపతి రాజు, జనపరెడ్డి శేషారత్నం, మామిడి చంటి, ఎలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, గొర్ల బాబురావు, కొంకు పూడి రామకృష్ణ, బొల్లం బాబ్జి, లోడగల చందర్రావు, కిల్లాడ కృష్ణ, బచ్చల రాజు, దేవుళ్ళు దార్లపూడి శ్వరరావు, నూక నాయుడు, శ్రీరామచంద్రరాజుతో పాటు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు అభిమానులు స్వాగతం పలికారు. అనంతరం టాప్ లేని జీప్ పై అభివాదం చేస్తూ ఏర్పాటు నుంచి ఇంటి వరకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ బాబురావు మాట్లాడుతూ ఇది నా జీవితంలో మర్చి పోలేని రోజని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేనని కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు జగన్మోహన్ రెడ్డితో నడుస్తానని అన్నారు. ఆనాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆదరిస్తే ఈనాడు జగన్ మోహన్ రెడ్డి నాలాంటి చిన్నవాడికి పెద్దల సభ వరకు పంపించారని ఇది మరచిపోలేనని అన్నారు.

## డిజిటల్ గ్రంథాలయానికి శంకుస్థాపన చేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్, గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్



నక్కపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామ పంచాయితీ పరిధిలో జాతీయ రహదారికి అనుకుని సుమారు 8సెంట్లు స్థలంలో రూ.89 లక్షల అంచనాతో నిర్మించనున్న నూతన డిజిటల్ గ్రంథాలయ భవనానికి మంత్రి గుడివాడ అమర్నాథ్, చైర్మన్ కొండా రాజీవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సమన్వయకర్త మలసల భరత్, వాటర్ రిసోర్స్ చైర్మన్ దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లె సూరిబాబు, యువజన కార్యదర్శి యస్వంత్, జానకిరామ్, అనకాపల్లి డి.ఈ, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు : జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై నోడల్ అధికార్లు,ఈఆర్ఓ, ఎఈఆర్వోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏచిన్న తప్పుకు అవకాశం లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులన్నింటినీ కల్పించాలన్నారు. వికలాంగులు, వృద్ధులకు ర్యాంపులు తప్పని సరిగా వుండాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో మోడల్ (నమూనా) పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈవీయంల ద్వారా ఓటు వేసే విధానం, తమ ఓటు ఎక్కడ వుందో తెలుసుకునే విధానాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. నోడల్ అధికారులు వారి విభాగాలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పక్కాగా వుండేలా ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, అవసరమైన వాహనాలు, సామగ్రి, పోస్టల్ బ్యాలట్ నిర్వహణ, నిఘా కార్యక్రమాలు, సమాచార పారదర్శకత మొదలైన అంశాలను లోతుగా పరిశీలించుకోవాలన్నారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఎం.కె.మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెట్టరు, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులను గురించి, ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను గూర్చి తెలియజేశారు. స్టాంగ్ రూమ్‌లు, లెక్కింపు కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది నియామకం, పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు, సీప్ కార్యక్రమ నిర్వహిణ, అవగాపనా కార్యక్రమాలు మొదలైన వాటిని గూర్చి తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో చిన్నికృష్ణ, నోడల్ అధికారులు డ్వామా పిడి ఇ.సందీప్, ఆర్అండ్ బి ఈఈ రమేష్, మత్స్యశాఖ డిడి ప్రసాదరావు, ఎపిఎంఐపి పిడి కె.వి.లక్ష్మి, డి.ఎస్.ఓ, కెవిఎల్ ఎన్ మూర్తి, పౌర సరఫరాల డి.ఎం. జయంతి, లీడ్ బ్యాంక్ మేనేజరు సత్యనారాయణ, డి.సి.ఓ. కిరణ్ కుమారి, అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓలు సత్యవాణి, కె.మనోరమ, కె.గీతాంజలి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి వారోత్సవాలు



పీఎం పాలెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఫిబ్రవరి నెల 17 నుంచి 23 వరకు క్షయవ్యాధిపై వారోత్సవాలు జరుగునని ఈ వారోత్సవాల్లో భాగంగా జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్రబాబు ఆదేశాల ప్రకారం మధురవాడ టీబీ యూనిట్ పరిధిలో మధురవాడ హైస్కూల్, వాంబే కాలనీ హైస్కూల్ పిల్లలకు క్షయ వ్యాధిపై అవగాహన చేశామన్నారు.

**క్షయ వ్యాధి లక్షణాలు...**

రెండు వారాలకు మించిన దగ్గు, సాయంత్రం పూట జ్వరము, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, కఫంతో పాటు రక్తపు చీరలు పడటం వంటి లక్షణాలు ఉన్నవాళ్లు గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచితంగా కపం పరీక్ష చేయబడునని కఫం పరీక్షలో క్షయవ్యాధి నిర్ధారణ అయినట్లయితే ఆ పేషెంట్‌కి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు ప్రతీ గవర్నమెంట్ హాస్పిటల్లో ఇవ్వబడునని వాంబే కాలనీ యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.సుష్మిత వివరించారు. ఈ కార్యక్రమంలో మధురవాడ టీబీ యూనిట్ సిబ్బంది వి.వీరబ్రహ్మం, ఎస్.సురేష్, కృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నగరాల వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, బాధ్యతలు స్వీకరణ, ప్రమాణస్వీకారం



పీఎం పాలెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా విజయవాడ గొల్లపూడిలో ఉన్న బీసీ కార్పొరేషన్ ఆఫీస్ నగరాల వెల్ఫేర్ డెవలప్మెంట్ చైర్మన్ ఛాంబర్‌లో భాద్యతలు స్వీకరించి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పోతిన శ్రీనివాసరావు, వారి సతీమణి లక్ష్మి పరమేశ్వరిలను నగరాల కుల సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. విజయవాడ కార్పొరేషన్ మేయర్ రాయిన భాగ్యలక్ష్మి, విజయవాడ వెస్ట్ నియోజకవర్గం ఇన్‌చార్జి షేక్ అసిఫ్, నగరాల కుల పెద్దలు తదితరులు ముందుగా శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగమోహన్ రెడ్డి నాపై నమ్మకంతో నన్ను రాష్ట్ర నగరాల వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియమించినందుకు జగన్మోహన్ రెడ్డికి, ఉత్తరాంధ్ర మూడు జిల్లాల కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డికి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ధన్యవాదములు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్టంలో ఉన్న నగరాల సామాజిక వర్గ సభ్యులు అందరిని కలుసుకొని సామాజిక సమస్యలు గుర్తించి పరిష్కారం దిశగా పని చేస్తానని అదే విధంగా రెండు నెలల్లో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు మా సామాజిక వర్గాన్ని సమాయత్తం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులు బాయిన బాబ్జి, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వర స్వామి, నగరాల డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్స్ మజ్జి శ్రీదేవి శ్రీనివాస్, శీరం వెంకటరావు, పిళ్ళా ఆనందరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీనగరాల సంఘము అధ్యక్షులు యన్.వి.రావు, ప్రధాన కార్యదర్శి బాయన శేఖర్ బాబు, నగరాల కుల సంఘ సభ్యులు పోతిన హనుమంతురావు, నాగోతి మధు, పిళ్ళా సూరిబాబు, పొట్నూరి చంద్రశేఖర్, వాంద్రసి సన్యాసిరావు, పోతిన నానాజీ, పోతిన సూర్రావు, పోతిన ప్రసాద్, మగ్గూరి వెంకటరావు, పోతిన అచ్చుతరావు, పివి జి.అప్పారావు, జగుపిల్లి నరేష్, పోతిన సోంపాత్రుడు, పోతిన సత్యంబాబు, దుక్క వెంకటరమణ, పోతిన వెంకటరావు, పోతిన ఈశ్వర ప్రసాద్, పోతిన చంద్ర, పోతిన హరి, పోతిన హనుమంతు, పోతిన కుమార్, పోతిన బాల కృష్ణ, తొత్తడి రాజు, పోతిన త్రినాధ్, మరుపిల్లా ఎల్లజీ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ డా.శ్రీకాంత్‌కు డా.బాలచంద్ర గోల్డ్ మెడల్ బహూకరణ

పీఎం పాలెం, ఫిబ్రవరి 23ప్రభాతవార్త



నాసిక్లోని మహారాష్ట్ర యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ 23వ స్నాతకోత్సవ వేడుకలో ఎంఎస్ (నేత్ర వైద్యం)లో మొదటి స్థానంలో నిలిచినందుకు విశాఖపట్నం, నాయుడుతోట లోని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కన్సల్టెంట్ డా.శ్రీకాంత్ శతగోపం డా.ఆర్.ఎ.బాలచంద్ర గోల్డ్ మెడల్ అందుకున్నారు. కె.రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్), శంకర్ ఫౌండేషన్, వైద్యులు డా.శ్రీకాంత్‌ని అభినందిస్తూ అతని కృషి, అంకితభావం ఈ విద్యాపరమైన గుర్తింపుకు దోహద పడ్డాయని తెలిపారు. నాసిక్‌లో జరిగిన కార్యక్రమంలో మహారాష్ట్ర యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ లెఫ్టినెంట్ జనరల్ మాధురీ కనిట్కర్ (రిటైర్డ్) చేతుల మీదుగా డా.శ్రీకాంత్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. డా.శ్రీకాంత్ విజయనగరంలోని మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి ఎంబిబిఎస్ పట్టభద్రుడయ్యాడు. 2019-22లో పూణేలోని ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజ్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పొందారు.

## జగనన్న గోరుముద్దను పరిశీలించిన డి.వై.ఈ.వో అప్పారావు

నక్కపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



శుక్రవారం ఉదయం జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పి. అప్పారావు మండలంలో పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా జానకయ్యపేట హై స్కూలును సందర్శించి మధ్యాహ్న భోజనం ఎలా ఉందో ఆయనే స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లా డారు. భోజనంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. జానకయ్యపేట హైస్కూలులో చిన్నారులను పలు ప్రశ్నలడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిల్లలతో మాట్లాడారు. పిల్లలతో కలిసి ఉపాధ్యాయులు ప్రతీరోజు భోజనం రుచిచూసి తినాలని అన్నారు. ఈయన వెంట మండల విద్యాశాఖాధికారి కె.నరేష్, హెచ్.ఎం.త్రినాథరావు, సి.ఆర్.పి. అప్పారావు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం: ఉపవిద్యాశాఖాధికారి అప్పారావు



నక్కపల్లి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త

మండలంలో జానకయ్యపేట హైస్కూలును ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా నేటినుండి ప్రారంభమయ్యే పదవతరగతి సంసిద్ధతా పరీక్షలకు విద్యార్థులను ఉపాధ్యాయులు ఎలా సంసిద్ధం చేశారో ఆయనే స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నాపత్రం నమూనా ఎలా ఉంటుందో పిల్లలను అడిగి వారి నుండి వచ్చిన సమాధానాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. పబ్లిక్ పరీక్షలకు కేవలం 24 రోజులు మాత్రమే ఉన్నాయని శతశాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. నేటినుండి జరుగుతున్న పరీక్షల సమాధాన పత్రాలను వెంటనే మూల్యాంకనం చేసి విద్యార్థులు స్థాయిని అంచనావేసి వెనుకబడిన వారికి ప్రత్యేకమైన వ్యక్తిగత శ్రద్ధ చూపించాలన్నారు. సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు విధిగా బాధ్యత వహించాలని, అదనపుతరగతులను నిర్వహించాలని తాను పాఠశాలల్లో నిర్వహిస్తున్న అదనపుతరగతులను తప్పనిసరిగా ఆకస్మికంగా సందర్శిస్తానని అన్నారు. పిల్లల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్వయంగా చిన్నారులతో కూర్చుని భోజనం రుచిచూశారు. పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, లేకుంటే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం ఆరు నుండి ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. నేరుగా తరగతిలో చిన్నారులతో మాట్లాడి సామర్థ్యాలను చూశారు. సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల టీచింగ్ నోట్స్‌లు, పాఠ్యప్రణాళికలను పరిశీలించారు. కేవలం పదవతరగతికే కాకుండా అన్ని తరగతుల విద్యార్థులలో వెనుకబడిన వారిని గుర్తించి అదనపు బోధన తరగతులను నిర్వహించాలన్నారు. ఈ విద్యాసంవత్సరం లోనే ప్రతీ విద్యార్థికీ చదవడం, రాయడం ఖచ్చితంగా రావాలని ఆయన అన్నారు. ఆయనతోపాటు మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, హెచ్. ఎం.త్రినాథరావు, సి.ఆర్.పీ. డి.అప్పారావు, దేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.



## వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పలు పథకాల ద్వారా ఆర్థిక భరోసా



హుకుంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వైఎస్ ఆర్ సీపీ ప్రభుత్వం పలు పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందని అరకు నియోజవర్గం ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు చెట్టి పాల్గుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠ శాల ఎదురుగా ఉన్న మైదానంలో ఇందిరా క్రాంతి వెలుగు అరుకు ఏరియా కో-ఆర్డినేటర్ ఎస్.కృష్ణారావు ఆధ్వర్యంలో ఆసరా పథకం నాలుగవ విడత సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 160 మహిళాసం ఘాల్లోని, 1896 మంది. లబ్ధిదారులకు రూ.కోటి 40 లక్షల 33 వేల 876లు చెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారి ఖాతాలోనే సంక్షేమ పథకాల నగదును ప్రభుత్వం జమ చేస్తుంది అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైసిపి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి మారుమూల గ్రామాల్లో కూడా ఇంటింటికి వైద్యం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని చెప్పారు. స్థానిక ఎంపీపీ కూడారాజు బాబు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వర రావు, శ్రీనిధి ఏజీఎం కామరాజు, శ్రీనిధి మేనేజర్ నానాజీ, డిపిఎం బ్యాంక్ లింకేజ్ నీలకంఠం, వెలుగు ఏపీఎం జె.చిన్నారావు, ఈవోపీఆర్డి అప్పలరాజు, ఎంఎంఎస్ అధ్యక్షులు పి.భవాని, ఎంపీటీసి భీమ లింగం, సర్పంచ్ సాంబ, వివోఏలు, సీసీలు వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## దేశానికి అన్నంపెట్టే రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ పైశాచిక చర్యలు హేయం

### సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



దేశానికి అన్నంపెట్టే రైతుల పట్ల కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న పైచాచిక చర్యలు హేయమైనవని, వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆక్షేపించారు. శుక్రవారం పంజాబ్ రైతులకు సంఘీభావంగా, సిపిఎం రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు రేఖపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. రైతాంగ, వ్యవసాయ వ్యతిరేక చట్టాల రద్దుకై, పంజాబ్, హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లో పోరాడుతున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పుల్లో 24 ఏళ్ళ యువరైతు కరణ్‌సింగ్ ప్రాణాలు కోల్పోయాడని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు జరిపిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన యువ రైతు కరణ్ సింగ్ మరణానికి మోదీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. తక్షణం రైతు కుటుంబాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తక్షణమే రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, ఆ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పంకు సత్తిబాబు, కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, గుండేపుడి లక్ష్మణరావు, సిహెచ్ సుబ్బారావు, నాల్లారపు ప్రకాష్ రావు, సోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిల అభివృద్ధి కమిటీ సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పిహెచ్‌సిలో శుక్రవారం మూడు పిహెచ్‌సిలకు సంబందించిన అభివృద్ధి కమిటీ సమావేశం ఛైర్మన్, యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరిగింది. మౌళిక సౌకర్యాలు, రోగులకు కావా ల్సిన సేవలు, సకాలంలో బడ్జెట్ వినియోగంపై కమిటీ చర్చించారు.రాజవొమ్మంగి పిహెచ్‌సిలో పాత ఆసుపత్రిని అభివృద్ధి పనులు,జెడ్డంగి పిహెచ్‌సి ఆవరణలో చేతిపంపు ఏర్పాటు, లాగరాయి పిహెచ్‌సిలో పశువులు వెళ్ళకుండా చర్యలు వంటి అంశాలను ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు గుర్తించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి.సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, రాజవొమ్మంగి వైద్యాధికారులు డా.సుష్మ,డా.నాగార్జున,లాగరాయిడా.ఉషశ్రీ, జెడ్డంగిడా .యామిని ప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, సిహెచ్‌ఓలు దైవకృపాచార్యులు, పద్మావతి, సీనియర్ అసిస్టెంట్ సుకుమార్,మణిదీప్, ఏసుబాబు, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలకు ఉత్తమ సేవా పురస్కారాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల సబ్‌పోస్టాఫీసు పరిధిలో పనిచేస్తున్న నాలుగు బ్రాంచ్ పోస్ట్‌మాష్టర్లు ఉత్తమ సేవా పురస్కారాలనుఅందుకున్నారు. 22 తేదీన కాకినాడ ప్రధాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ డివిజన్‌స్థాయిలో ప్రధమస్థానంలో ఉర్లాకులపాడు అసిస్టెంట్ బిపియం యం.ఆనంద్‌కుమార్, రెండోస్థానంలో తంటికొండ బిపియం యం.అప్పలకొండ, అనంతగిరి బిపియం యం.శివ, దోనెలపాలెం బ్రాంచ్ పోస్ట్‌మాష్టర్ రామస్వామిలు ఉత్తమ పురస్కార పత్రాలను జిల్లా పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాస్, ఇండియన్ పోస్టల్ బ్యాంక్ డివిజన్ సీనియర్ మేనేజర్ రాజ్‌కుమార్ చేతులు మీదుగా అందుకున్నారు. పొదుపు ఖాతాలు ప్రారంభం, గత ఖాతాలు రెన్యూవల్ చేయడం, ప్రమాద బీమా ఖాతాలను ప్రారంబించడంలో ప్రతిభ కనబర్చారు. ఈకార్యక్రమాలను వేగవంతంగా చేయడానికి కృషిచేసిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ నాయుడు, మెయిల్ ఓచర్ శ్రీనువాసు, ఐపిపిబి మేనేజర్ బాలాజీలను పోస్టల్ సూపరిండెంట్ అభినందించారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సబ్ పోస్ట్‌మాష్టర్ ప్రసాద్,బ్రాంచ్ పోస్ట్‌మాష్టర్లు కాకర్లపూడి సీతారామరాజు, తూపాటి సుబ్బరాజు, విక్రమంతి అప్పారావు, కె.వి.రమణ. అందరు బిపియంలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ అప్పులు జోలికి వద్దు.. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



ఆన్‌లైన్ అప్పులు చేసి ఎవ్వరూ మోసపోవద్దని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు వెలగలపాలెం గ్రామస్థులకు సూచించారు. శుక్రవారం చెరుకుంపాలెం పంచాయతీ వెలగలపాలెం గ్రామంలో జరిగిన జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ యువత సారా గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు. పేకాటలు, కోడిపందాలువంటి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల్లో పోలీసులు ఒక భాగమని అన్నారు. ఇటీవల నిరుద్యోగ గిరిజన మహిళలకు ప్రేరణ అనే కార్యక్రమంలో స్వయం ఉపాధి కల్పనకు పోలీసులు కృషి చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఖాళీ సమయాలను వృదా చేయకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. సారా, గంజాయి తయారు చేయడం, అమ్మడంచ, రవాణా చేయడం వంటి కార్యక్రమాల్లో పట్టుబడితే శిక్ష పడటంతో బాటు కుటుంబాల చిన్నాబిన్నం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ టి.రఘునాధరావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# జెడ్డంగి శివాలయం వద్ద శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ మడేరు వాగు ఒడ్డున ఏకరాతి గృహలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రికి సందర్భంగా జరుగుతున్న ఉత్సవ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు తనిఖీ చేసారు. ఆలయ ప్రాంగణంలో వాహనాలు నిలువుదల చేసే ప్రాంతం, స్నాన ఘట్టాలకు వెళ్ళే రహదారి, నూతనంగా నిర్మిస్తున్న రోప్ వే వంతెన ప్రాంతం, ఆలయం వరకూ పనులను జరుగుతున్న రహదారిని సిఐ చూసారు. ఆలయ చరిత్ర, ఉత్సవాలు, ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలను వివరాలనుసిఐకు గ్రామపెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ వివరించారు. మండలంలో ఉండే వివిధ శివాలయాలను కూడా సిఐ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, ఆలయ కమిటీ శింగిరెడ్డి రామకృష్ణ, కొంగరమురళీకృష్ణ, శింగిరెడ్డి రవి, దొంగర శ్రీనివాస్, గణజాల కాసుబాబు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ విజయసునీతను కలిసిన అల్లూరి సీతారామరాజు యువజన సంఘం

## జిల్లా కలెక్టర్‌కు యువజన సంఘం ఘనంగా సత్కారం

పాడేరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. విజయసునీతను పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో జరుగుతున్న స్పందన కార్య క్రమంలో అల్లూరిసీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపకులు పడాల వీరభద్రరా వు,జాతీయ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు ,పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,కోఆర్డినేటర్ శ్యామల వరలక్ష్మి శుక్రవారం జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి,శాలువాతో సత్కరించి అల్లూరి సీతారామరాజు మెమెంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు ఆర్‌వీఎస్‌రాజు,ప్రధానకార్యదర్శి ప్రకాష్,సభ్యులు నాగేశ్వరరావు ,దొర ,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,కార్యవర్గ సభ్యులు రమణ,తూరు.గోదావరి,పశ్చిమ గోదావరి ,విశా ఖ,విజయనగరం జిల్లాల నుంచి అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 61 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రత్నాలపేట, మంగంపాడు, పాతపేట గ్రామల్లో శుక్రవారం ఫ్యామిలీ డాక్టరు కార్య క్రమం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి డా.నా గార్జున 61 మందికి వైద్యపరీక్షలను చేసారు. మందులను ఇచ్చి ఆరోగ్య జాగ్రత్తలు అవగా హన కల్పించారు. ఎండలు తీవ్రంగా అవుతున్న రీత్యా చిన్నారులు, వృద్ధులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండ సమయంలో అత్యవసరమైతేనే బయటకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున,యంఎల్‌హెచ్‌పి. లక్ష్మణరావు, హెచ్.వి.రమణ, యం.యల్.హెచ్.పి సరస్వతి, 104 డిఇ. యం.శ్రీనివాస్, ఎఎన్‌ఎమ్‌లు సూశరత్నం, రాజులమ్మ, ఆశవర్కర్లు మాదెం వెంకటలక్ష్మి, సుర్ల సోమాలమ్మ, వడుగుల గన్నిక, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొన్నారు. 24 తేదీన వాతంగిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యసేవలను పొందాలన్నారు.

# ప్రపంచంలోనే నంబర్ వన్ సహకార సంస్థగా ఇఫ్కో

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఇండియన్ ఫార్మర్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ ప్రపంచంలోని అగ్రశ్రేణి 300సహకార సంస్థలలో నంబర్ 1 కోఆపరేటివ్ గా మళ్లీ ర్యాంక్ పొందింది. గత సంవత్సరం నుంచి దాని స్థానాన్ని నిలబెట్టుకుంది ర్యాంకింగ్ తలసరి స్థూల దేశీయోత్పత్తి పై టర్నోవర్ నిష్పత్తి పై ఆధారపడి ఉంటుంది. దేశ జిడిపి, ఆర్థిక వృద్ధికి ఇఫ్కో గణనీయంగా దోహదపడుతుందని ఇది సూచిస్తుంది.ఇది ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ ప్రచురించిన 12వ వార్షిక వరల్డ్ కోఆపరేటివ్ మానిటర్ నివేదిక 2023 ఎడిషన్ ప్రకారం దేశ యొక్క సంపదకు సంస్థ యొక్క టర్నోవర్‌ను సంబంధించినది ఇఫ్కో గత ఆర్థిక సంవత్సరంలో 97వ స్థానం నుంచి మొత్తం టర్నోవర్ ర్యాంకింగ్ 72వ స్థానానికి చేరుకుంది ఇఫ్కో దాని 35,500సభ్యుల సహకార సంఘాలు 25వేల పీఏసీఎస్ 52,400మిలకి ఎక్కువ కేంద్రాలతో పాటు ఆత్మనిర్భర్ భారత్, ఆత్మనిర్భర్ కృషి దిశగా పురోగమిస్తోంది ఇఫ్కో గత కొన్ని సంవత్సరాల నుంచి దాని నంబర్ 1 ర్యాంకు ను కొనసాగించింది.

## అల్లూరి యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా

# కొట్టగుల్లి సుబ్బారావు నియామకం

పాడేరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా కొట్టగుల్లి సుబ్బా రావును నియమిస్తూ యువజన సంఘం వ్యవస్థాపకులు పడాల వీరభద్రరావు నియామక ఉత్తర్వులను అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో అల్లూరిసీతా రామరాజు యువజన సంఘం వ్యవస్థాపకులు పడాల వీరభద్రరరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాడిన అల్లూరి జిల్లాలో బ్రిటీష్ సామ్రాజ్యవాధులకు వ్యతిరేకంగా గిరిజనులు 18వ శతాబ్ధం నుండి స్వాతంత్ర్య పోరాటం సాగించారన్నారు.అల్లూరి జిల్లా



రంప,లాగరాయి,అల్లూరి సీతారామరాజు తదితర పితూరీలుగా సాగిన స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనులు 2వేల మంది బ్రిటీష్ వారి తుపాకీ బలై ప్రాణత్యాగం చేసారన్నారు.ఎంతో మంది ద్వీపాంతర వాస యావజ్జీవ జైలు శిక్ష విధించబడి అండమాన్ సెల్యూలర్ జైలులో నిర్బంధించబడ్డారన్నారు. అనాడు స్వతంత్ర్య పోరాటంలో పాల్గొన్న గిరిజన యోధులు గాం గంటం దొర,గాం స్వాతత్ర్యం అనంతరం తొలిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం నుండి పార్లమెంట్ సభ్యులుడా గాంమల్లుదొర,బోనంగి పండుపడాల్,వీరయ్యదొర,కారం తమన్నదొర గిరిజనుల కోసం పోరాడిన గిరిజనేతరుడు ద్వార బంధాల చంద్రయ్య కుటుంబాలు నేటికీ అల్లూరి జిల్లాలో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయనగవేధన వ్యక్తం చేసారు.వారికి ప్రభుత్వం తరుపున ఇళ్ల కేటాయించి ఉపాధి నిమిత్తం కుటుంబాల్లో అర్హత కలిగిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కొంత సొమ్మును ఇవ్వాలని వ్యవస్థాపకులు పడాల వీరభద్రరావు డిమాండ్ చేసారు.స్వతంత్ర్య సమరయోధుడు,గిరిజన యోధుడు అల్లూరి పీతూరి సేనాని గాం గంటందొర మనవడు ఆరోగ్యం క్షీణించడంతో ప్రాజెక్టు అధికారి చొరవతో అయనకు ముందుగా కొయ్యూరు మండలం రాజే ంద్రపాలెం,తర్వాత నర్సీపట్న ం చేర్పించడం జరిగిందన్నారు.మెరుగైన వైద్యం నిమిత్తం అక్కడ నుంచి వివాఖ కెజిహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారన్నారు.15 రోజులైనా ఇంకా కోలుకోకపోవడంతో భయాందోళనతో ఉన్నామన్నారు.బోడిదోర కోలుకోవడానికి దీనిపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత విజ్ఞప్తి చేసినట్టు అల్లూరిసీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపకులు పడాల వీరభద్రరావు కోరారు.అల్లూరి యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నూతనంగా ఎన్నికైన కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ తనను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు వ్యవస్థాపకులు పడాల వీరభద్రరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు సుబ్బారావు తెలియజేసారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు అనంతరం అల్లూరిసీతారామరాజు యువజన సంఘాన్ని అభివృద్ధి చేయనున్నామని ఆయన తెలిపారు.అల్లూరి జిల్లాలో మంచి వ్యూ పాయింట్ల వద్ద అల్లూరి విగ్రహం,గాం గంటందొర,గాం మల్లుదొర తదితరులు స్వతంత్ర్య సమరయోధులు విగ్రహాలను అందరి సహకారంతో ఏర్పాటు చేసేందుకు కృసివ చేయనున్నామని సుబ్బారావు తెలిపారు.ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు ఆర్‌విఎస్‌రాజు,ప్రధానకార్యదర్శి ప్రకాష్,సభ్యులు నాగేశ్వరరావు,దొర,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,కార్యవర్గ సభ్యులు రమణ,తూరు .గోదావరి,పశ్చిమ గోదావరి,విశాఖ,విజయనగరం జిల్లాల నుంచి అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష యాత్ర చేయాలని ఉంది..

## ప్రభుత్వం నాకు అవకాశం కల్పించాలి ; ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన భద్రయ్య విన్నపం

చింతూరు డిశంబర్ 23 ప్రభాతవార్త

గిరిజన ముద్దుబిడ్డ,మారుమూల ఏజెన్సీలోని పల్లెలో పుట్టి ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి చరిత్ర సృష్టించిన దూబి భద్రయ్య తనకు అంతరిక్షయానం చేయాలని ఉందని,అందుకు ఎపి ప్రభుత్వం సహకారం అందిస్తె తాను సిద్దంగా ఉన్నట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాడు.2016 మే 20వే తేదిన ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన భద్రయ్య జన్మనిచ్చిన పల్లె పేరుతో పాటు ఏజెన్సీకి గర్వకారణంగా నిలిచాడు.అయినా గిరిజన యువకుడిని అయిన తనకు అందరిక్ష యానం చేయాలని ఉందని,ఆ అవకాశం ప్రభుత్వం కల్పిస్తె దేశానికి,రాష్ట్రానికి వన్నె తేవటానికి తాను సిద్దంగా ఉన్నట్టు ఆయన ప్రకటించారు.మరి పాలక ప్రభువులు ఏమేరకు స్పందిచి మన్యం ఆణిముత్యానికి అవకాశం కల్పిస్తారో వేచి చూద్దాం.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

## సంతలో యువకుల వినూత్న ప్రచారం

చింతూరు డిశంబర్ 23 ప్రభాతవార్త



ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసి పర్యావరణాన్ని కాపాడుదామని శుక్రవారం ఇడిపల్లి సంతల్లో యువకులు ప్రచారం నిర్వహించారు.పేగ పంచాయితీకి చెందిన యువకులు లిడ్స్ సంస్థతో కల్సి ఈ ప్రచారం నిర్వహించారు.ప్లాస్టిక్ సంచు లు సంతల్లో ,దుకాణాల్లో ప్రజలకు ఇవ్వవద్దని,ప్రతి ఒక్కరు చేతి సంచులు తెచ్చుకోవాలని,అడవికి నిప్పు పెట్ట వద్దని ,ప్లాస్టిక్ వ్యర్దాల వల్ల జలకాలుష్యం,భూమిలో కల్సిపోకపోవటంతో అనేక అనర్దాలు కలుగుతాయని,వాగుల్లో ,వంకల్లో కొట్టుకొచ్చె ప్లాస్టిక్ వ్యర్దాలు సంముద్రాల్లో చేరి అక్కడి జీవుల మనుగడకు ప్రమాదకరంగా మారుతున్నాయని,ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల పశువులు ,మేకలు వాటిని తిని జబ్బులు భారిన పడుతున్నాయని,గ్రామాల్లోకి కవర్లు తీసుకొని రావటం ఆపివేయాలని కోరారు.ఈ కార్యక్రమములో సోడె శ్రీను,గోరం రాఘవ,తోడం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పదివేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకున్న బిర్లా ఒపస్

జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

పరిశ్రమసామర్థ్యానికి 40 శాతం అదనంగా పెయింట్ పరిశ్రమకు అంతరాయం కలిగించడానికి ఆదిత్య బిర్లా గ్రూప్ బిర్లా ఒపస్ 3 సంవత్సరాలలో రూ.10 వేలకోటుల ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకుంది. కుమార్ మంగళం బిర్లా:ఆదిత్య బిర్లాగ్రూప్‌కి నిర్వచించే క్షణం, బిర్లా ఒపస్ ప్రారంభం ఆకాంక్ష భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. బిర్లా ఒపస్ కింద ఉత్పత్తులు ,సేవలను ప్రారంభించనున్నట్టు ఈరోజు ప్రకటించారు. ఇది 3 సంవత్సరాల పూర్తిస్థాయి కార్యకలాపాలలో పదివేల కోట్లు స్థూల ఆదాయాన్ని లక్ష్యంగాచేసుకుంది. ఇది వేగంగా విస్తరిస్తున్న ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రవేశాన్ని సూచిస్తుంది. 80 వేలకోట్ల భారతీయ డెకరేటివ్ పెయింట్‌స మార్కెట్, అపూర్వమైన పదివేలకోట్ల ముందస్తు పెట్టుబడితో బిర్లాఒపస్ వ్యాపారాన్ని గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తుంది. ఆదిత్య బిర్లాగ్రూప్ చైర్మన్ కుమార్ మబంగళం బిర్లా మాట్లాడుతూ భారతేధం నేడు చైతన్యం, ధైర్యం మరియు అంతరాయం కలిగించే ప్రవృత్తితో నిండి ఉంది.ఈ ఈ భారతదేశం మా పెయింట్స్ వెంచర్ బిర్లా ఒపస్‌లో ప్రతిబింబిస్తుంది.బిర్లా ఒపస్, పెయింట్ పరిశ్రమలు ప్రస్తుత సామర్థ్యానికి 40 శాతం అదనంగామార్చడానికి సిద్దంగా ఉంది. ఆదిత ్య బిర్లా గ్రూప్‌చైర్మన్ బిర్లా ఒపస్ బ్రాండ్‌లోగోను కూడా ఆవిష్కరించారు. బిర్లా ఒపస్ అనేపేరు ఆదిత్య బిర్లాబ్రాండ్‌కు ఆధారమైన నమ్మకాన్ని కలిగి ఉంది. ఒపస్ వ్యకిత్వాన్ని సూచిస్తుంది. ఒపస్ అనేపదం లాటిన్ పదభంధం మాగ్నమ్ ఒపస్ నుండి ఉద్భవించింది. ఇది ఒక గొప్ప కళాకృతిని సూచిస్తుంది.

# వచ్చేనెల 1న కూనవరం- రుద్రంకోటల


## మధ్య గోదావరి రేవు పాట

కూనవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవాం

2024-25 సంవత్సరానికి సంబంధించి కూనవరం- రుద్రంకోటల మధ్య నున్న గోదావరి రేవు పాట మార్చి 1వ తేదీన స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు గ్రామకార్యదర్శి సురేష్ తెలిపారు. పాటలో పాల్గొనదలచిన వారు లక్ష రూపాయల ధరావత్తు చెల్లించడంతో పాటు 5లక్షల సాల్వెన్సు ఉండాలని అన్నారు. వేలంలో గిరిజన అభ్యర్థులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఫెర్రి వేలం కాలపరిమితి 1-4-2024 నుండి 31-3-2025 వరకు మాత్రమేనని అన్నారు. వేలం పాట ఖరారైన హెచ్చు పాటదారుడు 24 గంటలలో పాట సొమ్ములో 50శాతం చెల్లించాలని అన్నారు. వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవచ్చునని వివరించారు.

# లలితాదేవికి బంగారపు చీర అలంకరణ

జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



శ్రీలలితాపీటం 75 వార్షికోత్సవం సందర్బ ంగా లలితా దేవి అమ్మవారికి 2 కిలోల బంగారంతో చీర చేయించారు. కుర్తాళం పీఠాధి పతి జగద్గురు సిద్దేశ్వరానంద భారతీమహాస్వామి చేతుల మీదుగా బంగారుచీరను ఆవిష్కరించి, అ్మవారికి అలంకరించారు .బక్తులు, దాతల సహకా రంతో అమ్మవారికి బంగారుచీర చేయించినట్టు పీఠం మేనేజర్ మన్నవ కృషణసేన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భశక్తి పీఠాధీశ్వరి మాతా రామ్యానంద భారతిస్వామిని, కుర్తాళం పురోహితులు మాచవోలు రమేస్‌శర్మ ,చిట్టిబాబు పాల్గొన్నారు. ఘనంగా లలితాకామేశ్వరుల కళ్యాణం. .అమృతోత్సవాల్లో భాగంగా గురువారంసాయంత్రం పీఠ్యాదిపతి సిద్దేశ్వం నంద భారతీ మహాసా ్వమి పర్యవేక్షణలో కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.కుర్తాళం పురోహితులు మాచవోలు రమేష్‌శర్మ వేద మంత్రాల మధ్య లలితా కామేశ్వరులు ఉత్స వ విగ్రహాలకు శాస్త్రోక్తంగాకళ్యా ణంచేసారు.లలితా కామేవ్వరుల విహ్రాలను పట్టువస్త్రాలు,ఆభరణాలతో అలంకరించారు.ముందుగా లలితాకామేశ్వరులకు పంచామృతాభిషేకం, సగంధ ద్రవ్యాభిషేకం,ప్రత్యేక పూజలు చేసారు.భక్తులుపెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికళ్యాణం తిలకించారు.అనంతరం తీర్థప్రసాదాలు తలంబ్రాలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో శక్తి పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతిస్వామిని, పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ పాల్గొన్నారు.

# హరిత పెట్టుబడులకు అపార అవకాశాలు

## గీతం బిజినెస్ స్కూల్ సదస్సులో నిపుణులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



కోవిడ్ మహమ్మారి అనంతరం ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి సుస్థిర అభివృద్ధికి హరిత టెక్నాలజీలకు ప్రాధాన్యత పెరిగిందని ముఖ్యంగా హరిత పెట్టుబడులకు ఆపార అవకాశాలు ఏర్పడుతున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో సుస్థిర ఆర్థిక ప్రగతిపై ఫిన్ పోజియం 1.0 పేరిట శుక్రవారం జరిగిన సదస్సులో ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని ప్రారంబించిన ఇండస్ట్రీయల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఈమందివ శంకరరావు మాట్లాడుతూ ప్రస్తుత వాణిజ్య రంగంలో హరిత సాంకేతిక పరిజ్ఞానానికి సంప్రదాయేతర ఇందన వనరుల ఉత్పాదక రంగంలో పెట్టుబడులు ప్రోత్సా హకరంగా ఉన్నాయన్నారు.గ్రీన్ బాండ్ ,కార్బన్ ట్రేడింగ్‌లకు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా కేంద్రప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో రూ.11.11లక్షల కోట్ల రూపాయలు హరిత ఆర్థిక కార్యకలాపాలకు కేటాయంచిందన్నారు. దేశీయ కంపెనీలు సహితం దీర్ఘకాలిక లక్ష్యాల కోసం ఐఎస్‌ఓ ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాయని తెలిపారు.గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా పి పప్పు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫైనాన్స్ విభాగం అధిపతి ప్రొ. షీలా మాట్లాడుతూ పర్యావరణ హితంగా వ్యాపార అభివృద్ధి చేయడానికి హరిత పెట్టుబడులు దోహదపడతాయని తెలిపారు. సహజ వనరులను కాపాడుకుంటూ ఆర్థిక నిపుణులు రాజేష్‌సింగ్ కృష్ణకిషోర్ ఎస్ భార్గవ ,వేదుల శ్రీధర్,వివిఆర్ రవీంద్ర ఎమ్ విజయ్‌కిట్టు ఎస్ శివకుమార్,ఎస్ఎస్ శశిరేఖ ఎస్ అదిత్యకుమార్,పాల్గొని ప్రసంగించారు కార్యక్రమానికి కోఆర్డినేటర్‌లుగా కె మధుకిషోర్ డాక్టర్ సిద్ధార్థ వ్యవహరించారు.అవసరాలకు తగిన విధంగా 13అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగ శాలలు నెలకొల్పుతోందని తెలిపారు.

# నా రాజకీయ ఎదుగుదలకి కారణం రాంపురం ప్రజలు

## ఎందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్ వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




ఈరోజు నేను శాషనసభ్యునిగా ఈ స్థాయి కి వచ్చాను అంటే దానికి కారణం రాంపుర ప్రజలు అని 2006 గ్రామ సర్పంచ్‌కి ఏకగ్రీవంగా ఎన్నుకొని నా రాజకీయ ఎదుగుదలకు కారణం గ్రామ ప్రజలు అని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి ఆదీప్‌రాజ్ అన్నారు.నేడు ఏదైతే సంక్షేమ పథకాలు ఇస్తున్నామో దానికి కారణం నేటి వైసీపీ ప్రభుత్వం అని కొనియాడారు.గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాము.ఇక్కడ వ్యావసాయం మీద ఆదారపడిన కుటుంబాలు ఈ గ్రామాలు ఉన్నాయని తెలిపారు. రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.వైద్య సేవలు విస్తృతంగా అందించే నేపథ్యంలో వెలనెస్‌సెంటర్ (వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్) లు ప్రారంభిం చామని 45లక్షల80వేల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జలజీవన్ మిషన్ ద్వారా శ్రీరామపురం లో 43లక్షల రూపాయలతో కుళాయిలు ఏర్పాటు. ప్రతి ఇంటికి కుళాయిలు ఇవ్వాలని ఉద్దేశ్యంతో ఒక ట్యాంకును నిరి ్మంచడానికి శంకుస్థాపన జరిగిందన్నారు. మళ్లీ వచ్చే రోజులలో మీ ఆశీస్సులు మా మీద వుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కంబాలజోగులు బలపరిచిన వారికి పూర్తి మద్దతు

జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

విశాఖపట్నం,అనకాపల్లి ఉమ్మడిజిల్లా అనకాపల్లి పార్లమెంట్‌కు సంబంధించిన ఒక సెగ్మెం ట్ పాయకరావుపేట,ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం వైఎస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ పరిశీలకులుగా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగుల నియామకం హర్షించదగ్గ విషయమన్నారు.గత23 నెలలుగా వస్త్రింగా పాయకరావుపేట ,ఎస్సీ నియోజకవర్గంలో అన్ని మండలాలు,అక్కడ పార్టీ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తు న్నారు.కంబాల జోగులలు బలపరిచిన వైఎస్సార్సీపి అభ్యర్థిత్వాన్ని ఎవరైనా ఆ అభ్యర్థిని బలపరుస్తామని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్సీపి ఆవిర్భవించిందన్నారు.రానున్న ఎన్నికల్లో విజ్ఞతతో వైఎస్సార్సీపికి ఓటు వేసిఅభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# గొల్లబాబురావుకు పలువురు న్యాయవాదుల శుభాకాంక్షలు

జగదాంబ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావుకు రాజ్యసభ సభ్యులు (పార్లమెంట్) గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి దళితులు,దళితేతరులు కృతజ్ఞ తలు తెలుపుతూ విశాఖనగరానికి గొల్ల బాబు రావు శుక్రవారం విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్ కుమార్,ఇతర న్యాయవాదులు సీతమ్మదారలో గల ఆయన నివాసంలో కలిసి దుశ్శాలువ,పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్ కుమార్,వాగుపల్లి చిన్నారావు,వడిశెల కిరణ్,కార్పొరేటర్,న్యాయవాది కెవిఎన్ శశికళ,విశాఖ బార్‌కౌన్సిల్ కార్యదర్శిపైలా శ్రీనివాసరావు హైకోర్టు, జిల్లా న్యాయవాది సనపల ఎంఎం కృష్ణ పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంచే చిత్రం ఆపరేషన్ వాలెంటైన్

## ఎయిర్ ఫోర్స్ బ్యాక్ డ్రాప్ సినిమా, మార్చి 1న విడుదల మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా మిస్ వరల్డ్ బాలీవుడ్ నటి మానుసి చిల్లర్ హీరోయిన్ గా శక్తి ప్రతాప్ సింగ్ థ్రిల్లర్ సినిమా ఆపరేషన్ వాలెంటైన్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ శుక్రవారం బీచ్ రోడ్డు లో గల పార్క్ హోటల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. హీరో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన విడుదల అవుతుంది అని పేర్కొన్నారు. విజ యవాడ, విశాఖ నగరాల్లో చిత్ర ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం 2019ఫిబ్రవరి లో పల్వామ ఘటన లో సిఆర్‌పిఎఫ్ చెవాన్లు మరణించడం కోవర్ట్ ఆఫరేషన్ సక్సెస్ తెర కెక్కించాము అన్నారు. వార్ వెనుక వున్న నిజమైన కథ సిఆర్‌పిఎఫ్ జవాలన్లు మృత్యవాత పడటం కథ కథనంతో రూపొందిన చిత్రం అని ఆయన వివరించారు.ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొత్త బ్యాక్ డ్రాప్ కథతో సైనికుల త్యాగం ప్రజలకు తెలిసేలా తీసిన ఈ సినిమా తెలుగ హిం దీ, భాషల్లో విడుదల అవుతుందన్నారు. బాల కోట స్థావరాల మీద దాడులు చిత్రంలో చూపిం చాము అని వివరించారు. ఇది బాయో పిక్ కాదు ఇటువంటి సినిమా తీయడం సంతోకరం అన్నారు మంచి సినిమా తీయాలి అన్న సంకల్పంతో ఈ తీసాము అన్నారు. దర్శకులు తీసిని తొలి సినిమా ఇదే అన్నారు. గత ఏడాదే మహిళలు కూడా ఫైలట్ గా రంగ ప్రవేశం చేసిన నేపథ్యంలో హీరోయిన్ పాత్ర కీలకంగా వుండేలా దర్శకుడు తీర్చిదిద్దారు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆర్మీలో సైనికులు కష్టం ప్రతిబింబించేలా ఈ సినిమా వుంటుంద అని స్పష్టం చేశారు.వాలంటైన్స్ డే రోజున జరిగిన ఘటన నేపథ్యంలో జరిగిన కథతో తీసిన ఈ సినిమా యువతలో తప్పకుండా దేశభక్తి పెంచుతుంది ఈ సినిమా ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్న నమ్మకంతో వున్నాము అని ముగించారు.

# 21 ఏళ్ళ రైతుని చంపింది బిజేపీ ప్రభుత్వమే

## ఏఐటియూసీ, సీఐటీయూ నేతలు

విశాఖసిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



ఖనౌరీ,శంభు సరిహద్దులలో హర్యానా పోలీసులు,కేంద్ర బలగాలు,రైతులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంపై దాడి చేసి అతి క్రూరంగా 21 ఏళ్ళరైతు శుభకరన్ సింగ్ ను పొట్టనపెట్టుకోవడానికి ఏఐటియూసీ, సిఐటియూ నేతలు ఖండించారు. ఢిల్లీ చలో ఉద్యమంలో మృతి చెందిన శుభకరణ్‌సింగ్ సంగీభవంగా బీజేపీ , హర్యానా పోలీసుల తిరును విమర్శిస్తూ శుక్రవారం జీవిఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో నిరసన చేట్టారు. ఈ సందర్భంగా ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌జె.అచ్చుతరావు, సీఐటియూ జిల్ల కార్యదర్శి జగ్గునాయుడు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగబద్ధంగా తమ హక్కులు సాధించుకొనుటకు చేపట్టిన పాదయాత్రలో బిజేపీ నియంతృత్వ పాలనకి బలైపోయిన మొదటి ప్రాణం శుభకరన్ సింగ్ అని అన్నారు. ఈ పాదయాత్రను అడ్డుకోవడానికి బిజేపీ పన్నిన పన్నాగంలో చాలా మంది గాయాలపాలయ్యారన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జీలు, రబ్బర్‌బుల్లెట్లు, టియర్‌గ్యాస్ షెల్స్‌తో సహా మితిమీరిన బలప్రయోగం చేశారని విమర్శించారు. ఇలా ఉక్కుపాదంలో సామాన్యుల హక్కులని కాలరాస్తున్న బిజేపీ ప్రభుత్వపు రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక కార్యకలాపలని పూర్తిగా తిప్పి కొట్టి దేశ ప్రజలంతా ఏకం అయ్యి నిరంకుశ బిజేపీ ప్రభుత్వాన్ని గద్ద దించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటీయూసి జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ రావు, సిఐటీయూ నేత కృష్ణారావు, ఏఐటియూసి నేతలు మన్మధరావు, ఎస్కెరెహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ , పడాల గోవింద్,నాగభూషణం, రాజబాబు తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సికిల్ సెల్ అనీమియా పరీక్షలు



అరకులోయ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సికిల్ అనీమియా పరీక్షలు నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన అజీజ్ డయాగ్నసిస్ ల్యాబ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు బ్లడ్ శాంపిల్స్ సేకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ తెలిపారు.ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగరాజు, వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ల్యాబ్ టెక్నీషియన్ పి.గణేష్ వి.రాజారామ్ కే.సంతోష్ పార్థసారథి అధ్యాపకులు పాల్గొన్నారు.

## లిట్టిగుడ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించండి : సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర



అరకులోయ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పేదలబుడు పంచాయితీ పరిధిలోకి వచ్చే లిట్టిగుడ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆ గ్రామానికి చెందిన గిరిజనులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. రోడ్డు సమస్య పరిష్కారం కోరుతూ లిట్టిగుడ గ్రామం నుండి మండల కేంద్రం వరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. దీనికి ఎంపీడీవో స్పందిస్తూ రోడ్డు ప్రస్తుత పరిస్థితి నీ తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడ నుండి లిట్టిగుడ గ్రామస్తులు పెదలబుడు పంచాయితీ కార్యాలయంకు చేరుకొని కార్యాలయంలో ముట్టడించారు. అయితే కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ లిట్టిగుడ గ్రామానికి రోడ్డు మంజూరు అయ్యిందని, రోడ్డు మట్టి పనులల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఎత్తు చేయించడం జరిగిందని, అయితే నేటి వరకు రోడ్డు సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న లిట్టిగుడ గ్రామాన్ని అభివృద్ధి చేయకపోతే, మారుమూల గ్రామంను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని వారు ప్రశ్నించారు. అరకులోయ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల అభివృద్ధి కోసం లిట్టిగుడ గ్రామస్తుల భూములు పూర్తిగా కోల్పోయి తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. గ్రామం నేటి వరకు అభివృద్ధి కాలేదన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం దత్తత పేరుతో గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి జరుగుతాయని మాయమాటలు చెప్పిందని, లిట్టిగుడ గ్రామానికి నాయకులు అన్యాయం చేశారని వాపోయారు. అలాగే ప్రస్తుతం ఉన్న వైసిపి పార్టీ కూడా కేవలం ప్రచారానికి పరిమితం అయిందన్నారు. నేటి వరకు ఒక్క రూపాయి కూడా తమ గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టలేదన్నారు. వర్షాకాలంలో తమ గ్రామ కష్టాలు మరింత రెట్టింపు అవుతున్నాయని చెప్పారు. తక్షణమే పాలకులు, సంబంధిత అధికారులు చొరవ చేసుకొని లిట్టిగుడ గ్రామానికి తారు రోడ్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కె రమేష్, కె.లక్ష్మణ్, కే.పురుషోత్తం, కే.కృష్ణ, రామన్న, సింహాద్రి, లైబన్, పూర్ణ, గోపి, హరీష్, రాజు, భగవాన్, కె.దొసుర, జమున, కుమారి, లలిత, భవాని, జానకి, చంప, ప్రియాంక, తుల, మాధురి, కంసుల సుశీల, గులాబీ, సొయిత, భగవాన్, చట్టు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయకు చేరుకున్న డిజెపి ప్రజా చైతన్యయాత్ర



అరకులోయ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

దండకారణ్య భూభాగంలో ప్రజలే నా పార్టీ ప్రజలే నా అధిష్టానం అనే నినాదంతో దండకారణ్య జనతా పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం అరకులోయకు చేరుకుంది. రానున్న లోక్ సభ అసెంబ్లీ పార్లమెంట్ స్థానాలలో పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన డిజెపి గిరిజన సమస్యలపై దండకారణ్య భూభాగంలో ప్రజా చైతన్యయాత్రను చేపట్టింది. ఆ పార్టీ వ్యవస్థాపకులు, డిజెపి అరకు అసెంబ్లీ అభ్యర్థి చెండా ఏలియా ఆధ్వర్యంలో అరకులోయకు చేరుకున్న ప్రజా చైతన్య యాత్ర ఇక్కడి 14 పంచాయితీల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల్లో మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా దండకారణ్య జనతా పార్టీ వ్యవస్థాపకులు, అరకు అసెంబ్లీ అభ్యర్థి చెండా ఏలియా విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం కనుచూపులో కూడా కనబడడం లేదని, ఆదివాసీల ఆత్మగౌరవం బూర్జువా రాజకీయ పార్టీల చేతిలో పెనికి వేయ బడుతుందని, అందుకే దండకారణ్య జనతా పార్టీ (డిజెపి) ఆవిర్భవించినట్లు తెలిపారు. దండకారణ్య జనతా పార్టీ విధి విధానాలు, వాటి అజెండా, వీటిని అన్నింటినీ కూడా దండకారణ్య ప్రాంతంలో దండకారణ్య ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశ్యముతో ఈనెల 19వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ దండకారణ్య రీజియన్ లో ప్రభుత్వ అనుమతితో ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్ తో పాటు ఒడిశా, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా కొనసాగుతుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ముంచింగ్ పుట్ పెదబయలు, హుకుంపేట, డుంబ్రిగుడ మండలాల్లో యాత్ర కొనసాగిందన్నారు. అరకులోయ మండలంలో 14 పంచాయితీల పరిధిలో మూడు రోజులపాటు తమ ప్రజా చైతన్యయాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు. డిజెపికి అన్ని ప్రాంతాల్లో ఆదరణ లభిస్తుందన్నారు. కాగా గిరిజన గ్రామాల్లో ప్రభుత్వాలు కనీసం మౌలిక వసతులను కూడా కల్పించలేదని పేర్కొన్నారు. దండకారణ్య జనతా పార్టీ ఆదివాసీలకు దండకారణ్య స్వయం పాలన ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతుందని, అలాగే రద్దు కాబడిన జీవో నెం.3కు దీటైన జీవోలను తీసుకురావడానికి కృషి చేస్తుందని, ఆదివాసీల హక్కులు, చట్టాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా పోరాడుతుందని, ఆదివాసీలు పండిస్తున్న అన్ని ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించుటకు అనునిత్యం కృషి చేస్తుందని, విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. అదే విధంగా ఆదివాసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా డిజెపి పోరాడుతుందని ఈ స్పష్టం చేశారు. ఆదివాసీల సమస్యలపై నిరంతరం పోరాడే దండకారణ్య జనతా పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిజెపి రాష్ట్ర అధ్యక్షులు పెనుమల రంజిత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్ని జాన్‌బాబు, జిల్లా అధ్యక్షులు కిముడు వెంకటరాజు, మండల నాయకులు బాబురావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపోరు-2 యాత్ర



చోడవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ చోడవరం మండలంలో రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు ప్రజాపోరు 2 యాత్రలో భాగంగా చోడవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దేశప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన స్టేట్ మీడియా పెనలిస్ట్ ఉత్తర శ్రీరామమూర్తి నియోజకవర్గ కన్వీనర్ కండర్ప రమణమూర్తి మండల అధ్యక్షులు బుద్ద అమరనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్ష తప్పదు



చోడవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కొత్తగా వ్యాపార సంస్థలు కానీ మరే ఇతర వ్యక్తులు కానీ బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్ష తప్పదని చోడవరం కార్మిక శాఖ సహాయ సంక్షేమ అధికారి పి సూర్యనారాయణ హెచ్చరించారు. గురు శుక్రవారాల్లో ఆయన చోడవరంలో పలు వ్యాపార సంస్థలను తనిఖీ చేసి అక్కడ 18 ఏళ్లలోపు బాల కార్మికులను ఉన్నారో లేదో అని విషయంపై పరిశీలన జరిపారు. అట్టి వారిపై కేసు నమోదు చేసి జీతాలు వ్యత్యాసాలను గమనించి వాటిని చెల్లించాల్సిన బకాయిలను అందజేయించారు. ఈ సందర్భంగా ఒక మిఠాయి దుకాణంలో పనిచేస్తున్న బాల కార్మికులకు రూ.13680లను డీడీ రూపంలో అందజేశారు. అలాగే మరో 8 మంది కార్మికులకు రూ.48,393 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని హెచ్చరించారు.

## టీడీపీ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా బీలా స్రవంతి



మునగపాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధికారప్రతినిధిగా మునగపాక గ్రామానికి చెందిన బీలా స్రవంతి లక్ష్మణరావుని నియమించినట్లు యలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావుకి అనకాపల్లి జిల్లా పార్టీ స్రవంతి లక్ష్మణరావు పేరుని ప్రతి పాదన చెయ్యడం జరిగిందని రాష్ట్ర టీడీపీ ఆమోదం పొందిన తరువాత ప్రకటించడం జరిగిందని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలో ఎస్సీల ఓట్లు అధికంగా ఉన్నాయని, అందులోనూ ఎస్సీలలో సమర్థవంతమైన మహిళా నాయకులు అవసరం పార్టీకి ఉన్నందున విద్యావంతులు, సామర్థ్యం, సమర్థత కలిగిన స్రవంతి లక్ష్మణరావుని నియమించడం జరిగిందని నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా టీడీపీ నాయకులు అందరి ఆమోదంతో నియమించిన ఈ జిల్లా కమిటీలో స్థానం లభించిందని, జిల్లా టీడీపీ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, లాలం భవాని భాస్కర రావుకి, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావుకి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్‌కి, రాష్ట్ర నాయకులు దాడి మునిలి అప్పారావు, భీమర శెట్టి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొక్కా నాగభూషణం, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి మంజుకి, కడియం అనంత తదితరులకు బీలా స్రవంతి లక్ష్మణ్ రావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

### స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 1974 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

## గర్ల్స్ టాయిలెట్ రూమ్ కొరకు వితరణ



చోడవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న 1974 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు కళాశాల గర్ల్స్ టాయిలెట్ కొరకు రూ. 1,24,000లను డొనేషన్‌గా చేసి ఉన్నారు. ఈ నగదును చెక్కు రూపంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధాకృష్ణ, అధ్యాపకుల సమక్షంలో వారికి చెక్కు రూపంలో అందజేసి ఉన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అబ్బాయిల కంటే ఎక్కువ మంది ఉన్నారని వారు టాయిలెట్ల కొరకు ఇబ్బంది పడుతున్నారని ప్రిన్సిపాల్ అధ్యాపకులు తెలిపారు. పూర్వ విద్యార్థుల్లో ముఖ్య నాయకులైన ఈర్లి శ్రీరామ్మూర్తి, సుబ్రహ్మణ్యం, డా.దుర్గాప్రసాద్ విద్యార్థులకు అవసరమైన వెయిటింగ్ రూములు కూడా సదుపాయాలు కలుగ చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ తోడుంటామని సుబ్రమణ్యం, డా.దుర్గాప్రసాద్, మిగతా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధాకృష్ణ మాట్లాడుతూ కళాశాలకు పూర్వ విద్యార్థులు ఈ విధంగా సహాయం చేయడం ఎంతో ఆనందదాయకమని అలాగే ఎల్లప్పుడూ తోడ్పాటు అందించాలని వారిని విజ్ఞప్తి చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని కో-ఆర్డినేటర్ జి.నారాయణమూర్తి, సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రఫుద్దీన్, సుధీర్ వి.అప్పలనాయుడు, టి.రాధాకృష్ణ, ఏ కృష్ణారావు, డా.లక్ష్మీ మంగమ్మ, ఐవి సత్యవతి, ఎన్ఎస్ఎస్పీవోస్ డా.రత్నభారతి, బిచ్చమ్మ, డి.మాల్యాద్రి, డా.సూర్యవతి, డా.జ్యోతి, జి.వెంకటేష్, రామలక్ష్మి, సరస్వతి, పిడి మూర్తి తాతారావు, శ్రీనివాసరావు, కోమల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### 66 బాటిల్స్, ఆరు లీటర్ బాటిల్స్ స్వాధీనం : మునగపాక ఎస్సై ప్రసాదరావు



మునగపాక,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలో మల్లవరం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒకరిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుండి 66 క్వార్టర్ బాటిల్స్, ఆరు లీటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని మునగపాక ఎస్సై ప్రసాదరావు తెలిపారు. అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై పోలీసుల నిఘా వేశామని, ఎవరైనా అక్రమాలకు పాల్పడి అక్రమ మద్యం అమ్మితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై ప్రసాదరావు హెచ్చరించారు.

## సేవకు మారు పేరు సత్య నారాయణమ్మ

### పార్టీలకతీతంగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నియోజకవర్గం స్థాయిలో పలు సేవా కార్యక్రమాలు -ప్రజాప్రతినిధిగా రాణిస్తే మరెన్నో సేవలు



ఎటపాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

సేవకు మారుపేరు మనవనీయతకు మరో పేరే సత్య నారాయణమ్మ. సాటి మనిషికి సహాయం చేసే మంచి మనస్సు ఉన్న మనిషి ఎంతో మందికి ఉచితంగా వైద్య సేవలను తన స్వంత ఖర్చులతో వైద్య సేవలు అందిస్తూ పలువురుకు ఆదర్శంగా నిలుస్తూ సేవకు పర్యపదంగా మారారు. అనేక గిరిజన యువతి యువకులకు వారి అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. యువతకు క్రీడల్లో రాణించి అని క్రీడా సామగ్రిని పలు గ్రామాల్లో యువకులకు అందించారు. ఎవరి సమస్య వచ్చిన తాను ముందుడి నేను ఉన్నాను అంటూ ఎన్నో సేవలు అందిస్తున్నారు. ఆమె ఎవరో కాదు అల్లూరి సీతారామరాజు గంగవరం మండలానికి చెందిన వీర వెంకట సత్య నారాయణమ్మ. తన సేవలను ఒక్క గంగవరం గ్రామానికే కాకుండా నియోజకవర్గం అంత తన సేవలు అందిస్తున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తన సొంత ఖర్చులు తో వైద్య సేవలు అందిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటున్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయంలోకి అడుగుపెట్టారు. భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకొని అంచెలంచెలుగా ఎదుగుతూ ఈరోజు పార్టీలో కీలక నాయకురాలిగా తన ముద్రను వేశారు. రంపచోడవరం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సత్యనారాయణమ్మకు టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని నియోజకవర్గ ప్రజలు విశ్వసం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పార్టీ గెలుపుకు కృషి చేస్తామని కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీలో కింది స్థాయి కార్యకర్తను సైతం గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవగలిగే నాయకురాలు సత్యనారాయణమ్మ, బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇస్తే గెలుపు తధ్యమన్నారు.

## జనసేన చేరిన 25 వైసీపీ కుటుంబాలు



గొలుగొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలో చీడిగుమ్మల పంచాయితీ ఎస్సి సామాజిక వర్గానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి జనసేన మండల ప్రధాన కార్యదర్శి మంజేటి గిరిధర్ ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. నర్సీపట్నం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నచ్చక జనసేన పార్టీలో వలసలు పెరిగాయి అన్నారు. వైసీపీ ఈ నాలుగున్నరేళ్లలో దౌర్జన్యాలు, ఆరాచక పాలన సాగిస్తుందని ప్రశ్నించే వారిని అణచివేసే ధోరణి అవలంభిస్తుందన్నారు. జనసేన నాయకులను అనగతొక్కేతే అంత పైకి లేస్తామని, ప్రజాఉద్యమాల్లో అందరి కంటే ముందుఉంటమాని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్‌తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠిన చర్యలు తీసుకోవాలి



నర్సీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. సీఎం సిద్ధం సభలో ఓ పత్రిక ఫొటోగ్రాఫర్‌పై, ఓ మీడియా కార్యాలయాలపై దాడికి పాల్పడటం అమానుషమన్నారు. ఇటువంటి చర్యలతో రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని, వారి హక్కులు కాలరాసినట్లు అవుతుందన్నారు. దీనిపై ప్రభుత్వం బాధ్యత వహించాలని దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 24న గిరి ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయాలి



నర్సీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఈ నెల 24న బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం నుంచి గిరి ప్రదర్శన కార్యక్రమం జరగనుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం ఎంతో పేరుగాంచిందని, ప్రతీ ఏటా వేలాదిగా భక్తులు వస్తుంటారన్నారు. పెద్దల కోరిక మేరకు గిరి ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24న ఉదయం 8గం.కు ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు, ఆలయ చైర్మన్ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం పరిశీలన



నర్సీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ డా. హేమంత్ ఈ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం వైద్యులకు పలు సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.శ్రావణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సహకారంతో మెరుగైన అభివృద్ధి : మేయర్ గొలగాని హరివెంకట కుమారి



గాజువాక,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త

ప్రజా సహకారం ఉన్నప్పుడే అభివృద్ధి అన్నది ఆశించిన స్థాయిలో జరుగుతుంది అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. గాజువాక 65వ వార్డు, బీసీ రోడ్డు, భానోజితోట వద్ద సుమారు రూ.33 లక్షల వ్యయంతో చేపట్టనున్న కల్వర్టులు,కాలువల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ పాలక వర్గం ఏర్పాటయ్యాక ఆయా వార్డుల్లో ప్రధాన సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గాజువాక నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో పనులు చేపట్టామని తెలిపారు. వార్డులోని రాజీవ్ ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులకు ఆరు కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఉరుకూటి రామచంద్రరావు, వార్డ్ కార్పొరేటర్ బి ఎన్ పాత్రుడు, జోనల్ డీఈ అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

## రైతులపై దాడి చేస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని సాగనంపాలి



నర్సీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఢిల్లీ రైతాంగ పోరాటంపై పోలీసు కాల్పులకు పాల్పడిన బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. ఈ మేరకు శుక్రవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబ్, హర్యానా సరిహద్దులో కాల్పులు జరిపి యువ రైతు శుభకరణీసింగను బిజెపి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కావాలని కోరడమే నేరమన్నట్లు హర్యానా ప్రభుత్వం రైతు ఉద్యమంపై ఉక్కుపాదం మోపడాన్ని రైతులు, కూలీలు పెద్ద ఎత్తున నిరసన తెలపాలన్నారు. ఆ రైతులను శత్రువుల్లా చూసి, వారిని అడ్డుకోవడానికి అడుగడుగునా సిమెంటు బారికేడ్లు, ఇము ముళ్ల కంచెలు పెట్టిందన్నారు. చాచో దేవో తేల్చుకుంటామని, కనీస మద్దతు ధర చట్టం తెచ్చే వరకు పోరాటం సాగిస్తామంటూ రైతులు ఈ బారి కేడ్లను కంచెలను తోసుకుని ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నం చేయగా హర్యానా పోలీసులు రబ్బర్ బులెట్లు, టియర్ గ్యాస్ ఫిరంగులతో తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారన్నారు. దీంతో 21 ఏళ్ల యువకుడు చనిపోగా 25 మంది రైతులు గాయాలయ్యాయని తెలిపారు. హర్యానా పోలీసుల పిల్చిన రబ్బర్ బులెట్లు తలకు తగలడంతో పంజాబ్లోని భటిండా జిల్లా బాలాక్ గ్రామానికి చెందిన యువ రైతు శుభకరణ్ సింగ్ చేసిపోయాడని తెలిపారు. రబ్బర్ బులెట్లతో తీవ్రంగా గాయపడిన రైతులను ఆసుపత్రికి తరలించారని హర్యానా పంజాబ్ సరిహద్దుల్లోని ఖనూరి వద్ద ఈ ఘాతుకం జరిగిందన్నారు. హర్యానా ప్రభుత్వ దాష్టీకానికి ఇంతకు ముందు ఇద్దరు రైతులు గుండె ఆగి చనిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శంభు సరిహద్దులో రైతులపై బాష్ప వాయువులతో విరుచుకుపడిన పోలీసులు దాడి చేసి ఓ రైతు నిండు ప్రాణాన్ని బలిగొన్నారని, రైతుల పట్ల మోడీ ప్రభుత్వ దుర్మార్గానికి ఇదొక నిదర్శమన్నారు. పంజాబ్ నుంచి ఢిల్లీ వైపు వెళ్తున్న రైతులను శత్రం సైనికుల్లా చూడడం హర్యానాలో బిజెపి ప్రభుత్వానికి చెల్లిందని ఇటువంటి పాలకులను ఇంటికి పంపించాలని కోరారు. రైతులకు అద్దెకు ఇచ్చిన జెసిబి, ప్రొక్లెయినర్స్ యాజమానులపై హర్యానా షోలీసులు బెదిరింపులకు దిగారన్నారు. రైతుల వద్ద నుంచి జేసిది, ప్రొక్లెయినర్స్ వెనక్కి తీసుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారని, ఇది అత్యంత దుర్మామన్నారు. పోలీసుల దాడిలో రైతు శుభ కరణ్ సింగ్ పట్ల దిగ్భ్రాంతిస్ వ్యక్తం చేశారు. రైతులు సమస్యలు పరిష్కరించలేని కేంద్రం ప్రభుత్వం మద్దతు ధర అడిగిన రైతులపై దాడి చేసి చంపడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ ఘటనను ప్రజా స్వామ్యవాదులు, మేదావులు ఖండించాలని కోరారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్య దర్శివర్గ సమ్యులు కామిరెడ్డి లక్ష్మి వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, రైతు సంఘం నాయకులు జి. గురుబాబు, మేకా సత్యానారాయణ, ఎం.రాజాబాబు, ఎన్.శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.


## మున్సిపల్ కార్మికుడికి రూ.10వేలు ఆర్థిక సాయం



నర్సీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికుడు ముత్యాల అప్పారావు కేన్సర్ ఆపరేషన్ చేయించుకున్నాడు. దీంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నర్సపట్నం కమిటీ 10వేలు అర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, యూనియన్ ప్రెసిడెంట్ బొర్రా శ్రీనివాసరావు, అర్జమ్మ, చిన్న పాల్గొన్నారు.

## జోన్ -2 డిసిపి మోకా సత్తిబాబుకు అభినందనలు తెలిపిన తిలక్



గాజువాక, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త

జోన్-2 డిసిపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మోకా సత్తిబాబును ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్, ఎంవిఎస్‌జి తిలక్ కలసి శాలువ కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికలు నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి డీసీపీగా సత్తిబాబును నియమించడం పట్ల అంతటా హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ సమర్థుడైన అధికారిగా గుర్తింపు పొందిన మోక సత్తిబాబును డీసీపీగా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావం, నిబద్ధత పనిచేసి ప్రజల ఆధారభిమానాలు పొందుతారని కొనియాడారు.

## యువజన అలవాట్లపై సర్వే



గాజువాక, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త

యువజనలు రాత్రి సమయాలలో ఎటువంటి అలవాట్లను పాటిస్తున్నారో తెలుసుకొనడానికి విశాఖ పారిశ్రామిక ప్రాంతంలోని అనేక కళాశాలలలో ఒక సర్వే శుక్రవారం జరిగింది. ఈ సర్వేను కేరళకు చెందిన పరిశోధకుడు నితిన్ చేశారు. ఆయనకు సర్వేలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి సహకరించారు. ఈ సర్వే ద్వారా యువత రాత్రి సమయాలలో పబ్బులలో, క్లబ్బులలో, సామాజిక మాధ్యమాలలో ఎన్ని గంటలు వృధాగా గడుపుతున్నది అంచనా వేయడం జరిగింది. యువతులు కూడా మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు అలవాటు పడడం ఎంతవరకు జరుగుతోందని సర్వే చేశారు. ఈ సర్వేలో సెయింట్ ఆన్స్ కళాశాల, చైతన్య కళాశాల, ఎం.వి.ఆర్. కళాశాల, టీఎస్సార్, టీబికె కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సర్వేలో భాగంగా 400 మంది విద్యార్థులను ప్రత్యక్షంగా కలిసి మాట్లాడడం జరిగింది. సర్వే ఫలితాలను బట్టి యువత అలవాట్లను తెలుసుకున్నామని నితిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పై కళాశాలల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది, ప్రధాన అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇళ్ల చోరీ కేసులో అంతరాష్ట్ర పాత నేరస్తుడు అరెస్ట్

### సుమారు రూ.13,06,400 విలువైన చోరీ సొత్తు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పగటి పూట ఇళ్ల చోరీలకు పాల్పడిన పాత నేరస్తుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వీటికి సంబంధించిన వివరాలను శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డీసీపీ వెంకటరత్నం తెలిపారు. మధురానగర్, కీర్తన రెసిడెన్సీలో నూలు వరలక్ష్మి కుటుంబంతో నివసిస్తున్నారు. ఈ నెల 10న గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళాలతో బీరువాను తెరచి, అందులో ఉన్న 2 తులాల బంగారు ఆభరణాలు దొంగలించారు..దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దొంగతనం కేసులలోనే ముద్దాయిలను త్వరిత గతిన పట్టుకోమని విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ రవిశంకర్, ఐపిఎస్ ఆదేశాల మేరకు 4 బృందాలు రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అనుమానితులు, ఇలాంటి నేరాలు చేసే పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా దర్యాప్తు బృందాలకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం ద్వారకా ఆర్టీసి బస్ స్టేషన్‌కు ఎదురుగా ఎస్వీటీ టీ షాప్ కూడలి దగ్గర పాత నేరస్తు అయిన కామేపల్లి శ్రీనివాస్ అలియాస్ కృష్ణ మోహన్ అలియాస్ క్రిష్ అలియాస్ కార్తీక్ ను అదుపులోకి తీసుకొన్నారు.. విచారణలో నిందుతుడు ఫ్లాట్ నెంబర్ డీ-6, నాల్గవ అంతస్తు, తిరుమల టవర్స్, రైల్వే స్టేషన్ దగ్గర, నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా నందు నివాసం ఉంటున్నట్లు, ప్రస్తుతం మైసూరు, గోవా, చెన్నై, తదితర ప్రాంతాలలలో దొంగతనాలు చేస్తూ, జల్సాగా తిరుగుతున్నట్లు తెలుసుకున్నారు. అతడి ఒప్పుదల మేరకు ముద్దాయి వద్ద నుండి మొత్తం 249గ్రాముల బంగారు ఆభరణములు స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. మిగిలిన బంగారంను కూడా బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు.

### నేరస్తుడి మీద వివిధ రాష్ట్రాల్లో 150 కేసులు...

నేరస్తుడు పగటి పూట దొంగతనాలు వివిధ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, గోవా, హైదరాబాద్, విశాఖపట్నం వంటి ఏరియాలలో పగటిపూట తాళం వేసి ఉన్న ఇంటి మెయిన్ డోర్ లాక్‌ను ఇనుప రాడ్‌తో తాళం గొళ్ళెంను పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువా తాళం విరగగొట్టి విలువైన బంగారపు ఆభరణములు, వెండి వస్తువులు, డబ్బు, లాఫ్ టాప్, సెల్‌ఫోన్స్ దొంగతనము చేయ టంలో సిద్ధహస్తుడు. ఇదివరకు ఇతడు విశాఖలో మధురానగర్, గాజువాక, హనుమంతువాక, ఆరిలోవ, కంచరపాలెం, షీలా నగర్ ఏరియాలలో 8 నేరములు చేశాడు. ఇతనిపై వివిధ రాష్ట్రాలలో 152 చోరీ కేసులు ఉన్నాయి.

## పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం : సీఐ అప్పన్న



ఎస్.రాయవరం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త

మాఘపౌర్ణమి జాతర సందర్భంగా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నక్కపల్లి సీఐ అప్పన్న తెలిపారు. నర్సీపట్నం డిఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు పదిమంది ఎస్ఐలు సుమారు 100 మంది ఇతర సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేశామని, సముద్రతీరం వద్ద ముప్పై మంది గజఈతగాళ్ళను నియమించామని, హెూంగార్డులు ఇతర వాలంటీర్లతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ జాతరకు అనకాపల్లి, నర్సీపట్నం గాజువాక డిపోలనుండి సుమారు 30 బస్సులను ఏపీఎస్ఆర్టీసీ రవాణా సదుపాయం కల్పించగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలవరం గ్రామం దగ్గరలో గల సాయి మెరైన్ కంపెనీ వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించామని కేవలం ఆర్టీసీ బస్సులను ద్విచక్ర వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నామని, ఆటోలు, ఇతర ప్రయివేట్ బస్సులు, కార్లు తదితర వాహనాలను అడ్డురోడ్డు వద్ద గల ఆదర్శ ఆంజనేయస్వామి గుడివరకు మాత్రమే అనుమతిస్తున్నామని ఆయన తెలిపారు. అడ్డురోడ్డు జంక్షన్ నుండి రేవుపోలవరం వరకు రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చెక్ పోస్టు ఏర్పాటు చేశామని పోలీసులు గస్తీ నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు. తీరం వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, రెవిన్యూ, వాలంటీర్ వ్యవస్థతో పాటుగా ఇతర సిబ్బంది సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# విశ్వంభరుడి విశ్వరూపం



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొన్ని కీలక షెడ్యూల్స్‌ను పూర్తిచేశారు.. మారుడుమిల్లి, హైదరాబాద్‌సహా పలు ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. హైదరాబాద్‌లో ఏకంగా 13 ప్రత్యేక సెట్స్ నిర్మించి , అక్కడా కొంత భాగం షూటింగ్‌చేశారు.. ఈ సెట్ల కోసం కోట్ల రూపాయాలను ఖర్చు చేశారు. సోషియో ఫాంటసీ చిత్రం కావటంతో మాయావనం లాంటి సెట్లు నిర్మించి అక్కడే ప్రత్యేకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. ఇంకా చాలా సెట్స్‌లో షూటింగ్ చేయాల్సి ఉందని తెలిసింది.. ఈ నేపథ్యంలో చిత్రం యూనిట్ విరామం ప్రకటించిన సంగతి విదితమే.. దీంతో చిరంజీవి అమెరికాకు వెకేషన్‌కు వెళ్లి తిరిగొచ్చారు.. దీంతో కొత్త షెడ్యూల్‌కు యూనిట్ న్నాహాలు చేస్తోంది.. ఈనెల 26న నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం ఉంటుంది.. ఇందులో చిరంజీవితోపాటు కీలక నటులంతా పాల్గొంటారని తెలిసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.

# వెరైటీ వార్నింగ్‌తో అనన్య నాగళ్ల 'తంత్ర'

తమ సినిమాకి ఎ సర్టిఫికెట్‌రావటంపై తంత్ర టీం డిఫరెంట్‌గా రియాక్ట్ అయ్యింది.. మా సినిమాకు పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ 'ఎ' ని పెద్దగా హైలెట్ చేస్తూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్... నిజానికి ఇదొక సరికొతనత క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ... అలాగే తమ సినిమా నుంచి హారర్ ఎలిమెంట్స్ థ్రిల్ చేస్తాయని మేకర్స్ తెలిపారు.. ఈసినిమాకు చిన్నపిల్లలు రావద్దని వారిస్తున్నారు.. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు మంచి మంచి స్పందన వచ్చింది.. హీరోయిన్ అనన్య నాగళ్ల పల్లెటూరి అమ్మాయిగా, క్షుద్రపూజలలకి గురైన బాధితురాలిగా టీజర్‌లో



కన్పించింది.. ధీరే ధీరే సాంగ్‌లో అందమైన ప్రియురాలిగా కుర్రాళ్ల మనసుని కొల్లగొడుతోంది. అనన్య నాగళ్లకు జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్రి మంచి స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. వీరే కాకుండా 'మర్యాదరామన్న'ఫేం సలోని,టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ తదితరులు నటిస్తున్నారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలిపారు.. శ్రీకాకుళం జిల్లాలోని మార్కూల గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్ట్ డిస్నీలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని తంత్రతో సాధించారు.. ఫస్ట్ కాపీ మూవీస్, బిదవే ఫిల్మ్ బ్యానర్లు కలిసి రూపొందించాయి... ట్రైలర్‌ను త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు నరేష్ బాబు, రవిచైతన్య తెలిపారు.




# కవ్వించే అందాల శ్రీలీల

శ్రీలీల...దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు'పెళ్లిసంద-డి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది.. ఈ భామ తెలుగు మూలాలు ఉన్న ముద్దుగుమ్మ అయినా కూడా స్టార్ హీరోల దృష్టిని ఆకర్షిస్తోంది.. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో ధమాకాతో మంచి కమర్షియల్ హిట్ అందుకుంది.. దీంతో వెంటనే మూడు, నాలుగు సినిమాల్లో చేసే ఆఫర్లు అందుకుంది.. రికార్డుస్థాయి పారితోషికం కూడ అందుకుంటూ కెరీర్‌లో దూసుకెళ్తోంది.. కాగా ఈమధ్య షూటింగ్‌లతో బిజీగా ఉన్నా కూడా మరోవైపు ఫొటో షూట్స్‌తో అలరిస్తోంది.. అందాల ముద్దుగుమ్మ శ్రీలీల తాజాగా ఇలా లాంగ్ షాట్‌లో కనులవిందు చేసింది.. కలర్‌ఫుల్ డ్రెస్‌లో డిమ్‌లైట్‌లో శ్రీలీల కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

# విజయ్ ఆంటోనీ 'లవ్ గురు'

వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్‌లో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ అంటోనీ.. తన ప్రతి సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. . ఈ టాలెంటెడ్ హీరో విజయ్ అంటోనీ తొలిసారి రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జానర్‌లో నటిస్తున్నారు. రోమియో మూవీ తెలుగులో లవ్ గురు పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది..



ఈసినిమాలో మృణాళినిరవి హీరోయిన్‌గా నటిస్తోంది.. లవ్ గురు సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ అంటోనీసమర్పణలో విజయ్ అంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈచిత్రం నుంచి 'చెల్లెమ్మవే.. ' అనే సిస్టర్ సెంటిమెంట్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు.. భరత్ ధనశేఖర్ సంగీతం అందిస్తునాననరు.. ఈచిత్రంలో హార్ట్ టచింగ్ సెంటిమెంట్ కూడా ఉంటుందని ఈ పాట తెలియజేస్తోంది.. ఈసినిమాను సమ్మర్‌లో విడుదల చేయబోతున్నారు. విజయ్ అంటోనీ ఈసినిమాతో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.

# 'సైతాన్'..ఆట




చంద్రముఖి, కాంచన వంటి హారర్ థ్రిల్లర్ మూవీలు గొప్ప విజయం సాధించాయి.. ఇవన్నీ దెయ్యాల ఆత్మల చుట్టూ తిరిగే కథ.. ఇవే అంశాలన ఎవరు ఎంపిక చేసుకున్నా కానీ వాటన్నిటి కంటే భిన్నంగా ఒక థ్రిల్లర్ స్టోరీని ఎలా డ్రైవ్ చేయాలి? అనేదానికి ఇదిగో ఇపుడు వస్తున్న సైతానన..ఒక ఉదాయహరణ అంటున్నారు మేకర్స్.. తాజాగా సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ సైతాన్ ట్రైలర్ విడుదలైంది.. ట్రైలర్ ఇన్‌స్టెంట్ హిట్ అజయ్ దేవగన్, జ్యోతిక, మాధవన్ వంటి టాప్ స్టార్స్ నటించిన ఈ చిత్రం మంచి,చెడుల మధ్య జరిగే పోరాటం.. చెడుపై మంచి గెలుపు వంటి అంశాలతో తెరకెక్కింది.. రకరకాల మలుపులతో సాగుతున్న ఈ థ్రిల్లర్ మూవీలో మ్యాడీపాత్ర చాలా ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది.

# ఇండస్ట్రీ గర్వపడేలా దుబాయ్‌లో 'గామా' అవార్డుల వేడుక సన్నాహాలు

దుబాయ్‌లో ఏఎఫ్ఎం ప్రాపర్టీస్ ప్రజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డ్స్ 4వ ఎడిషన్ అంగరంగ వైభవంగా జరగనుంది. మార్చి 3న దుబాయ్‌లోని జబిల్ పార్క్‌లో ప్రతిష్టాత్మకంగా ఏఎఫ్ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా అవార్డుల వేడుకను నిర్వహించనున్నారు. చైర్మన్ కేసరి త్రిమూర్తులు ఈ వేడుకను నిర్వహించబోతున్నారు.. శుక్రవారంనాడు ఈ వేడుకకు సంబంధించి కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. జ్యూరీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, జ్యూరీ సభ్యులు విఎన్ ఆదత్య, రఘు కుంచె, నిర్మాత డీవీవీ దానయ్య, దర్శకుడు సాయి రాజేష్, ప్రసన్న, హీరోయిన్ డింపుల్ హయతి గామా అవార్డ్స్ సిఇఒ సౌరభ్, ఏఎఫ్ఎం ప్రాపర్టీస్ సుశీల్, ఫణిమాధవ్ కలిసి ఈ అవార్డుకు సంబంధించిన ట్రోఫీని లాంచ్ చేశారు. సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ, గతంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన గామా అవార్డ్స్‌కు అదిరిపోయే స్పందన వచ్చిందన్నారు. మధ్యలో మూడేళ్లపాటు కోవిడ్‌తోపాటు ఇతర కారణాలతో కేసరి త్రిమూర్తులు ఈ వేడుకను నిర్వహించలేకపోయారని తెలిపారు. కానీ ఈ సారి టాలీవుడ్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ అవార్డుల వేడుకను నిర్వహించబోతున్నారని తెలిపారు. 2021 నుంచి 2023 మధ్య కాలంలో విడుదలైన చిత్రాల నుంచి బెస్ట్ యాక్టర్, (మేల్, ఫిమేల్), బెస్ట్ మూవీ డైరెక్టర్ బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్,



బెస్ట్ సింగర్ (మేల్, ఫిమేల్), బెస్ట్ బ్యాగ్రౌండ్ స్కోర్, బెస్ట్ లిరిక్స్, బెస్ట్‌సెలబ్రిటీ సింగర్, వంటి వివిధ కేటగిరీల్లో అవార్డులను అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమలో దర్శకుడు విఎన్ ఆదిత్య, నిర్మాత డివివి దానయ్య, రఘు కుంచె, గామా అవార్డుల సిఇఒ, డింపుల్ హయతి పెర్ఫామెన్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా ఉంటుందని తెలిపారు.. ఆస్కార్ పురస్కారం అందుకున్న కీరవాణి, చంద్రబోస్‌లకు ప్రత్యేకంగా గామా గౌరవ్ సత్కార్ అందించనున్నట్టు తెలిపారు.



# అందాల సెగలు!

రాయ్ లక్ష్మి స్టైలిష్ డ్రెస్‌లో అందాల సెగలు రాయ్ లక్ష్మి.. మెగా బ్రదర్స్‌తో ఐటమ్ సాంగ్‌లో చిందులేసి, టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. అంతేకాదు కాంచనమాల కేబుల్ టివి మూవీతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.. తెలుగులో అవకాశాలతోపాటు కోలీవుడ్‌కు వెళ్లింది.. ఇపుడు తమిళ, మలయాళం, బాలీవుడ్ చిత్రాల్లో బిజీగా గడుపుతోంది..మరో వైపు సోషల్‌మీడియాలోఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. అందాల ఆరబోత చేస్తున్న బ్యూటీల జాబితాలో ఈమె టాప్‌లో ఉంటోందఇ.. రకరకాల ఫోజుల్లో అందరగొడుతోంది.. బికినీల్లో దిగిన ఫొటోలతో కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది.. తన లుక్స్‌తో నెట్టింగ సెగలు రాజేస్తోంది.. స్టైలిష్‌గా కన్పిస్తూనే వయ్యారాలు ఒలకబోస్తోంది.. ఓ రేంజ్‌లో హీట్ ఎక్కిస్తోంది... తాజాగా మరోసారి గ్లామర్ షో చేసింది.. క్యాండిల్ లైట్ డిన్నర్‌కు వెళ్లి ఫొటోలుషేర్ చేసింది.. గ్రే కలర్‌ఫుల్ డ్రెస్‌లోఅందాలు ఆరబోసింది.. ట్రెండీ హ్యాండ్ బ్యాగ్ పట్టుకుని కొంటెగా చూస్తూ కుర్రాళ్లను మాయ చేసేసింది..దీనికి సంబంధించిన ఫొటోలుఇపుడు వైరల్‌అవుతున్నాయి.

# 'గామి' నుంచి చాందినిచౌదరి ఫస్ట్‌లుక్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తాజాచిత్రం 'గామి'.. థియేట్రికల్ ట్రైలర్ మరో వారంలో ఫిబ్రవరి 29న విడుదల కానుంది.. వెరీటాలెంటెడ్ చాందినీ చౌదరి ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. శుక్రవారం పోస్టర్‌ద్వారా చాందిని పాత్రను జాహ్నవిగా పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. చాందిని కళ్లజోడుతో పెక్యులర్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంది.. ఫస్ట్‌లుక్



పోస్టర్‌లో ఆమె వీధుల్లో నడుస్తూ కన్పించింది.. చాందినితోపాటు విశ్వక్‌సేన్ చేసిన సాహస యాత్రను సినిమాలో అద్భుతంగా చూపించనున్నారు. మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడే అఘోరా పాత్రలో విశ్వక్‌సేన్ నటించారు.. విద్యాధర్ కాగిన దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. హారిక పెదాడ, మహ్మధన సమద్ నటిస్తున్నారు. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'లైన్ మ్యాన్' ఫస్ట్‌లుక్

తెలుగు, తమిళ సినిమాల్లో విభిన్నమైన సినిమాలు చేస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు హీరో త్రిగుణ్.. ఇపుడు ఆయన కన్నడ ఇండస్ట్రీలోనూ గ్రాండ్‌ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. ఈసినిమా 'లైన్ మ్యాన్'... వి.రఘుశాస్త్రి దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈసినిమాను కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధంచేస్తున్నారు. మాండ్య ప్రాంతంలోని సమీప గ్రామాల్లోని అక్కడి వాతావరణాన్ని చక్కగా ఆవిష్కరిస్తూ, కామెడీ ప్రధానంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈచిత్రా నికి సంబంధించిన ఫస్ట్‌లుక్, మోషన్‌పోస్టర్‌ను మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా విడుదలచేశారు.. దీనికి ప్రేక్షకుల నుంచిస్పందన వచ్చింది.. ప్రమోషనల్ కంటెంట్ అందరిలోనూ ఆసక్తిని మరింతగా



పెంచింది.. ఓ లైన్‌మ్యాన్ జీవితంలోని ముఖ్యమైన , ఆసక్తికరమైన అంశాలను ఇందులో ఆవిష్కరించే ప్రయత్నం చేశారు.. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ సహా ఇతర ప్రధానాంశాలుఎలా ఉంటాయో? చూడాలనే ఆసక్తి అందరిలోనూపెరిగింది.. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, కన్నడ భాషల్లో మార్చి 15న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు.. కాజల్ కుందెర్,బి.జయశ్రీ, నివిక్ష నాయుడు, హరిణి శ్రీకాంత్, సుజయ్ శాస్త్రి, అపూర్వ శ్రీ తదితరులు నటిస్తున్నారు.

## జీవ నియంత్రణ ప్రయోగశాలలు ఏర్పాటు ద్వారా నకిలీలకు చెక్

### ప్రతిష్టాత్మక సంస్థలను మంజూరు చేసిన సీఎంకు ధన్యవాదాలు అభివృద్ధిలో అగ్రగామిగా ఆముదాలవలస నియోజకవర్గం ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రపథంలో నిలిపేందుకు శాయశక్తుల కృషి చేశానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పేరు గాంచిన ప్రతిష్టాత్మక సంస్థలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆముదాలవలసలో జీవ నియంత్రణ ప్రయోగశాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక జీవ నియంత్రణ ప్రయోగశాలలో ఇది మూడవదని ఆయన గుర్తు చేశారు. దీని ఏర్పాటు ద్వారా జిల్లాలో ఉన్న రైతాంగం నకిలీల బారి నుంచి రక్షణ పొందవచ్చన్నారు. విత్తనాలు, పురుగుమందులు వంటి నకిలీలను నీకు తెలిసినందుకు ఈ ల్యాబ్‌లు ప్రయోజనకరంగా నిలుస్తాయన్నారు. నియోజకవర్గంలో నైరా వంటి ప్రతిష్టాత్మక వ్యవసాయ పరిశోధన విద్యాలయం ఏర్పాటు కావడం అదృష్టంగా భావించాలన్నారు. వీటికి కొనసాగింపుగా వ్యవసాయ అనుబంధ సంస్థలు ఆముదాలవలస నియోజకవర్గంలో ఏర్పాటు జరిగేలా కృషి చేస్తానన్నారు. బూర్జ మండలం పెద్దపేట గ్రామంలో హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్, తొగరం గ్రామంలో ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, వెన్నెలవలసలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటుకు కృషి చేశానన్నారు. ఆయా సంస్థలు ఏర్పాటు ద్వారా రైతాంగానికి సాగు పట్ల పూర్తిస్థాయిలో ప్రయోజనం లభిస్తుందన్నారు. జిల్లాలో నాగావళి, వంశధార నదులు ప్రవహించే మార్గమధ్యంలో భౌగోళికంగా ఆముదాలవలస నియోజకవర్గం విస్తరించి ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించేందుకు కృషి చేశానన్నారు. రైతాంగం అభివృద్ధి తన లక్ష్యమని స్పష్టం చేశారు. భూమిని నమ్ముకున్న రైతులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ సర్కార్ కృతనిశ్చయంతో అడుగులు వేసిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు ద్వారా రైతులకు విలువైన సేవలు లభిస్తున్నాయన్నారు, గ్రామాల్లో భూసార పరీక్ష కేంద్రాలను నెలకొల్పి లాభదాయకమైన పంటలు వచ్చేలా రైతులకు ఇవి అండగా నిలుస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో జీవ నియంత్రణ ప్రయోగశాల ఏర్పాటు ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆముదాలవలస నియోజకవర్గంపై తన మమకారాన్ని మరోమారు చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, కళింగ కార్పోరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, నాలుగు మండలాలు మరియు మున్సిపాలిటీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు సకాలంలో భవనాన్ని పూర్తి చేసిన కాంట్రాక్టర్ బగాది త్రినాధరావును సన్మానించారు.

## 25న డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్

గార, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు జీ తెలుగు సన్నాహాలు ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రతిభ గల పిల్లలను ఆడిషన్స్‌కి ఆహ్వానిస్తుందని డ్రామా జూనియర్స్ సీజన్ 7 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తుందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తుందని విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్‌తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లల కోసం ఆన్ అండ్ ఆడిషన్స్ నిర్వహించనుందని, నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్‌లో ప్రవేశం ఉన్న పిల్లలకు అద్భుత అవకాశం అందిస్తుందన్నారు. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 25) రోజు శ్రీఆచార్య జూనియర్ కాలేజీ, హోటల్ టైకూన్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం నందు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్న 4 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయని ఏవైనా సందేహాలు ఉంటే 9100054301 నెంబర్‌కి కాల్ చేయాలన్నారు.

## ఆముదాలవలసలో జనసేన-టీడీపీ మద్దతుదారుల పట్ల వైసీపీ నేతల దాష్టికం

ఆముదాలవలస, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మిడుపేటకు చెందిన జనసేన టీడీపీ మద్దతుదారులైన కిల్లి ప్రసాద్ యొక్క కోళ్లఫారంను గత రాత్రి స్థానిక వైసీపీ దుండగులు భారీ యంత్రాలతో పూర్తిగా ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలో మద్దతుదారులపై వైసీపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్ట పరిహారాన్ని అంచనా వేసి బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవలని అలాగే ఈ సంఘటనకు గల కారకులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం 15 సంవత్సరాలు లీజుకు ఉన్న స్థలాన్ని కాలపరిమితి పూర్తి కాకముందే తిరిగి అప్పగించాలంటూ వైసీపీ నేతలు బెదిరించారని, కాని ఇంకా కాలపరిమితి ఉన్నతందున న్యాయపరంగా కోర్టు నోటీసులు సదరు స్థల యజమానికి అందించే క్రమంలో గత రాత్రి కోళ్ల ఫారంపై జెసిబిలతో పూర్తిగా ధ్వంసం చేశారని సమాచారం. దీంతో భారీగా ఆస్తినష్టం వాటిల్లిందని దాదాపు కోటి రూపాయలు విలువ చేసే ఈ కోళ్ల ఫారంను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయంపై కలిసి రామ్మోహనరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐని కలిసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కోరారు.

## బిజినెస్ వేల్యూడేస్‌ను ప్రకటించిన అమెజాన్

టెక్కలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అమెజాన్ బిజినెస్ తమ వ్యాపార కస్టమర్స్ కోసం 26 ఫిబ్రవరి నుంచి 1 మార్చి 2024 వరకు తమ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం, బిజినెస్ వేల్యూడేస్ ప్రారంభాన్ని ప్రకటించింది. స్మార్ట్ వాచెస్, హోం అండ్ కిచెన్ ఉపకరణాలు, ల్యాప్‌టాప్స్, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటీ కెమెరాలు, స్మార్ట్ టీవీలు మరియు ఇంకా ఎన్నో ఉత్పత్తులపై ఈ కార్యక్రమం సాటిలేని డీల్స్ మరియు ఆఫర్స్‌ను ఆనందించే ఔత్సాహిక బిజినెస్ కస్టమర్స్‌కు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. బిజినెస్ కస్టమర్స్ ల్యాప్ టాప్స్, మానిటర్స్, స్మార్ట్ వాచెస్, ఆఫీస్ ఫర్నీచర్, చిన్న మరియు పెద్ద ఉపకరణాలు, సెక్యూరిటీ కెమెరాలు, డెకార్ మరియు ఫర్నీచర్ ఉత్పత్తులు, స్మార్ట్ టీవీలు మరియు ఇతర ఆఫీస్ ఇంప్రూవ్‌మెంట్ వంటి లక్షలాది ఉత్పత్తులపై 70 శాతం వరకు డిస్కౌంట్‌ను ఆనందించవచ్చు. క్రమీణ బిజినెస్ కస్టమర్స్ ఈ ఉత్పత్తులపై రూ.49999కి పైగా చేసిన ఆర్డర్లపై రూ.5000 వరకు అదనపు క్యాష్ బ్యాక్ కూడా పొందవచ్చు. డీల్స్ మరియు ఆఫర్స్‌కి అదనంగా బిజినెస్ కస్టమర్స్ ఉచిత ప్రైమ్ సబ్ స్క్రిప్షన్ కోసం కూడా సైన్అప్ చేయవచ్చు మరియు తమ అకౌంట్‌ను మల్టియూజర్ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. ఇది వారికి ఒక అమెజాన్ బిజినెస్ అకౌంట్ కింద బహుళ టీం సభ్యులను చేర్చడానికి మరియు ఆమోద పాలసీలు మరియు బడ్జెట్ గార్డ్ రైల్స్‌ను వేరుగా ఏర్పాటు చేయడానికి అనుమతి ఇస్తుంది.

## ప్రకృతి సేద్యం రైతులకు ద్రవజీవామృతం తయారీ విధానంపై అవగాహన

కొత్తూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండలంలోని మాకవరం యూనిట్‌లో మారుమూల గిరిజన గ్రామమైన కరగూడలో ఏపీసీఎన్ఎఫ్ సిఆర్‌పి ఎస్.వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని గిరిజన ప్రకృతి సేద్యం రైతులకు ద్రవజీవామృతం తయారీ విధానంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రవజీవామృతం తయారీకి కావల్సిన పదార్థాలు తయారీ విధానం గుర్చి తెలిపారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులు ఎస్.నాగరాజు, ఎస్.మంగయ్య గులాగాని, వంగ, టమాటా, ముల్లంగి, తేజ, బెండ, మిరప పంటలు వేశారు. 150 లీటర్ల ద్రవజీవామృతం తయారు చేయడం జరిగింది. ఈ ద్రవజీవామృతం వాడకం వలన కలిగే ఉపయోగాలు సంబంధిత రైతుకు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ద్రవజీవామృతం పంట కాలంలో నాలుగుసార్లు అందివ్వడం వలన నిద్రావస్థలో ఉన్న సూక్ష్మ జీవులు యాక్టివ్ అయి మొక్కలు కావల్సిన పోషకాలు అందుతాయన్నారు. తద్వారా మొక్కలు బాగా పెరిగి అధిక దిగుబడికి సహకరిస్తాయని రైతుకు ఆయన వివరించారు. కార్యక్రమంలో సిఆర్‌పిఎస్ వెంకటరావు, రైతులు ఎస్.నాగరాజు, ఎస్.మంగయ్య, గిరిజన మహిళా రైతులు, రైతులు పాల్గొన్నారు.

## నీలమణి దుర్గ అమ్మవారి హుండీ ఆదాయం రూ.6,69,238లు

పాతపట్నం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



పాతపట్నంలో వెలసియున్న నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానంలో గల ధర్మ హుండీలను శుక్రవారం లెక్కించగా 45 రోజులకు గాను రూ.6,69,238 లు ఆదాయం లభించింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ నూలు ఈశ్వరరావు, సభ్యులు నవీన్‌గిరి కృష్ణారావు, పి.నేతాజీ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గల ధర్మహుండీలను కూడా తెరిచి లెక్కించారు. 11 నెలలకు గాను రూ.1,21,941లు ఆదాయం లభించింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో సహాయ కమిషనర్ కార్యాలయం నుంచి పర్యవేక్షకులు జివివిఎస్ రవికుమార్, సీనియర్ సహాయకులు, కార్యనిర్వాహణాధికారి టి.వాసుదేవరావు, సిహెచ్‌వి రమణాచార్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోళ్లఫారంను షెడ్‌తో సహా కూల్చివేత...పోలీసులకు ఫిర్యాదు

ఆముదాలవలస, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



అర్ధరాత్రి సమయంలో ఆమదాలవలస తిమ్మాపురం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు కోళ్లఫారంను షెడ్‌తో సహా కూల్చి వేసి దుశ్చర్యలకు పాల్పడ్డారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగింది. దీంతో సుమారు లక్షల విలువ చేసే బ్రాయిలర్ కోళ్లు, కౌజుపిట్టలు చెల్లచెదరుగా పడి ఉన్నాయి. లక్షల్లో నష్టం వాటిల్లిందని నిర్వాహకులు లబోదిబోమంటున్నారు. అందులో కొన్ని శుక్రవారం ఎండ వేడిమికి మృతి చెందాయి. ఇటీవల కాలంలో స్థల యజమాని లీజుకు కోళ్లఫారం నిర్వహిస్తున్న వ్యక్తులు మధ్య లీజు వ్యవహారమై నెల రోజులుగా వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఏడాదికి 20వేల రూపాయలు రెంట్ చెల్లించేందుకు ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకుని నిబంధన మేరకు కొంత శాతం పెంచి అద్దె చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. జనవరి నెలలో ఒప్పందం పూర్తి కావడంతో అప్పటి నుంచి రెన్యువల్ విషయమై వారి ఇరువురి మధ్య వివాదం నెలకొంది. లీజు అగ్రిమెంటు రెన్యువల్ చేసేందుకు స్థల యజమాని అంగీకరించకపోవడంతో కోళ్లఫారం నిర్వాహకుడు కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెప్పించారు. దీంతో ఆ స్థలం తనకు దక్కదేమో అన్న ఉద్దేశంతో జెసిబితో కోళ్లఫారం ధ్వంసం చేశారన్న ఆరోపణతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థల యజమాని, కోళ్ల ఫారం నిర్వాహకుడు, అందరూ ఒకే గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు. స్థలం లీజు విషయంలో వీరి మధ్య పొరపొచ్చలు నెలకొన్నాయి. ఒకరిపై ఒకరు బహిరంగ ఆరోపణలు చేసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికి కోడి పిల్లలు, కౌజు పిట్ట పిల్లలు చెల్లచెదరు కావడంతో చూసినవారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్థలం యజమాని కిల్లి వెంకటప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆముదాలవలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



ఆపదలో ఉన్న కుటుంబాలకు మేమున్నామంటూ సీఎం సహాయనిధి నుంచి వచ్చిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శుక్రవారం మండలంలోని వండువ గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దశమంతపురం, నడుకూరు గ్రామాలకు చెందిన ఇరు కుటుంబాల వారికి మూడు లక్షల రూపాయలు చెక్కును అందించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని దశమంతపురం గ్రామానికి చెందిన రామదాసు బాలరాజు కుమారుడు నాగభూషణరావు ఇటీవల తన రెండు కిడ్నీలు పాడవ్వడంతో పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని గత ఏడాది నవంబర్ 17వ తేదీన మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన భార్య సుజాతకు ఎమ్మెల్యే కళావతి చేతుల మీదుగా రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. అలాగే మండలంలోని నడుకూరు గ్రామానికి చెందిన గురుబిల్లి ఎర్రమనాయుడు కుమారుడు గణపతి క్యాన్సర్‌తో బాధ పడుతున్నందున ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసుదేవపట్నంలో జగనన్న సురక్ష కార్యక్రమం

సంతకవిటి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండలంలోని వాసుదేవపట్నం గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి ఎంపీడీఓ కార్యాలయం నుంచి రఘునాథ ఆచారి వచ్చారు. ఆయన చేతుల మీదుగా కళ్లద్దాలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు, ఆశ వర్కర్లుపాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 'చింతాడ' దంపతులు ఆర్థిక విరాళం

కొత్తూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలం వంశధార నిర్వాసిత పంచాయతీ మెట్టూరు బిట్ 2లో చేపట్టనున్న శ్రీశ్రీశ్రీ ఉమాకాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి గులివిందలపేట గ్రామానికి చెందిన కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ యశోద దంపతులు శుక్రవారం రూ.50వేల రూపాయలు నగదును విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. అదే మాదిరిగా ఆలయ ప్రతిష్ట సమయంలో 10 బియ్యం బస్తాలు అందించనున్నట్లు మరో ప్రకటనలో కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దైవ కార్యక్రమాల్లో నిత్యం పాల్గొని తమ వంతుగా విరాళాలు అందిస్తున్న చింతాడ సూర్యనారాయణ, యశోదల కుటుంబ సభ్యులకు ఆ పార్వతీపరమేశ్వరులు అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, ఓండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 66వ జయంతి వేడుకలను శుక్రవారం మండల టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎర్రన్నాయుడి విగ్రహానికి, నౌపడలో ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎర్రన్న సేవలను కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర చూపుతూ ఎంతో కృషి చేశారని అటువంటి నేత లేకపోవడం ఆంధ్రులకు తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కింజరాపు యువదళం సభ్యులు పాల్గొన్నారు.

## మాతల జంక్షన్ వద్ద అక్రమ నాటుసారా పట్టివేత


### అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

కొత్తూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

సరిహద్దు రాష్ట్రమైన ఒడిషా నుంచి అక్రమంగా నాటుసారా తరలిస్తుండగా మండలంలోని మాతల జంక్షన్ వద్ద స్థానిక ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ స్థానిక విలేకర్లకు తెలిపారు. వివరా ల్లోకి వెళితే ఎస్.రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన పొన్నటి నానాజీ అనే యువకుడు శుక్రవారం మధ్యాహ్నం అక్రమంగా 5 లీటర్ల నాటుసారాను అక్రమంగా తరలిస్తుండగా తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టి పట్టుకున్నట్లు ఎస్సై అహమ్మద్ తెలిపారు. పట్టుకున్న నాటుసారాను అదుపులోకి తీసుకుని నిందితుడు నానాజీపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. మాతల చెక్‌పోస్టు జంక్షన్ తనిఖీల్లో ఎస్సై ఎంఎ అహమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

## గురండి సర్పంచ్ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష 2 కార్యక్రమం

కొత్తూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గురండి గ్రామంలో స్థానిక సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, సెక్రటరీ రమణల ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ రాంబాబు, డాక్టర్ తేజశ్రీ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో కంటి సమస్యలతో బాధ పడుతున్న రోగులు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య కంటి పరీక్షలు చేపట్టారు. అనంతరం రోగులకు స్థానిక సర్పంచ్ బోర సింహాద్రినాయుడు చేతుల మీదుగా కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్, జనరల్ మెడిసిన్ ఇప్పిలి జానకిరామయ్య, కంటి విభాగం ఎ.కృష్ణమూర్తి, సూపరింటెండెంట్ ఎం.ఎల్.హెచ్.పి కృష్ణవేణి, ఎ.ఎన్.ఎం లేపాక్షి, ఇందుకుమారి, ఆశా వర్కర్లు భవాని, రాజులమ్మ, లలిత, హెల్త్ అసిస్టెంట్ సింహాచలం, దేవా తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

25 Glorious years



## బయోకెమికల్ ల్యాబ్‌ను ప్రారంభించిన శాసన సభాపతి తమ్మినేని

కొత్తూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



ఆముదాలవలసలో ఆంధ్రప్రదేశ్ సభాపతి తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో బయో కెమికల్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కొత్తూరు డివిజన్ ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ మార్కెటింగ్ ఎంటి చిన్నమ్మడులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను సభాపతి సందర్శించి సభాపతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రస్తుతం చాలా అవసరమని కావున ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా వారికి అవగాహన చేయాల్సిన బాధ్యత ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది భుజాలపై ఉందని సూచించారు. తాను కూడార ఓజువారి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొర్రగంటి బ్లాక్ రైస్ వంటివి తింటున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అందరికీ అందుబాటులో ఉండేలా, అందరి ఆరోగ్యాలు ప్రకృతి వ్యవసాయంపైన ఆధారపడి ఉందన్న సంగతిని ఆయన గుర్తు చేశారు. కొత్తూరు డివిజన్ నుంచి ఏర్పాటు చేసిన స్టాల్‌లో కొర్రలు, రాగి బిస్కెట్స్, కొర్ర బిస్కెట్స్, మల్టీగ్రేడ్ బిస్కెట్స్, బొప్పాయి, అరటిపళ్లు, వంకాయ, టమాటా, తోటకూర, గోంగూర, కొత్తిమీర, బ్లాక్ రైస్, బెల్లం, ఆనపకాయలు, రామఫలం అమ్మకాలు జరిగినట్లు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం, జెడిఎ శ్రీధర్, డీపీఎం రేవతి, ఏడిఎ రాజగోపాల్, ఎన్ఎఫ్ఎ శివాజీ, ఎంటి సూర్యనారాయణ, చిన్నమ్ముడు, శోభన్‌బాబు, యూనిట్ ఇన్‌చార్జ్ జనార్ధన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సిబ్బంది ఇంత నిర్లక్ష్యమా!

### ప్రజా వేదికలో ఏపీఓపై మండిపడ్డ పీడీ



సంతబొమ్మాళి, పిబ్రవరి 23 ప్రభాతవార్త

ప్రతి పనికి ఫోటోలు తీయమని పదే పదే చెబుతున్నప్పటికీ సిబ్బంది ఏ పనికి ఫోటోలు తీయకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిసు_న్నారని డ్వామా పీడీ చిట్టిరాజు అసహనం వ్యక్తం చేశారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం పనులలో ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలకు సంబంధించి శుక్రవారం ప్రజావేదిక జరిగింది. ముందుగా ఎస్ఆర్‌పి కన్నారెడ్డి సంతబొమ్మాళి మండలంలో 34 పంచాయతీలలో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 1422 పనులకు సంబంధించి 18,52,75,852 రూపాయలతో పనులు జరిగాయన్నారు. ఇందులో 2.39 కోట్లుకు సంబంధించిన మెటీరియల్ పనులు జరిగాయని ప్రజావేదికలో వివరించారు. ఈ పనులకు సంబంధించి గత 23 రోజులుగా సామాజిక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చాలా చోట్ల పనులకు సంబంధించిన ఫోటోలు లేవని, మస్టర్‌లో కనీసం సంతకాలు లేకుండా కూడా పేమెంట్‌లు జరిగినట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై డ్వామా పీడీ మాట్లాడుతూ నేను పలుమార్లు సమావేశాలు పెట్టి పదే పదే చెప్పినా సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సిబ్బంది ఎలా పని చేస్తున్నారని చూసుకోవల్సిన బాధ్యత మీకు లేదా అంటూ ఏపీఓ వాసునాయుడుపై ఆయన మండిపడ్డారు. ఈ ప్రజావేదికలో చాలా పంచాయతీలల్లో మస్టర్లుపై సంతకాలు లేకుండా బిల్లులు చెల్లించారని సామాజిక బృందం సభ్యులు తెలిపారు. అలాగే పనులకు సంబంధించిన ఫోటోలు లేవని, కొన్ని పంచాయతీల్లో జాబ్‌కార్డులు అప్‌డేషన్ కాలేదని వివరించారు. ఇదిలా ఉండగా నరసాపురం పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మోడీ భాస్కర్‌రెడ్డి, కూరాకుల అప్పారావు ప్రజావేదికలో పీడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై సర్పంచ్ భూషణరెడ్డికి ఫిర్యాదుదారులకు కొంతసేపు వాదోపవాదాలు జరిగాయి. పీడీ కలుగజేసుకుని మళ్లీ విచారణ చేపడతామని చెప్పడంతో సద్దుమణిగింది. జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, ఏపీడీ శైలజ, మురళీకృష్ణ, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు(గోవింద్), వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, ఎఎంసి ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## ఎర్రన్న అడుగు జాడల్లో పయనిస్తాం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మాజీ కేంద్ర మంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు అడుగుజాడల్లో పయనిస్తామని ఆయన సోదరుడు, టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎర్రన్న తనయుడు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు రామ్మోహన్‌నాయుడులు అన్నారు. ఆయన 67వ జయంతి ఉత్సవాలు సందర్భంగా తన స్వగ్రామం నిమ్మాడలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్దబమ్మిడి కూడలిలోని ఎర్రన్న విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుంచి ఘాట్ వరకు ర్యాలీగా వచ్చి నివాళులు అర్పించారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందివ్వాలన్న ధృడమైన సంకల్పం ఆయనకు ఉండేదన్నారు. ఆయన ఆశయానికి మేము కృషి చేస్తామన్నారు. ఘాట్ వద్ద వీరిరువురుతో పాటు కుటుంబ సభ్యులు హరివరప్రసాద్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, విజయకుమారి, విజయ మాధవి, లలిత కుమారి, తదితర కుటుంబసభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఇచ్ఛాపురం శాసనసభ్యుడు బెందాళం అశోక్, శ్రీకాకుళం, నరసన్నపేట, శ్రీకాకుళం, పలాస, పాతపట్నం మాజీ శాసనసభ్యుడు గుండ లక్ష్మిదేవి, బగ్గు రమణమూర్తి, బగ్గు లక్ష్మణరావులు, గౌతు శ్యామసుందర శివాజీ, కలమట వెంకటరమణమూర్తి, తో పాటు టీడీపీ పూర్వ జిల్లా అధ్యక్షుడు చౌదరినారాయణమూర్తి, టీడీపీ శ్రీకాకుళం పార్లమెంట్ అధ్యక్షులు కూన రవి, ఎచ్చెర్ల నాయకుడు కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎర్రన్నాయుడు జన్మదిన వేడుకలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు 67వ జన్మదిన వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దంత గ్రామంలో చల్ల సింహాచలం (సివిల్ కాంట్రాక్టర్) సీనియర్ కార్యకర్తలు మండవెల్లి మోహనరావు, నక్క కృష్ణ, వెలమల రాము, సిమ్మ వెంకటరావు, వెలమల అప్పారావు, తదితరుల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరులో నాళ్ల ఆదినారాయణ (చిన్ని) గంగు సుదర్శనరావు, చింతల సింహాచలం, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, ఊడికలపాడులో మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు, కోటబొమ్మాళిలో బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, దేవాది సింహాద్రి, కోరాడ పెద్దగోవింద, చిన్నగోవింద, ప్రకాష్‌నగర్‌కాలనీలో అచ్చయ్యరెడ్డి కొత్తపేటలో మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, కింజరాపు యువసేన సభ్యులు కిష్టపురంలో పాగోటి ముత్తురాజు, మాజీ ఎంపీటీసీ బాడాన చిన్నవాడు, కొత్తపల్లిలో సిమ్మ సింహాచలం, దుబ్బ శివాజీ నాయుడు ,మహాసాహెబ్‌పేటలో సీరిగిడి ఈశ్వరరావు, ప్రైడి అప్పారావు, కింతలి కాంతారావు ఆధ్వర్యంలో ,దుప్పలపాడు, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



కంచిలి మండలం గోకర్ణపురం పంచాయతీలో మండల యువ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభాతవార్త-కంచిలి

## జిందాల్ యాజమాన్యం చర్చలకు రావాలి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



జిందాల్ యాజమాన్యం చర్చలకు రావాలని జిందాల్ భూనిర్వాసిత రైతులు తెలిపారు. బొడ్డవర ప్రాంతంలో నవోదయ సమీపంలో ఉన్న జిందాల్ కార్యాలయం ఎదుట సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన నిరాహారదీక్షలు శుక్రవారంతో నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకై నేటికి 15 సంవత్సరాల క్రితం జిందాల సంస్థకు భూములు ఇచ్చామని ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కుల, పెయిటింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని ఇది కూడా స్పష్టత లేదని తెలిపారు. ఒకవేళ ఈ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వాటి విధివిధానాలు తెలియజేయాలని రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని తెలిపారు. ఇక పేర్లుకు సంబందించి కూడా చర్చలకు రావాలనానరు. రైతులతో చర్చించాకే జిందాల్ యాజమాన్యం పరిశ్రమల ఏర్పాటుకై ముందుకు వెళ్ళాలని అంతవరకు నిరాహారదీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డవర, కిల్తంపాలెం, పెదఖండేపల్లి భూ నిర్వాసిత రైతులు వైసిపి నాయకులు మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు, బి.మురళిరాజు, కేత వీరన్న, డి.శ్రీరాములు, సిడిఒ సత్యనారాయణ, కనకం, వర్రి సత్యారావు పాల్గొన్నారు.

## గిరిజనులపై జరుగుతున్న ఆరాచకాలను ఎండకట్టాలి

బాడంగి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండలంలోని ఎరుకుల పాకల గ్రామంలో ఈ దర్మార్గపు వైసిపి ప్రభుత్వంలో ఎస్.టి ఎరుకుల, గిరిజనులపై జరుగుతున్న ఆరాచకాలను ఎండ కట్టెందుకు రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి మాజీ చైర్మన్ డాక్టర కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలవలస ఎంపిటిసి రాష్ట్ర టీడీపీ ఎస్.టి సెల్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ నాయకులు వైస్ ఎంపిపి సింగిరెడ్డి బాస్కరరావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు తెంటు రవిబాబు, కార్యదర్శి ఎల్.సత్యం మాజీ ఎంపిపి బంటు త్రినాధ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎస్.టి కమిషన్ చైర్మన్



మక్కువ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఎర్ర సామంత వలస గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం రాష్ట్ర ఎస్.టి కమిషనర్ చైర్మన్ డి.వి.జి శంకరరావు సందర్శించారు. ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పుష్పనాదం విద్యార్థిని చికిత్స కోసం వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రానికి తీసుకెళ్ళమని విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యాధికారి చెప్పిన తరువాతే హాస్టల్‌కు తీసుకొచ్చామని విద్యార్థిని 108 ద్వారా పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి చికిత్సకు వెంటనే తీసుకెళ్ళమని ఆయన వివరించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను ఎస్.టి కమిషనర్ చైర్మన్ పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యం పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఎంతో ఆశతో పిల్లలను చదివించుకుంటారని ఇలాంటి మరణాలు గిరిజన విద్యార్థుల విద్యపై ప్రభావం పడుతుందని ఆయన అన్నారు. అవసరమైతే ప్రత్యేక వైద్య బృందాలను పిలిపించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఏటిడబ్ల్యుఓ శ్రీనివాస్ మక్కువ సబ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు వాగ్దానాల అమలులో జగన్ విఫలం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వంలో బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు క్షమించరానివని విజయనగరం నియోజకవర్గం ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు అన్నారు. బ్రాహ్మణులకు జరిగిన అన్యాయాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే నేడు ఈ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందన్నారు. ఈరోజు బాబు చెంతకి బ్రాహ్మణస్త్రం, బాధిత బ్రాహ్మణుల విముక్తికి జనసేనతో సన్నద్ధం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అబినందనీయమని అందుకు సంబందించిన కరపత్రాలను వారి ద్వారా విడుదల చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని వర్గాలపై జగన్మోహన్‌రెడ్డి దాడి చేస్తున్నారని, అన్ని వర్గాలకు కూడా ప్రభుత్వం పైఅసంతృప్తి ఉందన్నారు. గత ఎన్నికల్లో బ్రాహ్మణులకు అనేక హామీలను ఇచ్చి ఏఒక్కటీ కూడా నెరవేర్చని ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల వారు సంతృప్తిగా ఉండాలంటే ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బ్రాహ్మణ కులస్తులంతా చంద్రబాబునాయుడుకు తమవంతు మద్దతు తెలియజేయాలని ఆమె కోరారు. అలాగే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి ఈ రాష్ట్రానికి ముక్తిని కలిగించాలని బ్రాహ్మణులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సాధికార కమిటీ ప్రతినిధి ఇనగంటి రాకేష్ శర్మ, బ్రాహ్మణ సంఘం నాయకులు పేరి రామయ్యపంతులు, బ్రాహ్మణ పార్లమెంటు సాధికార సభ్యులు దవళ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జెండా ఎగుర వేస్తాం వీరేష్ దేవ్



కురుపాం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని కురుపాంలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం టీడీపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి ఆద్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వీరేష్ చంద్రదేవ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం అందరం ఒక తాటిపై నడవాలని కోరారు. రాష్ట్రంలో మన పార్టీలో అధికారంలోకి వస్తుందని అందులో ఏ మాత్రం సందేహం లేదని కష్టపడిన ప్రతి ఒక్కరికీ ఫలితం దక్కుతుందని ఆయన అన్నారు. పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వరి మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులు పార్టీ అభివృద్ధి కోసం గత నాలుగేళ్ళుగా కష్టపడి పని చేస్తున్నారన్నారు. మరో 50 రోజులు కష్టపడితే ఫలితం మనకే దక్కుతుందని అన్నారు. ఎమెల్యే పుష్పశ్రీవాణికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఆమె అన్నారు. ఎమ్మెల్యే అయిన తరువాత నియోజకవర్గం అభివృద్ధి జరగలేదన్నారు. జనసేన మండల సమన్వయకర్త క్రడక మల్లేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు టీడీపీ వెంట మా సైన్యం ఉంటుందని మీరంతా ఒక తాటిపై నడవాలని ఆయన కోరారు. సమావేశానికి ముందు బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పై ఇంటింటికి వెళ్ళి సూపర్ 6 పథకాలు అందరికీ వివరించి ఆప్ లోడ్ ఎలా చేయాలో అరుకు పార్లమెంటు ప్రతినిధి సురేష్‌చంద్ర పండా వివరించారు. ఈ క్యాక్రమంలో పార్టీ సమన్వయకర్త వెంకట్‌నాయుడు, మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, అరుకు పార్లమెంటు ఎస్.టి ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, సంగిరెడ్డి మధు, తవిటినాయుడు, పురుషోత్తంనాయుడు ఐదు మండలాల నాయకులు, జనసేన ఐదు మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

**తమను గుర్తించండి జనసేన నాయకులు ఆవేదన**

నియోజకవర్గంలో టీడీపీ నాయకులు తమను గుర్తించడం లేదని పలువురు జనసేన నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కొంతసేపు సమావేశం రసాబాసగా మారింది. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు కొందరు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇటువంటివి మానుకోవాలని జియ్యమ్మవలస, కురుపాం జనసేన మండల కన్వీనర్లు అన్నారు. నియోజకవర్గంలో మీరంతా గ్రూపు రాజకీయం చేస్తున్నారని మీరంతా ఒక తాటిపై నిలిచిన నాడే తమ మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు.

## మీడియాపై దాడులు అమానుషం

గజపతినగరం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మీడియా ప్రతినిధులపై దాడులు అమానుష చర్య అని జనసేన, బిజెపి, సిపిఐ నాయకులు అన్నారు. మీడియా ప్రతినిధులపై దాడులను ఖండిస్తూ గజపతినగరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా చేపట్టారు. ఈ దర్నాకు మద్దతుగా జనసేన, బిజెపి, సిపిఐ పార్టీల నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా స్వేచ్ఛ వర్ధల్లాలి, మీడియాపై దాడులు నశించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ఉప తహశీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాథరావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు, సిపిఐ నాయకులు పురం అప్పారావు, జగదీష్, మండపాక భారతి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పల్స్‌పోలియో విజయవంతం చేద్దాం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మార్చి మూడో తేదీన నిర్వహించనునన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ కె.కార్తీక్‌లు అన్నారు. మండల కేంరదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పల్స్ పోలియో కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు సంతోష్‌కుమార్, కార్తీక్‌లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలిఓ కార్యక్రమంలో పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా శాఖాధికారుల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేస్తున్నామన్నారు. లక్ష్యానికి మించి పల్స్ పోలియో చుక్కలను వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సమావేవంలో ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు, వైద్య సిబ్బంది చింతాడ ఉదయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలి

బొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు సూచించారు. బొండపల్లిలో శుక్రవారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. టీడీపీ, జనసేన కూటమి రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తాయి అన్న దీమాను ఆయన వ్యక్తం చేశారు. లోకేష్ చేపట్టిన శంఖరావం సభను జయప్రదం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాలాజీ, నాయకులు గోపాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండల పరిధలోని నాగూరు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ పనులు కారణంగా ఆదివారం విద్యు్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీరు బొంతాడ శంకరరావు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకర్లలతో మాట్లాడారు. నాగూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నాగూరు, రావివలస లఖనాపురం, చిలకాం తదితర గ్రామాలకు విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ పనులు కారణంగా ఉదయం ఏడు గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. పార్వతీపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు మెయింటినెన్స్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. మెయింటినెన్స్ పనులు కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుద చేయనున్నట్లు నేపథ్యంలో వినియోగదారులు ఈ విషయం ముందుగా గమనించాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇజనీరు బొంతాడ శంకరరావు తెలిపారు.

## ఆందోళన ఉధృతి చేస్తామం

మక్కువ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఎర్ర సామంత వలస సబ్‌స్టేషన్ పరిధిలోగల మార్కండపుట్టి, దుగ్గేరు, మర్రివానివలస, పెదగాసిల, తెలగడవలస పలు గ్రామాల రైతులు బారీ ఆందోళన చేపట్టారు. తొమ్మిది గంటల నిరంతరాయంగా ఇవ్వాల్సిన విద్యుత్‌ను ఏడు గంటల కుదించి ఆ ఇచ్చిన ఏడుగంటల కరెండు కూడా సరిగా ఇవ్వకుండా ప్రతిరోజు 20 నుంచి 30 సార్లు ఆపి ఆపి ఇవ్వటం వల్ల విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ ఉద్యోగులకు చెప్పనప్పటికీ లోడు సరిపోని కారణంగా విఉద్యత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని మా చేతుల్లో ఏమీ లేదని పొంతని లేని సమాధానాలు చెబుతున్నారని రైతులు సబ్ ఇంజనీరు శివశంకర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన స్పందిస్తూ నాలుగైదు రోజుల్లోనే సమస్య పరిష్కరిస్తామని నాలుగైదు రోజులు సమయం ఇవ్వాలని ఆయన రైతులకు కోరారు. 9 గంటల నిరంతర విద్యుత్, ఇవ్వకపోతే విద్యుత్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## గిరిజన విద్యార్థుల మరణాలపై దర్యాప్తు జరపాలి

సాలూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో ఉన్న గిరిజన పాఠశాలలు, హాస్టల్లో ఉన్న విద్యార్థుల మరణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన కమిషన్ చైర్మన్ డి.వి.జి శంకరరావుకు శు క్రవారం వామపక్ష నాయకులు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి నేటి వరకు 16 మంది గిరిజన విద్యార్థులు మృతి చెందినట్లు వివిధ పత్రికల్లో వచ్చాయని విద్యార్థుల మరణా పట్ల దర్యాప్తు చేయాలని అలాఏగ వారి కుటుంబ సభ్యులకు ఐటిడిఎ ద్వారా ఉపాధి కల్పించాలనానరు. అంతేకాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించాలని రక్తహీనత ఇతర అనారోగ్య కారణాలు గుర్తించి వారికి సరైన వైద్యం అందించేటట్లు చర్యలు తీసుకోవాలని అలాగే ఐటిడిఎ పరిధిలో ఉన్న ఏకలవ్య వలె ఎఎన్ఎంలను నియమించాలని కోరారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.వైనాయుడు, మర్రిశ్రీను, సుందరరావు, అప్పారావు, టి.రాముడు, ఇందు, స్వప్న, సీత తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

రామభద్రపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



స్థానిక మండల పరిధిలోని భూసాయివలస గ్రామానికి చెందిన వైకాపా మండల పార్టీ కార్యదర్శి గంట సత్యనారాయణ ఇరువురి మృతుల కుటుంబాలకు ఆర్థిఖ సహాయం అందించారు. గత ఆరు సంవత్సరాల నుంచి గ్రామంలో ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎవరైనా పేదవారు మరణిస్తే వారి కుటుంబాలకు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం గ్రామానికి చెందిన రెండు వేర్వేరు మృతుల పేదపెంకి రమణ, పేలూరి అచ్చియ్యమ్మ కుటుంబాల సభ్యులకు పదేసి వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి ఇళ్లకు వద్దకు వెళ్ళి అందించారు. ఆయన చేసిన ఈ ఆర్థిక సహాయానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు గంట నాగేశ్వరరావు, కిలపర్తి తిరుపతిరావు, కనిమెరక అక్కునాయుడు, స్థానిక ఆర్.ఎం.పి వైద్యుడు సాధూ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై పాఠశాలలో ఆరా తీసిన ఎస్‌టి కమిషన్ చైర్మన్

పాచిపెంట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండలంలోని సరాయివలస ఆశ్రమ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఎస్.టి కమిషనఙ్ చైర్మన్ డివిజి శంకరరావు శుక్రవారం ఆయన పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న విద్యార్థిని పి.అనిత మంగళశారం ఉదయం విశాఖ కేజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై ఆయన ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం, వసతి సౌకర్యాలు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి అందుతున్న ఆహారం, వసతి సౌకర్యాలు, విద్యాబోధన తదితర అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆహారం బాగా తీసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమైన పోట్రీన్లు ఉన్న ఆహారపదార్థాలను నిర్వాహకులు అందించానలి ఆయన ఆదేశించారు. విద్యబోదన, విద్యార్థుల చదువు, సురోఇతతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించి వారి బాగోగులు చూసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని సంబందిత హెచ్ఎం వార్డెకు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై తరుచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు తమ సమస్యల పట్ల సమర్పించిన వినతి పత్రాలను చైర్మన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి కొన్నెళ్ళ శ్రీనివాసరావు, ప్రదాన ఉపాధ్యాయులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## డ్రైడే, ఆరోగ్య సర్వే నిర్వహణ : డిఎం డాక్టర జగన్మోహన్‌రావు

పార్వతీపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉడటంతో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. మండలంలో మారుమూల గ్రామమైన చందలంగిలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలువల్లో నీటి ప్రవహానికి అడ్డుగా ఉన్న చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగింపజేశారు. ఇళ్ల పరిసరాల్లో పాడైన, నిరుపయోగంగా ఉన్న వస్తువుల్లో గుర్తించి నీటి నిల్వలను పారబోయించారు. ఇళ్లల్లో దోమ తెరలు వినియోగిస్తున్న తీరును పరిశీలించారు. గ్రామస్తులకు ఆయన పరిసరాల పరిశుభ్రత వ్యాధులు నియంత్రణపై అవగాహన కల్పిస్తూ దోమలు వృద్ధి చెందకుండా ప్రదాన కారణం నిల్వ ఉన్న నీరు అని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఇతర ఆరోగ్య పరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహనరావు చినమరికి గ్రామంలో వెల్నెస్ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ప్రతీ రోజు ఎంతమంది ఆరోగ్య తనిఖీల కోసం అక్కడకు వస్తున్నారు. అందజేస్తున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి పిహెచ్ ధనుంజయరావు, సూపర్ వైజర్ సత్తిబాబు, స్థానిక పెద్దలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదికేజిల గంజాయి పట్టివేత



శృంగవరపుకోట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఎస్.కోట మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పది కేజీల గంజాయిని పట్టుకున్నామని ఎస్.ఐ గంగరాజు తెలిపారు. అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు నడుస్తూ వస్తుండగా వారి వద్ద తనిఖీలు నిర్వహించామని తెలిపారు. వారి వద్ద బ్యాగులలో పది కేజిల గంజాయి పట్టుకున్నామన్నారు. పట్టుబడ్డ ఇద్దరు ఒడిసా రాష్ట్రానికి చెందిన వ్యక్తులుగా గుర్తించామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న కారు

వేపాడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మండలంలోని నీలకంతరాజపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న యువకులిద్దరూ ఘోర ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఆనందపురం జంక్షన్ నుంచి చినగుడిపాలం గ్రామం వైపు భూములను పరిశీలించడానికి కారులో వారు వస్తుండగా మార్గమధ్యలో నీలకంతరాజపురం గ్రామంలోని ఎంపిఇపి పాఠశాల వద్ద విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టడంతో అది కూలిపోయింది. అయితే తృటిలో ఘోర ప్రమాదం తప్పిపోయిందిని స్థానికులు తెలిపారు. స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ లైన్‌మేన్ ఎస్.అప్పలనాయుడు సకాలంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి పరిస్థితిని సమీక్షించారు. ఆ మేరకు ఉన్నతాధికారులతో మాట్లాడి, కారు యజమానితో డిడి కట్టించి శనివారం ఉదయానికి విద్యుత్ సరఫారను పునరుద్దరించడం జరుగుతుందని స్థానికులు అంతవరకు సహకరించాలని కోరారు.

## కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి పాలోఆఫ్



కురుపాం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి నేత్రశస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి శుక్రవారం వారంతర చికిత్సలు చేశారు. ఆరోగ్య కేంద్రంలో 40 మందికి నేత్ర తనిఖీలు నేత్ర వైద్య అధికారి నగేష్‌రెడ్డి నిర్వహించారు. దృష్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్ళు పంపిణీ చేశారు. పరీక్షలు అనంతరం ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ ఆహారం తీసుకోవాలి, తదితర జాగ్రత్తలు సూచించారు. సహాయకులు రోజా, మౌలిక పాల్గొన్నారు.

## జెండాలు జత కట్టడమే పాట పాడిన డిప్యూటీ సీఎం

సాలూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



సాలూరు పట్టణ పురపాలక కార్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర వైదికపై ప్రసంగిస్తూ ఇటీవలే సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న జెండాలు జత కట్టడమే మీ అజెండా జనం గుండెలలో గుడి కట్టడమే జగన్ అజెండా పాటను పాడి అందరినీ అలరించారు. అలాగే కరోనా కష్టకాలంలో వాలంటీర్ల సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, దేశం మొత్తం ఒక్కసారిగా మన రాష్ట్రం వైపు చూశాయని, ప్రజలు సంక్షేమ పథకాలను అందిస్తున్న వాలంటర్ల సేవలు ఆమోఘం, ఆద్భుతమని రాజన్నదొర కొనియాడారు. చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు దీప్తి అప్పలనాయుడు, కమిషనర్ ప్రసన్నవాని, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నియోజకవర్గ ఎన్నికల పరిశీలికునిగా పెనుమత్స



గజపతినగరం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గజపతినగరం నియోజకవర్గ వైకాపా ఎన్నికల పరిశీలకునిగా ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబును నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అద్యక్షుడు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పి.ఎస్.ఎన్ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్‌బాబు నియామకాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షుడు అభినందనలు తెలిపారు. సురేష్‌బాబు నియామకం సంతోషదాయకమని, ఆయన పరిశీలనలో పార్టీ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతాయని ఎమ్మెల్యే అప్పలనర్సయ్య ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## విలేకర్లపై దాడులు హేయమైనవి ఖండిస్తున్నాం

గుర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



పత్రికా విలేకర్ల స్వేచ్ఛను భంగం కలిగించడానికి దాడులు పెరిగాయని కేసులు కూడా పెరిగాయని మండల ప్రెస్ కమిటీ సభ్యులు మజ్జి రామారవు, దండక సూర్యనారాయణ దితరులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మొన్న ఆంధ్రజ్యోతి విలేకర్లపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం స్థానిక తహశీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పత్రిక స్వేచ్ఛను కూడా భంగం కలిఇంచే విధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. దాడులు కేసులు జరక్కుండు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తవుడు, అసిరప్పడు, టి.లక్ష్మినాయుడు, సత్యనారాయణ, నరసింహమూర్తి, ఎం.రామారావు, టి.రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగోటెస్టులో చెలరేగిన జోరూట్!



## 302/7 స్కోరువద్ద ముగిసిన తొలిరోజు మ్యాచ్

**రాంచి:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నాలుగో టెస్ట్ శుక్రవారం ఆసక్తికరంగా ప్రారంభం అయింది. మ్యాచ్‌లో నిర్వహించిన టాస్ గెలిచి ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్‌చేసింది. తొలిసెషన్‌లోనే ఐదు వికెట్లు తీసిన భారత్‌ప్రత్యర్థి జట్టును ఒత్తిడికి గురిచేసింది. కానీ సీనియర్ బ్యాటర్ జోరూట్ పట్టుదలతో బ్యాటింగ్‌చేయడంతో ఆజట్టు రికవరీ అయింది. రూట్‌సెంచరీతో రాణించగా బెన్ ఫోక్స్, ఓలీ రాబిన్సన్‌లు ఆతడికి తోడ్పడ్డారు. దీనితో ఇంగ్లండ్ తొలిరోజు ఆటముగిసే సమయానికి 302/7తో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు దిగింది. అయితే డెబ్యూ ప్లేయర్ ఆకాశ్‌దీప్ ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. తన ఫస్ట్ స్పెల్‌లోనే మూడు వికెట్లు తీసిన బౌలర్ ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాడు. తర్వాత స్పిన్నర్లు కూడా ఇతడికి తోడు కావడంతో తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్ ఐదు వికెట్లు నష్టపోయింది. దీనితో చివరకు 112/5తో నిలిచింది. భారత బౌలర్ల జోరుచూస్తుంటే ఇంగ్లండ్ రెండోసెషన్ లోనే ఆలౌట్ అవుతుందా అనిపించింది. అయితే ఈసిరీస్‌లో చెప్పుకోదగిన ప్రదర్శనచేయని ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్ పట్టుదలతో బ్యాటింగ్‌చేసాడు. ఇన్నిరోజులు బజ్‌బాల్ స్టైల్‌లో ఆడేందుకు ప్రయత్నించి ఔట్‌అయిన ఈ బ్యాటర్ ఈసారి మాత్రం తనస్టైల్‌లో బ్యాటింగ్‌చేసాడు. అసలైన టెస్టు బ్యాటింగ్‌చేసాడు. ఈ క్రమంలో వికెట్‌కీపర్ బెన్‌ఫోక్స్ 47తో కలిసి 113 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. ఇద్దరూ రాణించడంతో ఇంగ్లండ్ ఇక రెండోసెషన్‌లో మరో వికెట్ నష్టపోలేదు. మూడోసెషన్ ప్రారంభంలో బెన్‌ఫోక్స్, ఆతర్వాత టామ్ హర్టీ 13పరుగులకే ఔట్ అయినా జోరూట్ మాత్రం నిలిచాడు. పేసర్ ఓలిరాబిన్సన్ 31తో కలిసి అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 57 పరుగులుజోడించాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో 31వ సెంచరీని పూర్తిచేసుకున్నాడు.జోరూట్. దీనితో జట్టుస్కోరునుసైతం 300 దాటించాడు. ఫలితంగా తొలిరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ 302/7తో నిలిచింది. ప్రస్తుతం జోరూట్ 222 బంతుల్లో 106 పరుగులుచేస్తే ఓలిరాబిన్సన్ 60 బంతుల్లో 31 పరుగులతో క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్‌సిరాజ్ రెండు,రవీంద్రజడేజా, అశ్విన్‌లు చెరొక వికెట్‌తీసారు.



## అట్టహాసంగా మహిళా ప్రీమియర్ లీగ్‌ప్రారంభం

**బెంగళూరు:** మహిళా ప్రీమియర్‌లీగ్‌లో తొలిమ్యాచ్ ఘనంగాప్రారంభం అయింది. అన్ని జట్ల మహిళా క్రికెటర్లతో బాలివుడ్ స్టార్లు స్టెప్పులువేసి ఉర్రూతలూగించారు.మొత్తం ఐదు ఫ్రాంచైజీలు ఈప్రీమియర్‌కప్‌కోసం పోటీపడుతున్నాయి. షారూక్‌ఖాన్, షాహిద్‌కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా, కార్తిక్ ఆర్యన్, టైగర్‌ష్రాఫ్ తమ ప్రదర్శనలతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నారు. ఆర్సీబీ కెప్టెన్ స్మృతిమంధాన, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ డ్యాన్స్‌లు వేసారు. షారూక్‌ఖాన్‌తో కలిసి కెప్టెన్లు అందరూ కూడా ఫోటోలుకు ఫోజులిచ్చారు. తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌తో రన్నరప్ ఢిల్లీకేపిటల్స్ తలపడుతున్నాయి. టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హర్మన్ ప్రీత్ బౌలింగ్ ఎంచుకుంది. గత ఏడాది తరహాలోనే ఐదు ఫ్రాంచైజీలున్నాయి. ముంబయి, ఢిల్లీతో పాటు ఆర్సీబీ, గుజరాత్ జెయింట్స్, యూపి వారియర్స్ ఈసీజన్‌కు వచ్చాయి. ముంబయిలోని డీవైపాటిల్, బ్రబౌర్న్ మైదానాల్లో తొలిసీజన్ జరిగితే ఈసారి బెంగళూరు చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ మైదానంలో మ్యాచ్‌లు జరుగుతాయి. బెంగళూరులో మొదట 11 మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా 11 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 17న ఫైనల్‌తో ఈసీజన్‌ముగుస్తుంది. తొలిమ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ మహిళలు రరెండు వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. మ్యాచ్‌లో బౌలింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌ను ఇరుకునపెట్టాలనిచూస్తున్నా ఢిల్లీజట్టు లాఘవంగా బ్యాటింగ్‌చేసింది.

## సిసిఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

### మార్చి 1నుంచి 3 వరకు ఉప్పల్‌లో మ్యాచ్‌లు

### హాజరుకానున్న బాలీవుడ్,టాలీవుడ్,కోలీవుడ్ తారలు

### హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** సెలబ్రిటీ క్రికెట్‌లీగ్ (సిసిఎల్)కు అతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ముస్తాబు అవుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్ రావు వెల్లడించారు. ఈలీగ్ తొలిఅంచే మ్యాచ్‌లు షార్జాలో జరుగుతుండగా, వచ్చేనెల 1వ తేదీ నుంచి 3వతేదీవరకు జరగనున్న రెండో అంచె పోటీలు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నట్లుచెప్పారు. ఈలీగ్‌లలో ఆడేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు దేశంలోని పలువురు సినీ ప్రముఖులు తారలు హైదరాబాద్‌కు విచ్చేయనున్నారని చెప్పారు.

**10వేలమంది కాలేజీ విద్యార్థులకు ఫ్రీ ..**

ఈమ్యాచ్‌లను హైదరాబాద్, తెలంగాణ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్మోహన్‌రావు తెలిపారు. దీంతో రోజుకు పదివేలమంది కాలేజీ (ఇంటర్మీడియట్, డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్, మెడికల్)విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని చెప్పారు. ఆసక్తిగల కళాశాలల ప్రిన్సిపల్స్ ఈనెల 27లోపు హెచ్‌సిఏ ఈమెయిల్‌కు తమ విద్యాసంస్థల నుంచి ఎంత మంది వస్తున్నారో విద్యార్థుల పేర్లతో సహా పంపించాలన్నారు. స్క్రూటీని అనంతరం తమ సిబ్బంది వారికి ప్రత్యుత్తరం ఇస్తారని తెలిపారు. మ్యాచ్‌లకు వచ్చే విద్యార్థులు ఐడీకార్డులతో రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌లో ఆరు మ్యాచ్‌లు ..**

హైదరాబాద్‌లో మొత్తం ఆరుమ్యాచ్‌లు జరగనున్నాయని జగన్‌మోహన్‌రావు చెప్పారు. ఇందులో హీరో అక్కినేని అఖిల్ కెప్టెన్సీలోని టాలీవుడ్ టీమ్ తెలుగు వారియర్స్ కూడా ఆడుతుందన్నారు. రోజుకు రెండుమ్యాచ్‌ల చొప్పున మూడ్రోజులు ఆరుమ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముంబై హీరోస్, కేరళ స్ట్రయికర్స్, భోజ్‌పురి దబాంగ్స్, బెంగాల్ టైగర్స్, చెన్నై రైనోస్, కర్ణాటక బుల్డోజర్స్, పంజాబ్ ధీషేర్ జట్లు తలపడనున్నాయని తెలిపారు.



## సెంట్రల్ కాంట్రాక్టునుంచి ఇద్దరు స్టార్లకు ఉద్వాసన

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టుకుప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు దేశవాళీ టోర్నీలపై ఆసక్తి చూపించకపోవడం ఇటీవల తీవ్రచర్చకు దారి తీసింది. యువ ఆటగాళ్లు ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్ ఎలాంటి సహేతుకమైన కారణల్లేకుండానే రంజీలు ఆడకపోవడాన్ని బిసిసిఐ తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే వారిపైచర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిసెంట్రల్ కాంట్రాక్టుల జాబితానుంచి ఇద్దరినీ తొలగించనున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్టర్లు 2023-24 సీజన్‌కుగాను సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్ల ఫైనల్ లిస్ట్ సిద్ధంచేసింది. త్వరలోనే బిసిసిఐ ప్రకటన జారీచేస్తుంది. ఈ జాబితాలో ఇషాన్, శ్రేయస్‌లను తొలగించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ హెచ్చరికలను పట్టించుకోకుండా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండటం వల్లే వారిపై ఈచర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నాయి.

2022-23 సీజన్‌లో ఇద్దరికీ బిసిసిఐ కాంట్రాక్టులిచ్చింది. సీకేటగిరీలో ఇషాన్ ఏడాదికి కోటి, బికేటగిరీలో శ్రేయస్ మూడు కోట్లు అందుకన్నాడు. మానసిక అలసటతో ఉన్నానని టీమిండియాకు ఇషాన్ దూరం అయ్యాడు. రంజీలకు ఆడాలని బోరుచెప్పినా పట్టించుకోలేదు. అయ్యర్‌కూడా ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఫిట్‌నెస్ సాధించాలని బిసిసిఐ స్పష్టంచేసినా పట్టించుకోలేదని అందుకే తొలగించ నున్నట్లు తెలుస్తోంది.

## అంచనాలు దాటేసిన ఆకాశ్‌దీప్



**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో డెబ్యూకాప్ అందుకున్న బెంగాల్ పేసర్ ఆకాశ్‌దీప్ అంచనాలు దాటేసాడు. ఇంగ్లండ్ టాపార్డర్‌ను కకావికలంచేసి తన అరంగేట్రాన్ని ఘనంగా చాటుకున్నాడు. బుల్లెట్ లాంటి బంతులతో తొలిమూడు వికెట్లు తీసి ఔరా అనిపించాడు. బుమ్రా స్థానాన్ని భర్తీచేస్తూ సెలక్టర్ల నమ్మకం నిలబెట్టాడు. రాంచీలో ఆతడి స్పెల్‌చూసినవాళ్లు పేసర్ దొరికాడని ఆకాశ్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు.

ఆకాశ్‌దీప్ సొంతూరు బీహార్‌లోని ససారాం. తండ్రి రాంజీసింగ్ ఓ స్కూలుటీచర్ ఆయన కొడుకును చదువుపై దృష్టిపెట్టాలని పదేపదే చెప్పేవాడు. కానీ ఆకాశ్‌కు క్రికెటర్‌కావాలని కలగా ఉండేది. 2007లో టి20 ప్రపంచకప్‌ను టీవీలోచూసాక మరీ పెరిగింది. దుర్గాపూర్‌లోని తన అంకుల్ వద్దకువెళ్లి అకాడమీలో బ్యాటర్‌గాచేరాడు. కోచ్‌లుబౌలర్‌గా రాణిస్తావనడంతో బౌలింగ్‌మీద ఫోకస్ పెంచాడు. పక్షవాతంతో తండ్రి మరణించిన కొన్నిరోజులకే ఆకాశ్‌సోదరుడు కూడా చనిపోయాడు. ఈరెండు విషాదాలతో ఆకాశ్ సొంతూరుకు వెళ్లిపోయాడు. తర్వాత మూడేళ్ల తర్వాత అంకుల్‌చొరవతో బెంగాల్ యునైటెడ్ క్లబ్‌లోచేరాడు. అప్పటినుంచి నిలకడగా రాణించిన ఆకాశ్ 2019లో రంజీ జట్టుకు ఎంపికయ్యాడు. రంజీల్లో అద్భుతప్రదర్శనచేసిన ఆకాశ్‌దీప్‌ను 2021 ఐపిఎల్ వేలంలో ఆర్సీబీ కొనుగోలుచేసింది. ఆ తర్వాత 2022లో ఆసియా క్రీడల జట్టుకు కూడా ఎంపికయ్యాడు.

# ఆ వ్యాపారం నుంచి పేటీఎం ఔట్..

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ పేమెంట్స్ ఫిన్ టెక్ స్టార్టప్ కంపెనీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వ్యాపారం ఆర్‌బిఐ కఠిన ఆంక్షల కారణంగా కకావికలం అయింది. దీంతో కంపెనీ వ్యాపారం ఊహించిన దానికంటే ఎక్కువగానే ప్రభావితం అవుతోంది. సంక్షోభంలో చిక్కుకున్న పేటిఎం పేమెంట్స్ బ్యాంకు తాజాగా ఫాస్టాగ్ వ్యాపారం నుంచి వైదొలగిన విషయం విదితమే. ఇది పరోక్షంగా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు వంటి ఇతర పోటీదారులకు భారీగా కస్టమర్లను అందిస్తోంది. ఎయిర్‌టెల్ రానున్న 4 నెలల కాలంలో కొత్తగా 10 లక్షల మంది వినియోగదారులకు పొందనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15, 2024 నాటికి దాదాపు 1.5 మిలియన్ల యాక్టివ్ ఫాస్టాగ్ కస్టమర్ బేస్ కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు మొత్తంగా 8 మిలియన్ ఫాస్టాగ్‌లను జారీ చేసినట్లు వెల్లడైంది. ఇదిఅత్యధిక సంఖ్య. ఫిబ్రవరి 16న భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి ఇటీవల ఆదేశానుసారం పేటిఎం ఫాస్టాగ్ కస్టమర్‌లు తమ ప్రస్తుత బ్యాలెన్స్‌లను ఉపయోగించడానికి అనుమతించబడ్డారు. అయితే వారు కొత్తగా బ్యాలెన్స్ యాడ్ చేయకుండా నిరోధించబడిన విషయం విదితమే. ఉన్న బ్యాలెన్స్ వినియోగించుకునేందుకు ఎలాంటి డెడ్‌లైన్ తేదీని పెట్టలేదు. ఈ క్రమంలోనే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్‌లను జారీచేయడానికి అధికారం ఉన్న బ్యాంకులు జాబితా నుంచి పిపిబిఎల్‌ని తొలగించింది. ఫాస్టాగ్ సేవల కోసం ఎన్‌హెచ్ఎఐ జాబితా చేసిన బ్యాంకుల్లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, బంధన్ బ్యాంకు, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సిటీయూనియన్ బ్యాంకు, కాస్మోస్ బ్యాంకు సహా మరిన్ని ఉన్నాయి. అయితే పేటిఎంపేమెంట్స్ బ్యాంకు సంక్షోభం తమకు భారీ స్థాయిలో కొత్త వినియోగదారులను అందిస్తుందని ఒక ప్రైవేట్ బ్యాంకు అధికారి వెల్లడించారు. ఫాస్టాగ్ ద్వారా వాహనం టోల్ గేటు వద్ద కదులుతుండగానే చెల్లింపులు చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఇందుకోసం ఒక ఆర్‌ఎఫ్ఐడి చిప్ వాహన విండ్‌స్క్రీన్‌పై అతికించబడి ఉంటుంది. ఫాస్టాగ్‌కి లింక్ చేయబడిన ఖాతా నుంచి నేరుగా టోల్ చెల్లింపులు జరిపేందుకు ఇది దోహదపడుతుంది.



## జియో ఫైనాన్షియల్ షేరు ర్యాలీ!

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ గ్రూప్ మార్కెట్ కేపిటలైజేషన్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ షేర్ ధర 35శాతం పెరిగింది. ఫలితంగా ఆ సంస్థ మార్కెట్ కేపిటలైజేషన్ తొలిసారి రూ.2 లక్షల కోట్లను అధిగమించింది. ఫిబ్రవరి 23 శుక్రవారం పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రికార్డుస్థాయికి చేరింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు 8శాతం పెరిగి ఒక్కో షేర్ ధర రికార్డుస్థాయిలో రూ.326కి చేరుకుంది. ఈ స్టాక్ వరుసగా ఐదవ సెషన్‌లో 17 శాతం వృద్ధిని నమోదు చేయడంతో సంస్థ విలువపరంగా రూ.2.08 లక్షల కోట్లు దాటేందుకు దోహదపడింది. ఆర్ఐఎల్ ఇంట్రాడేలో రికార్డుస్థాయిలో రూ.2,989కి చేరింది. బిఎస్ఇలో ఈ షేరు క్రితం ముగింపుతో పోలిస్తే 0.5శాతం పెరిగి రూ.2,978 వద్ద ట్రేడవుతోంది. జియో ఫైనాన్షియల్ సెక్యూర్డ్ లోన్లు అందించేందుకు దృష్టిసారిస్తోంది. ఆర్థిక విభాగంలో ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది రెండు ఒత్త ఉత్పత్తులను ప్రారంభించడం ద్వారా దాని సురక్షిత రుణ వ్యాపారాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. దాని అనుబంధ సంస్థ జియో ఇన్ఫర్మేషన్ అగ్రిగేటర్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా ఎయిర్ ఫైబర్, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌ల వంటి పరికరాల కోసం ఆపరేటింగ్, ఫైనాన్సింగ్ లీజులను అందించడం, చైన్ ఫైనాన్సింగ్, సరఫరాదారుల వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చేలా వ్యూహాత్మకంగా వడివడిగా అడుగులు వేస్తోంది. కాగా జనవరిలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంస్థలుసంయుక్తంగా భారత్‌లో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు పత్రాలను దాఖలు చేశాయి. ప్రస్తుతం 39కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో రూ.2 లక్షల కోట్ల మార్కెట్ విలువ కంటే ఎక్కువ ట్రేడింగ్ చేస్తున్నాయి.రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.20.05 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అగ్రస్థానంలో ఉండగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.14.78 లక్షల కోట్లు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకురూ.10.78 లక్షల కోట్లతో రెండో స్థానంలో ఉన్నాయి.



## స్విగ్గీతో ఐఆర్‌సిటిసి జత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ సిగ్గీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐఆర్‌సిటిసి ఇ-క్యాటరింగ్ పోర్టల్ ద్వారా ముందస్తుగా భోజనాలు ఆర్డర్ చేసిన వారికి సరైన సమయానికి డెలివరీ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సదుపాయాన్ని ముందుగా నాలుగు రైల్వే స్టేషన్లలో ప్రారంభించనున్నారు. ఈ జాబితాలో భువనేశ్వర్, విజయవాడ, బెంగళూరు, విశాఖపట్నం రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఈ డీల్ గురించిన వివరాలను ఐఆర్‌సిటిసి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ సదుపాయం ఎంపిక చేసిన నాలుగు స్టేషన్లలో అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఇంతకుముందు రైల్వే ప్రయాణికులు ముందుగా ఆర్డర్ చేసిన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ జోమాటోతో ఐఆర్‌సిటిసి ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే రైల్వో ప్రయాణిస్తూను వాట్సాప్ ద్వారా నచ్చిన ఆహారపదార్థాలను ఆర్డర్ చేసుకునే సదుపాయాన్ని కూడా ఐఆర్‌సిటిసి తీసుకొచ్చింది.




# బంగారం, వెండి ధరలు ఇలా..

**ముంబై, ఫిబ్రవరి 23:** తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గింది. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి ఒక్కో సారి ధరలు తగ్గితే, మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా బంగారం, వెండి స్వల్పంగా తగ్గాయి. దీంతో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ఢిల్లీలో రూ.57,640గా ఉండగా, 24 క్యారెట్లు రూ.62,870గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720, చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.57,990, 24 క్యారెట్ల ధర రూ.63,220, బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720, కేరళలో 22 క్యారెట్ల ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720 గా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. అదేవిధంగా ఢిల్లీలో వెండి కిలో రూ.74,900గా ఉండగా, ముంబైలో రూ.74,900, చెన్నైలో రూ.76,400, బెంగళూరులో రూ.72,300, కోల్‌కతాలో 74,900రూపాయలుగా ఉంది. హైదరాబాద్‌లో వెండి కిలో ధర 76,400 రూపాయలుగా, విజయవాడలో 76,400 రూపాయలుగా, విశాఖపట్నంలో కిలో వెండి ధర 76,400 రూపాయలుగా ఉంది.



**వాణిజ్యం**




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.